VISALAANDHRA Phone No 5301

ఉదయం

★ ★

Regd No. 203

విశాలాంధ్ర చందావివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
వెలుపు	రూ. 4-50	రూ. 5-00
3 నెలలకు	13-50	15-00
6 నెలలకు	27-00	30-00
సంవత్సరమునకు	54-00	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు

విశాలాంధ్ర

సంపుటి 21 సంచిక 22 | విజయవాడ 18-4-71 ఆదివారం | 8 పేజీలు 18 పై.



నదా మీకు నవ యవ్వనశోభ కావలెనా ?
అయితే మీరు నదా అశోకా శాండల్‌వుడ్ ఫేస్‌పౌడర్సునే ఉపయోగింపుడు

విజయా కెమికల్స్
మద్రాసు - 7

బంగ్లాదేశ్‌లో పాక్ సైనికుల హత్యాకాండకు ప్రత్యక్ష సాక్ష్యం



సార్వభౌమాధికార బంగ్లాదేశ్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ఆవిర్భావం

ముజిబ్‌నగర్‌లో దేశ ఉపాధ్యక్షులు సయ్యద్ నజుల్ ఇస్లాం ప్రకటన

కుష్టియా ఏప్రిల్ 17

సర్వసత్తాక ప్రజాతంత్ర రిపబ్లిక్‌గా బంగ్లాదేశ్ నేడు అవతరించింది. నూతన దేశ తాత్కాలిక అధ్యక్షులు సయ్యద్ నజుల్ ఇస్లాం నేడిక్కడ ముజిబ్‌నగర్‌లో ఈ చారిత్రాత్మక ప్రకటన చేశారు

కుష్టియాజిల్లా మెహెర్‌పూర్ సబ్ డివిజన్ స్వయం నిర్ణయ హక్కును సాధించడానికి వైద్యనాథ్ తలాల్ ఒక మామిడితోట్లో ప్రమాణం చేసిన ప్రదేశానికి సమీపంలో ఈ ప్రకటన చేశారు. పేక్ ముజిబుర్ రహమాన్ తరపున ఆయన ఈ ప్రకటన చదివారు.

ఎడిపు-ఆకుపచ్చ జెండాలు రంగులు విరజిమ్ముతూ రెపరెపలాడుతున్న బంగ్లాదేశ్ పతాకం క్రింద నిల్చున్న నజుల్ ఈ ప్రకటన చేయగానే 'జై బంగ్లా' నినాదాలు ఆకాశాన్నంటాయి

విరాడంబరంగా జరిగిన ఈ ఉత్సవంలో ప్రధాన మంత్రి తాజుద్దీన్ ఇతర మంత్రివర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవానికి 100 మంది విదేశీయులు, భారత్ నుంచి 12 దేశాలకు చెందిన పోటోగ్రఫర్లు టెలివిజన్‌మెన్ హాజరయ్యారు

ఈ 'ముజిబ్‌నగర్' భారత సరిహద్దుకు 2 కిలోమీటర్ల దూరాన ఉంది. దార్శనికత్వం మయిన ఈ మహోత్సవంలో వేలాదిమంది ప్రజానీకం పాల్గొన్నారు. అనేకమంది పోటు లేక టెల్లకొమ్ములెక్కి ఉత్సవాన్ని తిలకించారు

సైనిక వందనం

మామిడితోట్లు వద్దకు ఉపాధ్యక్షులు నజుల్ ఇస్లాం రాగానే సైన్యాధిపత్యాన్ని సైనిక వందనం ద్వారా ప్రదర్శించింది. సైనిక వందనం స్వీకరించిన వారిలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు, అన్సార్లు, ముక్తిఫౌజ్‌లు పాల్గొన్నారు

బంగ్లాదేశ్‌ను రిపబ్లిక్‌గా ప్రకటించిన వెంటనే "బంగ్లాదేశ్ యుద్ధంలో వుంది. ఎట్టిచ పాకిస్తాన్ వలస పీనకు వ్యతిరేకంగా జాతీయ ముక్తి పోరాటం జరిపి

ఆమిర్‌కోమాయ్ కాల్ బోట్" (ఓ నా బంగాడు బంగ్లాదేశ్ ! నిన్ను ప్రేమిస్తాను నేను !!) అన్న క్యాప్షనాలం ప్రజాపీఠంలో దేశభక్తిని పురిగొల్పింది

తన గొయ్యి తనే తవ్వుకుంటున్న యా హ్యా ఖాన్

పాకిస్తాన్ అధ్యక్షుడు యా హ్యా ఖాన్ అమానుషమయి మొలాలను పాల్పడుతూ బంగ్లాదేశ్‌లో తన గొయ్యి తానే తవ్వుకొన్నాడని ప్రధాని తాజుద్దీన్ అన్నాడు

ఆయన యింకా యిలా అన్నారు: స్వతంత్ర బంగ్లాదేశ్ నేడు వాస్తవ రూపం దరించింది బంగ్లాదేశ్ ప్రజానీకం సంతరించుకున్న మహత్తర సాహసం వలననే ఇది సార్వభౌమయింది అందుచేత బంగ్లాదేశ్‌ను

(మిగతా 7 వ పేజీలో)

ఆగ్నేయాసియాలో అమెరికా సైన్యాల కొనసాగింపు

నిక్సన్ బెదిరింపు

వాషింగ్టన్, ఏప్రిల్ 17

కనీసం అమెరికన్ యుద్ధ ఖైదీలు విడుదల అయ్యేవరకు, తన్ను తాను రక్షించుకునే శక్తి దక్షిణ వియత్నాంకు లభించే వరకూ ఆగ్నేయాసియాలో అమెరికా సైన్యాలు తిష్ట కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడిక్కడ చెప్పారు.

అమెరికన్ వార్తావ్యతికరం సంపాదక

(మిగతా 8 వ పేజీలో)

ప్రభుత్వోద్యోగుల సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 17

హైదరాబాద్‌లో ప్రభుత్వోద్యోగుల సమ్మె 6వ రోజున కొంతియంతగా కొనసాగింది.

రాష్ట్ర సచివాలయంలో హాజరైన ఉద్యోగుల శాతం అధికారిక లెక్కల ప్రకారం కూడ 12 శాతం మాత్రమే

హాజరైన ఉద్యోగులలో సూపరింటెండెంటులు, తెలుపైన ఉన్నవారిని కలిసి 12 శాతం హాజరైనారని ప్రభుత్వం వాదిస్తున్నదని జె ని ఇ వర్గాలు తెలిపాయి.

సచివాలయంలో పి ఎ ధ విధానపత్రికా విలేకరులు వెళ్ళి చూడగా కార్యాలయాలన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి

సమ్మె చేస్తున్న రాష్ట్రప్రభుత్వోద్యోగులు విన్న సాయంత్రం హైదరాబాదులో గొప్ప ప్రదర్శన నిర్వహించారు

ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల కోర్కెలను మన్నించి సమ్మెను విరమింపచేయాలని ఎ పి టి యు సి కార్యదర్శి ఆ ఎందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతరరాష్ట్ర ప్రభుత్వాలన్నీ తమ ఉద్యోగులకు అత్యాధిక అలవెన్సులు ప్రకటించాయి కాబట్టి మన ప్రభుత్వం కూడా తక్షణం సహాయాన్ని ఉద్యోగులకు అందచేయాలని ఆయన హెచ్చరించాడు సమ్మె చేస్తున్న ఉద్యోగులను అభినందిస్తూ ఎ పి టి యు సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నట్లు ఆయన చెప్పారు

కాకినాడ్యులు శ్రీ ప్రకాశరావు దరి ప్రభుత్వం ఆవలంబిస్తున్న వుద్యోగ వ్యతిరేక విధానాన్ని ఖండించారు

ఇరిగేషన్ ఇంజనీరింగ్ వుద్యోగుల యూనియన్ కార్యదర్శి సూర్యనారాయణ రాష్ట్ర సచివాలయంలోని నాలుగవ తరగతి ఉద్యోగుల యూనియన్‌కు చెందిన శ్రీ భాదర్ ప్రభృతులు

(మిగతా 2 వ పేజీలో)

పరీక్షా పత్రాలను అమ్మిన మంత్రివర్యుని కుమారుడు

అధికారుల చర్య

పాలకొల్లు ఏప్రిల్ 17

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డుచారి ఎస్ఎస్ఎల్‌సి పరీక్ష పత్రములను బహిరంగంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ దాసరి వెంకట్రామయ్య కుమారుడు నరసింహారావు అమ్మివేసిన విషయాన్ని పిఠాపురం పోలీసులు అధికారుల వద్ద రుజువు పరిచిన మీదట మంత్రి కుమారునికి యిచ్చిన కంట్రాక్టును రద్దుచేశారు.

ఎస్ఎస్ఎల్‌సి పరీక్షలు బహిరంగంగా అమ్మివేసిన వార్తను ఈ నెల 14 వ తేదీన విశాలాంధ్ర పత్రికలో ప్రచురించడం జరిగింది.

ఈ వార్త ప్రచురితమైన వెంటనే పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఉమా ఎతిరాజ్, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి వాసిపీటు వార్తలోని నిజానిజాలను పరిశీలించి మంత్రి కుమారునికి యిచ్చిన కంట్రాక్టును రద్దు చేసి బిల్లు చెల్లింపకూడదని పిర్టి యించారని తెలుస్తున్నది.

ఊహాంట్‌తో సమర్ సేన్ చర్చలు

బి. రా. స, ఏప్రిల్ 17

బి. రా. స లో భారత ప్రతినిధి శ్రీ సమర్ సేన్ నేడు ప్రధానకార్యనిర్వ ఉథాంట్‌ను కలుసుకున్నారు

బంగ్లాదేశ్ తాజా పరిణామాలను గురించి అయన ఉథాంట్‌కు వివరించారు.

విముక్తి సేనలచే 'స్పీడ్ బోట్' ల వినియోగం

షిల్లాంగ్ ఏప్రిల్ 17

పాకిస్తాన్ సైన్యంపై విముక్తి సేనలు స్పీడ్-బోట్లను వినియోగిస్తున్నాయని పాక్ రేడియో నేడు అంగీకరించింది

బంగ్లాదేశ్‌లో వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి ముక్తి పోరాటాన్ని ఉధృతం చేసేందుకు విముక్తి సేనలు అనేక స్పీడ్ బోట్‌లను సిద్ధంచేసినట్లు సరిహద్దు నుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి

బంగ్లాదేశ్ గుర్తింపుకై మౌలానా భషానీ విజ్ఞప్తి

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి మొయినుల్ హక్ చౌదరి వెల్లడి

షిల్లాంగ్, ఏప్రిల్ 17

స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకై వీరోచితంగా పోరాడుతున్న బంగ్లాదేశ్ ప్రజలకు, నైతిక భౌతిక సహాయం చేయాలని, బంగ్లాదేశ్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తించాలని జాతీయ అవామీ లీగ్ నాయకులు మౌలానా భషానీ కోరినట్లు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి తెలియచేశారు.

భషానీ ఒక ప్రకటనను తనకందజేసి తెల్లవారుజామున 4.30 గంటలకు తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్ళినట్లు శ్రీ చౌదరి తెలియచేశారు

భారత్ సహాయం చేయగలన్న ఆశతో బంగ్లా ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారన్నారు

భషానీ అందజేసిన ప్రకటనలో ఈ క్రింది విధంగా వుంది :

పాకిస్తాన్ సైనిక నియంత యాహ్యాఖాన్ అనాగరిక సైనికులు బంధులు పిరంగులు యితర మారణాయుధాలు ఉపయోగించి, వేలాదిమంది నిరాయుధులు నిస్సహాయులు, అమాయకులైన ప్రజలను కాల్చికూలిన, చేనేత కార్మికులను, లెక్చరర్లను, విద్యార్థులను విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లను క్రిస్టియన్ హిందూ మహమ్మదీయ తదితరులలాల స్త్రీలను వసిపాపలను, రాత్రింబగళ్లు విచ్చలవిడిగా మూకుమ్మడిగా హత్య చేస్తున్నాడు

ప్రజల గృహాలను, విశ్వ విద్యాలయాలను, కళాశాలలను, యితర విద్యాసంస్థలను,

(మిగతా 7వ పేజీలో)

8 మంది వ్యక్తి

సలేరుగోడ్డుపై లారీ ప్రమాదంలో

హైదరాబాద్ ఏప్రిల్ 17

తూర్పు గోదావరి జిల్లాలో మింగంపాడు నుంచి సీతేరు వెళ్ళే రోడ్డుపైన ఒక లారీ ప్రమాదంలో 8 మంది అక్కడికి అక్కడే మృతిచెందారు మరొక యిద్దరు గాయపడ్డారు.

ఈ ప్రమాదం ఏప్రిల్ 19 వ తేదీ రాత్రి జరిగింది

జలాంతర్గామి విధ్వంసక హెలికాప్టర్ల దళం

నౌకా దళాధిపతి ప్రారంభోత్సవం

కొచ్చిన్ ఏప్రిల్ 17

ఆరు సీకింగ్ (సముద్రరాజు) హెలికాప్టర్లు గల నౌకా శాఖకు చెందిన మొట్టమొదటి విమాన దళాన్ని నౌకా దళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎం. నందా నేడిక్కడ ప్రారంభించారు

అధునాతన సోనార్ పెట్టుగల ఈ హెలికాప్టర్లు శత్రువులకు చెందిన జలాంతర్గాములను వేటాడి కనుగొని నాశనం చేయగల శక్తి కలిగివుంటాయి ఈ దళాన్ని నడిపేందుకుగాను కొంతమంది అధికారులు ఇప్పటికే బ్రిటన్‌లో శిక్షణ పొందారు. వీరికి మరికొంత శిక్షణ అవసరమని నందా అభిప్రాయపడ్డారు

కొచ్చిన్‌లో ఇవ్వబడుతుంది.

ఈ దళానికి శ్రీ యం హెచ్. వాట్ హవన్ కమాండరిగానూ, సీ వి యర్ పైలెట్‌గా లెఫ్టెనెంట్ కమాండర్ రవీంద్రనాథ్ సీనియర్ పరిశీలకునిగా శ్రీ డి చౌదరి వుంటారు.

ఈ దళానికి ప్రారంభోత్సవంచేస్తూ నౌకా దళాధిపతి అడ్మిరల్ నందా శత్రువుల జలాంతర్గాములను నాశనం చేసేందుకు ఈ విమాన దళం అవసరమని అభిప్రాయపడ్డారు

సావిత్రి కంబైన్స్ వింత సంసారం దర్శకత్వం సావిత్రి
నవలా సావిత్రి చిట్టిశ్రీహరిరావు

ప్రతీయిట, ప్రతీ వోటా జరిగేవే మా సంసారంలో జరిగాయి ఆయనకు ప్రిస్టేజి, ఆఫీసు తప్ప యింటి సంగతులు అక్కర్లేదు. ఇద్దరు మగపిల్లలలో పెద్దవాడు ఎక్కాంకౌంటుగా పనిచేస్తున్నాడు. రెండవవాడు కాలేజీలో పి. యు సి. చదువుకుంటున్నాడు. వాడు కాలేజీకి వెడుతున్నానని చెపుతున్నాడే గాని, వాడి మీద నాకు నమ్మకంలేదు ఆయన పెద్ద ఇండస్ట్రీసు కంపెనీలో జనరల్ మేనేజరు మాట్లాడితే చాలు కస్సుమంటారు ఒకే ఒక కూతురు కాలేజీలో చదువుతోంది. ఇక మా కోడలు ప్రభ నన్ను మనిషిని చూసినట్లు చూడదు ఈ రకరకాల మనుష్యుల్లో నేను యిమడాలి. ఆయనకి లంచ మన్నా, లంచాలు తీసుకునే మనుషులన్నా పరమ అసహ్యం. కమపడి పనిచెయ్యాలి ఫలితం అనుభవించాలి అనేది ఆయన సిద్ధాంతం ఆఫీసులో' ఆయన చేసే పనికి అంతా మెచ్చుకొనే వారట బోర్డు-ఆఫ్ డైరెక్టర్లు కూడా పొగిడేవారట కాని మరియేమయిందో ఉన్నట్టుండి ఒక రోజు-రిస్టైరయిపోయావు ఇంటికి వెళ్ళిపో-అని ఆయన్ని ఆఫీసునుంచి పంపేశారు. మనిషి దిగాలుపడి నగమై యింటికి తిరిగొచ్చారు. ఆయన్ని ఓదార్చాను ఓదార్చలేమని పెద్దవాణ్ణి అడిగాను కాని వాడు ఓదార్చడానికి కూడా లండ్రి దగ్గరకు రాలేదని తెలిసింది కారణం ఎవరు ?

చిన్నవాణ్ణి కాలేజీనుంచి సస్పెండు చేశారు ఎందుకని? ఉద్ధరిస్తుందనుకున్న కూతురు పరారయింది ఏమయినట్టు? పెద్దవాణ్ణి పోలీసులు అరెస్టు చేశారు ఎందుకని?

ప్రిస్టేజీ-ప్రిస్టేజీ అని తల బాదుకున్న ఆయనతల నేల కొరిగినంత పనయింది ఆవేశంతో రకం కక్కుకున్నాను. డాక్టరు ఆపరేషన్ చెయ్యాలని సలహా యిచ్చాడు చిన్న గాజు పెంకు గ్రుచ్చుకుంటేనే తెల్లకోలేని ఆయన, ఆపరేషన్‌కు తెల్లకోగలరా? ఆపరేషన్ వద్దని ఏడ్చాను కాని ఆయన వినిపించుకోలేదు హాస్పిటల్‌కి బయలుదేరారు. బయలుదేరిన దగ్గరనుంచి అన్నీ అపశకునాలే ఏం జరుగుతుందో? ఏమవుతుందో?... నా సంసారం మాత్రం, నాకంతా భయంగా, గంగరగోళంగా ఉంది మీరయినా దయతో వచ్చి నాకు ధైర్యము చెప్పగలరని ఆశిస్తూ వ్రాస్తున్నాను.

ఇట్లు
మీ

అల్లరిమరదలుగా
చక్కనిఇల్లాలుగా
అత్తనుదిద్దిన
కొంటెకోడలుగా
వాణిశ్రీని
చూడండి!

అందరినీ
ఆకర్షించిన

సంధ్యారాణిమ్మ

అత్తలూకోడళ్లు

దర్శకత్వం మిచంద్రశేఖరరెడ్డి * క్రమవర్ణ్యమీ

విడుదల

"దసరాబుల్లోడు" చిత్రానికి నేడు 22 కేంద్రాలలో వసూలైన మొత్తాన్ని బీద విద్యార్థుల సహాయార్థం సమర్పించనున్నాము ఈనెల భుసమయంలో రాష్ట్ర ప్రభుత్వంవారు G.O.1571/S1/71-1 ప్రకారం ఈరోజు "దసరాబుల్లోడు" ప్రదర్శనలకు వినోదపు పన్ను మినహాయించి మా ప్రయత్నాన్ని విజ్ఞప్తి చేయడానికి సహకరించారు.

ఇదే విధంగా ఆంధ్ర ప్రేక్షక మహోన్నతులందరూ ఈ మంచి కార్యానికి మా చేయూతనిచ్చి పెద్ద మొత్తంవరూ అయ్యేట్టు చేయవలసిందిగా సవినయంగా మనవి చేస్తున్నాం

ఇట్లు
జగపతి ఆర్ట్ పిక్చర్స్
18-4-1971

ఘన రాజకీయాలు

యూ హ్యూ ఖాన్‌కు చైనా వత్తాసు: సింహళంలో కుట్ర, మార్క్సిస్టుల మౌనం

ఏదైనా సమయం వచ్చినప్పుడు ఒక పార్టీ లేదా ప్రభుత్వాన్ని కూలదోయటానికి, నిర్దాక్షిణ్యంగా ధ్వంసమొనరించటానికి ఎంతటి దుర్మార్గపు పనులకైనా పాల్పడటానికి వెనుదీయని చైనా అసలు స్వరూపం మరొకసారి బహిర్గతమైంది.

సహజీవనం ప్రకటించటమేకాదు, చైనా చేసేటటువంటి యూహ్యూఖాన్ నిందలను పూర్తిగా ఖండిస్తున్నది. ఇలాంటి చర్యలను ఫూర్తిగా ఖండిస్తున్నది. ఇలాంటి చర్యలు ఎంతమాత్రమూ సహజీవనానికి తోడ్పడవని ప్రకటించింది. చైనాపై నమ్మకంలేదు, యూహ్యూఖాన్ ఎప్పటి ఉగ్రవాదం తన సంకుచిత జాతీయ ప్రయోజనాల రక్షణను మాత్రమే. ఇంతకు మించి చైనాకు మరొక లక్ష్యమూ, ఆశయమూ, ఆదర్శమూ ఏమీలేదు. ఆ విషయం నేను మరింత స్పష్టపరుస్తున్నది.

సోవియట్ వ్యతిరేకత, ధార్మిక వర్జిత ద్వేషం - చైనా వైదేశిక విధానానికి రెండు మూల స్తంభాలు అమెరికా సామ్రాజ్యవాదానికి యుద్ధం మాత్రమే. ఇప్పుడా ప్రకటనల యుద్ధంకూడా మానేసి, అమెరికాతో అందులోనూ అవతిష్ట పాలైన అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తో సత్సంబంధాలకై చైనా ఆరాటపడుతున్నది.

అమెరికాతో చైనా సత్సంబంధాలు ఏర్పరచుకోవటంలో స్వార్థపూరితంగా తప్పలేదు. విభిన్న వ్యవస్థలుగల దేశాల మధ్య సహజీవనం అన్న సూత్రానికి కట్టుబడినది వాస్తవానికి ఇందులో వైదేశిక సంబంధాలు కాగా ఆ సిద్ధాంతాన్ని హేళనచేసి, దూషించి, ఆ సూత్రమే రివిజనిజం" అని వ్యాఖ్యానించే చైనా నాయకులు, తమ స్వంత విషయం వచ్చేసరికి అమెరికాతో సహకారంకోసం చేయబడినదే అవకాశవాదం ఉంది. ఇరువురి సోవియట్ వ్యతిరేకతతో చేస్తున్న బ్రమక్ ఏర్పరంలో ఒక భాగమై నందున కేవలం అవకాశవాదం మాత్రమే కాక, ఒక దుష్టసన్నాహంలో భాగంగా దీనిని గుర్తించవలసివుంది.

రహమాన్‌పట్ల ద్వేషం

బంగ్లాదేశ్ ప్రధానాయకుడు ముజిబుర్ రహమాన్. ఇతను ప్రజాతంత్రవాది, భారత్ పట్ల స్నేహభావం కలవాడు. బంగ్లాప్రజల స్వాతంత్ర్యం ఒక్కడే రహమాన్ ఏకైక లక్ష్యం.

1968 అక్టోబరులో అగర్తలా కుట్రకేసు పేరుతో రహమాన్‌ను నిర్బంధించాయి కొంతకాలం విచారణ జరిపి కేసునిరాధారమని తేలినందున వదలివేశాడు. కాగా అతడు వెల్లడికాని రహస్యం ఈ నాడు వెల్లడౌతున్నది.

అగర్తలా కుట్రకేసుకు ముందు ముజిబుర్ రహమాన్ చైనా దౌత్య అధికారులను కలసినది తోడ్పడవలసిందిగా కోరాడు. చైనావాడు అందుకు ఇష్టపడలేదు సరికదా, ఈ సమాచారాన్ని ఆయూబ్‌ఖాన్‌కి అందజేసి. ఇతను దారి అనుకూలుడని సాడీలుచెప్పి, అగర్తలా కుట్రకేసులో ఇరికించటానికి కారకుడైనాడు.

అట్టి రహమాన్ నాయకత్వాన ఉవ్వెత్తున పొంగుతున్న బంగ్లాదేశ్ పోరాటాన్ని అణచటానికి చైనా సాయపడటం, చైనా స్వభావం తెలిసిన వారెవరికీ ఆశ్చర్యం కలిగించదు.

సాంస్కృతిక విప్లవం పేరుతో, తమ దేశ ప్రజలనే లక్షల సంఖ్యలో ఊచకోత కోసినవాడు చైనా నాయకులు. పింకియాంగ్‌లోని సరిహద్దు తెగలను మూకుమ్మడిగా నాశనంచేయటానికి, చైనా జాతీయులతో వారికి బలవంతంగా వివాహాలు చేయటానికి పూనుకున్న ముష్కులు చైనా నాయకులు. అట్టి వారికి యూహ్యూఖాన్ తగిన స్నేహితుడే. బంగ్లాదేశ్ ప్రజలు 7½ కోట్లు నేడు జరుగుతున్న యుద్ధం ఫలితంగా 7½ కోట్ల సంఖ్యలో కనీసం 2½ కోట్లు తగ్గిందని వేయాలనే పైశాచిక ఎత్తుకలతో యూహ్యూఖాన్ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సహాయకు కూడా అందని రాక్షసత్వం ఇది.

యూదులను సమూలంగా నాశనం చేయ తలపెట్టిన హిట్లరుపై ఏ గతి పట్టిందో, ఇంగ్లాండుకు ఏమి కోట్ల సంఖ్యలో నిర్మూలించాలని ప్రకటన చేస్తున్న యూహ్యూఖాన్‌కు అదే గతి పడుతుంది. బతికి ఉంటే ఈ దారుణం ఇంకెవరో చేస్తారు.

మార్క్సిస్టుల గుంజాటన

చైనా ఇంతటి ద్రోహానికి పాల్పడుతున్న భారత దేశంలో నిమార్క్సిస్టు పార్టీ ఇంగ్లాండ్‌కు చైనా చేస్తున్న ద్రోహాన్ని మాటమాత్రం ప్రస్తావించకపోవటం మరీ విడ్డూరం.

ఆ పార్టీ కేంద్రకమిటీ ఇంగ్లాండ్‌తో పోరాటాన్ని బలపరుస్తూ ఒక సుదీర్ఘ తీర్మానం చేసింది ఆత్మాశ్రయాన్ని వివరిస్తూ వారి స్థానిక దైవ్వారవత్రిక ఒక సంపాదకీయం వ్రాసింది, కాని ఈ రెంటిలో ఎందులోకూడా చైనా ద్రోహాన్నిగురించి ప్రస్తావన లేదు

చైనా, రష్యాలు రెండూ ఇంగ్లాండ్‌కు ద్రోహం చేస్తున్నాయని అమిధ్య మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సుందరయ్య ఎత్రిక గోష్టిలో అన్నారు. మరో నాయకుడు గోపాలన్ కూడా చైనా వైఖరి తనకు నచ్చలేదని అర్థోక్తిలో ఒకమాటనటమేగాని పార్టీరీత్యా ప్రకటనరూపంలో వ్యతిరేకించే సాహసం లేదు. రష్యాపేరెత్తటానికిసైతం ధైర్యం లేదు. చిత్తశుద్ధిలేనిదుండుడుంపే సూర్క్సిస్టులు రష్యాను ప్రశంసించారి చైనాను విమర్శించాలి. తమమెడకుండుపడని అరాచాలు లేనిలేనట్లు కప్పుకూనుకునేతత్వంతో వ్యవహరించడం వచ్చి అవకాశవాదానికి మారుపేరే చిహ్నం.

మార్క్సిస్టుల ఈ వైఖరిని అర్థం చేసుకోవాలంటే, మరోచోట సింహళంలో జరుగుతుంది పరిణామాలపై వీరి మౌనాన్ని కూడా గమనించాలి

సింహళంలో బండారు నాయకత్వప్రభుత్వాన్నివడగొట్టటానికి ఒకపెద్దకుట్రజరిగింది. ఆది తిరుగుబాటుయత్నం ధరించింది. ఇప్పటికి ఆ తిరుగుబాటు విఫలమైంది ఇందులో ప్రధాన పాత్రధారులు గుపేవా అనుచరులమని చెప్పుకొనే ఉగ్రవాదులు.

వీరికిమిత్రవాన కర్తలమధ్యనుకూడాదుంది, ఈవిప్లవానంగాఉగ్రవాదులు ఉత్తరకొరియా నుండి ప్రత్యక్షశిక్షణనూ, చైనా నుండి పరోక్ష సాయాన్ని పొందినట్లు ఇప్పుడు వెల్లడౌతున్నది.

కొలంబోలోని ఉత్తర కొరియా దౌత్యాధికారులందరినీ ప్రభుత్వం దేశంనుండి బహిష్కరించింది. పెక్కుమంది ఉగ్రవాద నాయకులను నిర్బంధించింది. చైనాఅనుకూల పార్టీ నాయకుడు షణ్ముగాదాసన్‌తోసహా మాజీ ప్రధాని, మితవాదపార్టీ నాయకుడైన డడ్లే సేనానాయకే అనుచరులు కూడా ఈ కుట్రలో భాగస్వాములు, వీరంతా కలిసి ఏప్రిల్ 6న శ్రీమతి బండారు నాయకేను హత్య చేయటానికి కుట్ర పన్నినట్లు ఇప్పుడు స్పష్టం అంది

ఈ పరిణామాలపట్ల మార్క్సిస్టు నాయకుల మౌనానికి కారణమేమిటి? ప్రపంచంలో ఏ మూల ఏ సంఘటన జరిగినా వెన్నెంటనే పత్రికా వ్యాఖ్యలుచేసే నంబూద్రిపాద్ గారు కిమ్మన్నాస్తిగా ఉండటం?

అంతకొద్ది కారణం లేకపోలేదు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ విభేదాలలో తాము తటస్థంమని మార్క్సిస్టు నాయకులు చైనా కమ్యూనిస్టు నాయకుల అంతర్జాతీయ అవగాహనకు వీరిప్రవర్తన సన్నిహితంకాదే. అంతకంటే ఎక్కువగా వీరు ఉత్తరకొరియా కమ్యూనిస్టుపార్టీతో ఘనిష్ట సంబంధాలు కలిగి వున్నారు.

ఉత్తర కొరియాతో బాంధవ్యం

చైనా, ఉత్తర కొరియాలు స్వల్పమైన విభేదాలు తమలో తాము ఉంచుకున్నా, కమ్యూనిస్టు ఉద్యమంలో వేర్వేరు మోతాదులలో దుందుడుకు సాహసిక వర్గీయ ప్రోత్సహిస్తున్నాయి. ఇండోనేసియా కమ్యూనిస్టుపార్టీకి తప్పుడు సలహా లిచ్చి వారిచే సుకర్ణో వ్యతిరేక కూటమి అంకురార్పణ చేయించింది చైనా. తద్వారా ఇండోనేసియాలో కమ్యూనిస్టు ఉద్యమం వినాశనం నష్టపడ్డది సైనిక నియంత సుహార్తో అధికారంలోకి వచ్చాడు

అడపాదడపాగా ఖండారుణాయకే ప్రభుత్వాన్ని పడగొట్టటానికి పన్నబడ్డిన సింహళ ఉగ్ర వాదులకు, ఉత్తర కొరియా ప్రోత్సాహమున్నట్లు ఇప్పుడు స్పష్టమౌతున్నది ఉత్తర కొరియా నాయకులకు, మార్క్సిస్టు నాయకులకు దాంబర్యం దృష్ట్యా మార్క్సిస్టు నాయకులు, సింహళ తమిళులను గురించి వ్యాఖ్యానం కూడా చేయటంలేదు, వినాయకుడి బొమ్మలో వేలుపెట్టి శేలు పట్టినట్టు వ్యవహరించటం ఎందుకంటే ఏం చేయగలరు.

సింహళంలో ఉన్న బండారునాయకే ప్రభుత్వం ప్రజాతంత్ర ప్రభుత్వం. మితవాద శక్తులకు వ్యతిరేకంగా అన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులసహాయంతోఎన్నికలలో అఖండ విజయం పొందిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననిమ్మటి, చివరలో, ఉత్తరకొరియా, ఉత్తరవియత్నాం దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాలను గుర్తించిన ప్రభుత్వం.



హైద్రాబాద్‌లోని విద్యుత్ సౌధ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వోద్యోగుల 6వరోజు సమ్మె కొనసాగింపు

(1 వ పేజీ తరువాయి)

కూడా ప్రవంగించాడు.

నెల్లూరు

ఉద్యోగులు కొనసాగిస్తున్న సమ్మె సందర్భంగా, ఈ నెల 16 వ తేదీ సాయంత్రం నెల్లూరులో యన్. జీ. ఓ. బహిరంగసభ జరిగింది. శ్రీ పి. నాగభూషణరావు అధ్యక్షత వహించిన ఆ సభలో శ్రీయుతులు స్వర్ణ వేమయ్య, అనంతరామయ్య, అనం వెంకట రెడ్డి, కృష్ణారెడ్డి, చెన్నయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సమ్మె నిర్వహించడంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ప్రదర్శించిన సమైక్యతను ప్రశంసిస్తూ, ఉద్యోగుల సహనాన్ని పరీక్షించ బూనుకున్న ప్రభుత్వ వైఖరిని శ్రీ స్వర్ణ వేమయ్య విశితంగా ఖండించారు.

సమ్మెను ప్రశాంతంగా, జయప్రదంగా కొనసాగించడానికి ఉద్యోగులంతా పటిష్ట మైన సమైక్యతను ప్రదర్శించి వలసిందిగా మిగతా వక్తలు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

తిరువూరు

తిరువూరులో నేడు ఆరవరోజు కూడా సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది.

సమ్మె సందర్భంగా యూ. యల్. ఏ. శ్రీ కోదేశ్వరరావు, శ్రీ ప్రభాకరరావు, శ్రీ సీతారామమూర్తి శ్రీ శేషగిరి, శ్రీ సీతారామదాస్ ప్రభృతులు తిరువూరు తాలూకాలో పర్యటించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ ఉద్యోగుల అసోసియేషన్ ఖండన

హైదరాబాదు, ఏప్రిల్ 16

తమ కోర్కెలకోసం నిరవధిక సమ్మె సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల అసోసియేషన్ అభినందించింది. ఇవే కోరికలను ఇరుగుపొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అంగీకరించి వుండగా, ఆంధ్ర ప్రభుత్వం మాత్రం మంకుపట్టు పట్టడం హేతు రహితమని అసోసియేషన్ విడుదల చేసిన ప్రకటన ప్రభుత్వాన్ని ఖండించింది.

మలేరియా ఉద్యోగుల సంఘీభావం

హైదరాబాద్, ఏప్రిల్ 16

సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ మలేరియా కాళ 1వ గ్రేడ్ యూనిట్‌కు చెందిన ఉద్యోగుల సమావేశం తీర్మానించింది.

ప్రభుత్వం ఉద్యోగుల కోరికలను ఏప్రిల్ 19 లోపల అంగీకరించాలనీ, లేని పక్షంలో మలేరియా ఉద్యోగులు కూడా ఆందోళనలో పాల్గొంటారని హెచ్చరించింది.

గుంటూరులో సమ్మె

గుంటూరు, ఏప్రిల్ 16

ఉద్యోగుల సమ్మె నేడు గుంటూరుతో 6 వ రోజు విజయవంతంగా జరిగింది.

శాంతియుతంగా జరుగుతున్న ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం హోం గార్డులను వినియోగించటాన్ని నిరసిస్తూ నేటి 8 మంది హోం గార్డులు రాజీనామా చేశారు

ఈ నెల 16 వ తేదీ జరిగిన గుంటూరు జిల్లా వెటర్నరీ కాంపౌండరు సర్కిసు అసోసియేషన్ సమావేశం 17వ తేదీ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు నేడొక ప్రకటనలో తెలియచేశారు.

గుంటూరు పట్టణ సహాయ అసువత్రి ఉద్యోగులు, కంటింజంట్ కార్మికులు ఈ రోజునుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లుగా తెలియచేశారు.

వరంగల్లు

వరంగల్లులో ప్రభుత్వోద్యోగుల సమ్మె కొనసాగుతున్నది. అన్ని శాఖలలో పరిపాలన స్తంభించిపోయింది. అత్యవసర సర్వీసులలోని ఉద్యోగులు కూడా నూటికి నూరు పాళ్లు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు అభ్యర్థనపై ఆస్పత్రి అత్యవసర సేవలు నిమిత్తం నిన్న ఇద్దరు అంబులెన్స్ డ్రైవర్లను పనిచేయడానికి అనుమతించారు

ఇంతవరకు అటవీశాఖలో ఒకరిని, సర్వే శాఖలో 39 మందిని తాత్కాలిక ఉద్యోగులను అధికారులు తొలగించారు.

సమ్మెలో జేరవలసిందిగా డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్, ఆఫీసు డ్రైవర్‌కు ఈ నెల 16 వ తేదీ ఉదయం నల్బజెప్పుతూ పుండగా తాలూకా ఎస్. జి. ఓ. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావును, మరొక వృత్తి సోదరుణ్ణి అరెస్టు చేశారు. తదుపరి కలెక్టర్ ఆర్డరుపై వారిని విడుదల చేశారు.

పోలీసు దౌర్జన్యం

శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులపై యు. జి. యం ఆస్పత్రి నూపరింటెండు శ్రీ ప్రసాదరావు ప్రోత్సాహంపై పోలీసులు దౌర్జన్యం జరిపారని వరంగల్లు తాలూకా ఎస్. జి. ఓ. ల అధ్యక్షులు శ్రీ యస్. జగన్మోహనరావు పట్టణ ఎస్. జి. ఓ. యూనియన్ కార్యదర్శి శ్రీ పి. దిలీప్‌సింగ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు

ఈ దర్యా చాల అభ్యంతరకరమైనదని వారు అండించారు.

శ్రీ సి. వి. కె. రావు ప్రకటన

ప్రభుత్వోద్యోగుల సమ్మెను సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ కానన సభ్యులు శ్రీయుతులు సి. వి. కె రావు, వి. వి. రమణయ్యలు నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ప్రభుత్వ వైఖరిని ఖండించారు.

ప్రభుత్వోద్యోగుల విషయం అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గలిగిన విషయం గనుక కానన సభను సమావేశపరచడానికి దర్యలు తీసుకొనవలసిందిగా ముఖ్యమంత్రిని డిమాండ్ చేయాలని యిరు కానన సభ్యులకు విజ్ఞప్తి చేశారు

అధికారులతో జిల్లాకలెక్టర్ చర్చలు

సమ్మె పరిస్థితిపై

విజయవాడ, ఏప్రిల్ 17

ఉద్యోగుల సమ్మెవల్ల ఉత్పన్నమయిన పరిస్థితిని సమీక్షించేందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీ పి. యస్. కొప్పు రిన్న విజయవాడలోనూ, ఈరోజు బందరులోనూ అధికారుల వ్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు

పాకీదొడ్లను శుభ్రంచేసే విషయంలో పరిస్థితి అందోళనకరంగా వున్నందువల్ల పరిస్థితిని మెరుగుపరచటానికి తగిన దర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

నిడదవోలులో

ఉద్యోగుల సమ్మె నిడదవోలులో 6 వ రోజు విజయవంతంగా జరిగింది. యన్.జి. ఓలు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు సుమారు నూరు శాతం పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ కొత్తపల్లి శ్రీరాములు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఇర్ల పాటి వెంకన్న కలసి పోలీసుల సహాయంతో 20మంది కూలీలతో రోడ్డుమీద చెత్తను తడికిపించారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ దాసిపీడు అనుయాయులు ఉపాధ్యాయులను బెదరించి స్కూలుకు హాజరు కావలసిందిగా బలవంతం చేసినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ ఆసువత్రి ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొన్నారు

విజయనగరంలో సభ

పట్టణ జె. సి. ఇ. ఆధ్వర్యాన నేడు విజయనగరంలో బహిరంగసభ జరిగింది. ఈ సభలో కానన సభ్యులు శ్రీ వాటిబి రెట్టి రామారావు, పోస్టర్ టెలిగ్రాఫ్ ఉద్యోగుల నాయకులు శ్రీ నరసింహమూర్తి ఉద్యోగుల నాయకులు శ్రీవకాళరావు ప్రసంగిస్తూఉద్యోగుల సమ్మెను బలపరిచారు ఉద్యోగుల సమ్మెకు పూర్తి సంఘీభావం వ్యక్తం చేశారు.

స్థానిక జె. సి ఇ, కన్వీనర్ శ్రీ సోమసుందరం సభకు అధ్యక్షత వహించారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, మున్సిపల్ కార్మికులకు పూర్తి సంఘీభావం వ్యక్తంచేస్తూ, అల్యూమినియమ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ అప్పారావు, జూట్ కార్మిక నాయకులు శ్రీ రామచంద్రరావు, ఆయిల్ ఉద్యోగుల నాయకులు శ్రీ మృత్యుంజయరావు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను వెంటనే ఆమోదించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమ్మెను విసీదీస్తూ ప్రభుత్వం అర్డినెన్సును ప్రయోగించడాన్నివారు ఖండించారు.

ఉద్యోగులకు రు. 100 విరాళం

ఒంగోలుపట్నం, ఏప్రిల్ 16

సమ్మె చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన హక్కులను బలపరుస్తూ కానన సభ్యుడు శ్రీ వి. సిరంజనరావు ఉద్యోగులకు నెడిక్కడ ను, 100 విరాళం యిచ్చారు.

స్థానిక యన్. జి. ఓ. హోమ్‌లో జే సి. ఇ. ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. జిల్లా జె. సి. ఇ కన్వీనర్ శ్రీ వి. వి. సోమయాజులు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వి. జి. వి. కృష్ణరాజు సమ్మె పరిస్థితిని వివరించారు.

ఉద్యోగులకు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ కానన సభ్యుడు శ్రీ వి. సిరంజనరావు రు. 100 విరాణాన్ని ఉద్యోగులకు యిచ్చారు.

కాననమండలి సభ్యుడు శ్రీ జి. దాసన్న, కానన సభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు, శ్రీ కె. వెంకట్రామరెడ్డిలు ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు. పట్టణ జె. సి. ఇ. కన్వీనర్ శ్రీ కె. శివాసరావు వందన సమర్పణ చేశారు.

సెలక్షన్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘీభావం

హైదరాబాద్, ఏప్రిల్ 16

జె. సి. ఇ. పతాకంక్రింద సమీకృతమైన సమైక్యతను ప్రదర్శిస్తూ సమ్మె సాగిస్తున్న ఎన్, జి. ఓ., ఆఫ్ ఉపాధ్యాయులకు, మున్సిపల్ కార్మికులకు, తిరిగిరుదుకు ఆంధ్ర సర్కిల్ ఇరిగ్రేషన్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ తరపున శ్రీయుతులు సి. సూర్యనారాయణ, జగన్నాథరావులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగుల డిమాండ్లను వారు పూర్తిగా బలపర్చారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ ఉద్యమం చరిత్రలో వారి పోరాటం సువర్ణాక్షరాలతో లిఖించదగినదని వారు తెలిపారు.

ఏప్రిల్ 19 వ తేదీన జరిగే ప్రదర్శనలో పాల్గొని, రాష్ట్రి ఉద్యోగులతో పూర్తిగా సంఘీభావాన్ని ప్రదర్శించవలసిందిగా ఆంధ్ర సర్కిల్‌లోని ఇరిగ్రేషన్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ వారు విజ్ఞప్తి చేశారు.

బందరులో 5 వ రోజూ సమ్మె

బందరు పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సమ్మె చాలా జయప్రదంగా జరుగుతోంది. కలెక్టరు ఆఫీసు, మునిసిపల్ ఆఫీసు, జిల్లా పరిషత్ ఆఫీసు మొత్తం ఆఫీసులన్నీ తాళంపులు తెరవేవారు కూడా లేక మూసి వేయబడివున్నాయి. ఇంత జయప్రదంగా మూడవ్నూడూ సమ్మె జరగ లేదని భావిస్తున్నారు.

ఖమ్మం

ఖమ్మం జిల్లాలో నేడు 5 వ రోజు సమ్మె పూర్తిగా జరిగింది. తాలూకా ఆస్పత్రులలో హెడ్ క్వార్టర్స్‌లోని వైద్యోద్యోగులంతా సమ్మెలో పాల్గొన్నారు, సమ్మె చేస్తే డిస్మిస్ చేయగలమని ఖమ్మం ఆస్పత్రి అధికార్లు హెచ్చరిక ఎల్. డి. సి.లను బెదిరించినందుకు జె. సి. ఇ. 15 వ తేదీ జనరల్ బాడీలో తీవ్ర నిరసన తెలిపింది.

టీచర్లు స్పాట్ వాల్యుయేషన్‌ను బహిష్కరించి సూటికి నూరుశాతం సమ్మెలో పాల్గొన్నారు. ఇతరులు పనికి నియమించడానికి యత్నించినా ఒక్కరూ ముందుకురాలేదు.

డ్రైవర్ల సంఘం నాయకుని ప్రకటన

ఏలూరు, ఏప్రిల్ 16

ప్రభుత్వ డ్రైవర్ల రాష్ట్రి సంఘం ఆఫీసు మేరకు ప్రభుత్వ వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు నేటి రాత్రి నుండి ఉద్యోగుల సమ్మెలో చేరుతారని కృష్ణాజిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఒంగోలు

ఒంగోలులో సమ్మె నేడు 5వరోజు విజయవంతంగా సాగింది. అన్నశాఖల సిబ్బంది కూడా నేటి సమ్మెలో చేరింది.

ఖమ్మం కోర్టులలో పోలీసులచే చక్రపాణి

ఖమ్మంలో అన్నిశాఖలకుచెందిన ప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తున్నందువల్ల ఖమ్మం కోర్టులలో పోలీసులే వకాలతు పని చేయవలసి వస్తోంది.

కందుకూరులో

కందుకూరు, ఏప్రిల్ 17

ఒంగోలుజిల్లా కందుకూరులో 12 వ రోజు నుంచి రాత్రింబవళ్లు అన్ని తరగతుల ఉద్యోగులు సూటికి సూరుపాళ్ళు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేస్తున్నారు.

రాష్ట్రోద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 17

నిన్న ఉదయం ఆర్థిక శాఖామాత్యులు శ్రీ విజయ భాస్కరరెడ్డిని జెఏక్లేటర్ కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు కలుసుకొని ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెను గురించి మాట్లాడారు. సమ్మెను సత్వరం పరిష్కరించాలని ఆర్థికమంత్రిని శ్రీ కృష్ణారావుగారుకోరారు ప్రభుత్వం ఇదివరకేఆమోదించిన ఇంటిఅద్దె వగైరా సమస్యలపాటు అధిక ధరల అంచెవిషయంలో కూడ ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపి ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనాలని కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి [illegible] వుందని, అయినా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగానే వుందని శ్రీ విజయ భాస్కర రెడ్డి చెప్పారు.

సైన్యాలకొనసాగింపు

(1 వ పేజీ తరువాయి)

సంఘం ఎర్పాటు చేసిన సమావేశంలోప్రసంగిస్తూ అయన పై విధంగా చెప్పారు. దక్షిణ వియత్నాంలో అమెరికా సైనిక దళాలు కూడా తమ పనికిని కొనసాగిస్తాయని నిక్సన్ తెలిపాడు.

అగ్నేయాసియానుంచి తమ సైన్యాలను ఉపసంహరించాలన్నదే తమ అంతిమధ్యేయమని అయితే అమెరికన్ యుద్ధశైలి దీనుమొదట విధుదల చేయించాలని అయన అన్నారు.

దక్షిణ వియత్నాం స్వయంరక్షణశక్తి సంపాయించే వరకూ అగ్నేయాసియాలో తమ సైన్యాల తిష్టను కొనసాగించక తప్పదని అధ్యక్షుడు నిక్సన్ ప్రకటించారు.

చైనా గురించి

అమెరికా - చైనా సంబంధాల గూర్చి ప్రస్తించగా- ఆ విషయం అంతా చైనాపైనే ఆధారపడివుందని, చైనా తమతో వాణిజ్యం చేయదల్చుకుంటే తాము సిద్ధంగా వున్నామని అయన అన్నారు.

చైనాకు దౌత్యస్థాయి గుర్తింపు ఇచ్చే అవకాశం గూర్చికానీ, లేక బానాలో దానికి సభ్యత్వం యిచ్చే అవకాశం గూర్చికానీ తానేమీ చెప్పజాలనని అయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, చైనాతో సహా మిగతా అగ్రరాజ్యాలతో కొత్తసంబంధాలను తుదుద్ధుకునే నూతన శకంలో అమెరికా ప్రవేశిస్తున్నదని నిక్సన్ చెప్పారు.

చైనాతోటి సక్ సంబంధాల గూర్చి అమెరికా అధ్యక్షుడు బహిరంగంగా వ్యాఖ్యానించడం ఇదే మొదలు.

"ఏభజించబడిన దేశాల" పట్ల అమెరికా విధానంలో మార్పు రావచ్చునని అంటే చైనా, తూర్పు జర్మనీ, ఉత్తరవియత్నాం, ఉత్తర కొరియాలకు ఐ.రా.స.లో సభ్యత్వం కల్పించే అంతర్జాతీయ విధానాన్ని అమెరికా అవలంబించవచ్చునని అమెరికన్ ప్రెడ్ కాస్టింగ్ కంపెనీ (బిసి) ప్రకటించింది.

మార్పు ?

తైవాన్‌కు బానాలో సభ్యత్వం కొనసాగింపుకోసం ఒకప్రక్క ప్రయత్నిస్తూనే బానాలో పెకింగ్ ప్రవేశించవండా అమెరికా తమ వీటో అధికారాన్ని వుపయోగించడని ఎ. బి. సి. విలేకరి బిర్‌గిర్ వ్యాఖ్యానించాడు.

మధ్యధరా సముద్రంలో నౌకాదళాల పెంపు

ప్రస్తుతం మధ్యధరా సముద్రంలో వున్న అమెరికా అరవనౌకాదళానికి తోడుగా మరిన్ని యుద్ధనౌకలను పంపడానికి అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించిందని నౌకాదళాధిపతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

నావికుల సమ్మె విరమణ

బొంబాయి, ఏప్రిల్ 17

భారత జాతీయ నౌకాయజమానుల అసోసియేషన్‌కు, నావికుల యూనియన్‌కు కుదిరిన ఒప్పందం ఫలితంగా 17 రోజులుగా సాగుతున్న నావికుల సమ్మెను నేటి పాయంత్రం ఉపసంహరించారు

బల్గేరియాకు బ్రెజ్నేవ్ పయనం

మాస్కో, ఏప్రిల్ 17

బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభకు హాజరు కావడానికి బోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నేవ్ నాయకత్వాన నేడు ఒక ప్రతినిధివర్గం సోఫియాకు బయలు దేరి వెళ్ళింది.

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 17

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం సభ్యులపేర్లను సమితి అధ్యక్షులు డా. యం. చెన్నారెడ్డి నేడు ప్రకటించారు.

కార్యనిర్వాహక సభ్యుల పేర్లను ఆయన నిన్ననే ప్రకటించారు.

శ్రీయుతులు వి. సి. జైన్, కె. అచ్యుత రెడ్డి, షేక్ అలీ (ఉపాధ్యక్షులు), టి. హయగ్రీవాచారి, యన్. నర్సోత్తమరెడ్డి, వి. నరసింహారావు (ప్రధాన కార్యదర్శులు), మూర్తెల్ల రామారావు (కోశాధికారి).

మిగతా కార్యవర్గ సభ్యులలో శ్రీయుతులు వి.బి. రాజు, ఎన్. రామచంద్రారెడ్డి, జి.ఎన్, మేల్కోటేలు ఉన్నారు.

పిడుగుపడి ముగ్గురు వ్యక్తుల మృతి

కొత్తగూడెం, ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్‌లోని రంగాపూర్ గ్రామం వద్ద గత గురువారంనాడు పిడుగుపడిన పలితంగా ఒక మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు నేడిక్కడ కందిన సమాచారం తెలుపుతూంది.

అడవిదొళ్ళి కట్టెలు కొట్టుకొని తిరిగి వస్తుండగా ఈ దుస్సంఘటన జరిగింది.

ప్రజా ప్రతినిధి యం. పి. ల విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 16

వెంటన

పైర్ బ్రిగేడ్

—దినకర్

పుడిగాలి వీచింది
బడబాగ్ని లేచింది
ప్రతి గుండెలో రుధిర గీతమ్ము మ్రోగినది
ప్రతి కంటిలో అరుణకాంతి విరబూసినది

సుడిగాలి వీచింది
బడబాగ్ని లేచింది
స్వార్థపర వర్గాల దుర్గాలు కూలునిక
నరరూప రాక్షసుల చెయిదములు సాగవిక

సుడిగాలి వీచింది
బడబాగ్ని లేచింది
ప్రత్యణువులో ప్రళయ ఝంఝ చెలరేగినది
ప్రతి కణములో ప్రమర నాదమ్ము మ్రోగినది

సుడిగాలి వీచింది
బడబాగ్ని లేచింది.
అరిభయంకరముగా మొరసినది రణభేరి
ప్రజా విప్లవమునకు వెలసినది రహదారి

మానమ్ములను దోచి
ప్రాణమ్ములను తీసి
ప్రహసించు కర్కశుల తుషిచివేయుట కొరకు
కెరటాలనెత్తినది వీరుల ప్రవాహమ్ము

వీరుల ప్రవాహమ్ము.....
యోధుల పటాలమ్ము.....
జోహారు జోహారు బంగ్లా ప్రజలార
జేజేలు జేజేలు బాంగ్లా జనులార

పరదాస్య ముక్తికై
స్వాంతత్ర్య సిద్ధికై
కష్టాల నష్టాల నోర్చుకొని నిరతమ్ము
ఎనలేని దీక్షతో పోరాడుతున్నారు.

సుడిగాలి వీచింది
బడబాగ్ని లేచింది
ఎవరాపదలచినా సుడిగాలి ఆగదు.....
ఎవరార్ప దలచినా బడగాగ్ని ఆరదు.....

విశాలాంధ్ర పొలిటికల్ వీక్లీ

వీరేశలింగం జయంత్యుత్సవ కమిటీ బహుముఖ కార్యకలాపాలు

వీరేశలింగం మహిళా సదనం

కాకినాడలోని అబలా శాంతి భవనంలో 1970 జూన్ 28వ తేదీన వీరేశలింగం మహిళా సదనానికి శంఖుస్థాపన జరిగింది. శ్రీ దురిశేటి అప్పారావుచే 5000 రూపాయల డొనేషన్ సొసైటీ గోదావరి జిల్లా కార్యదర్శి రు. 2,000/- లు యీ భవన నిర్మాణానికి విరాళంగా యిచ్చారు. ఈ భవనానికి 1970 అక్టోబరు 2 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది.

లయన్స్-వీరేశలింగం సేవా కేంద్రం

కాకినాడలోని అబలా శాంతి భవనం ఆవరణలో లయన్స్ - వీరేశలింగం సేవా కేంద్రానికి శ్రీ దురిశేటి అప్పారావు దానంచేసిన స్థలంలో జయంత్యుత్సవ కమిటి అధ్యక్షులు శ్రీ ఎల్. మాలకొండయ్య 1971 ఏప్రిల్ 9 వ తేదీన శంఖుస్థాపన చేశారు. లయన్స్ క్లబ్బు కాకినాడతోపాటు యీ భవన నిర్మాణానికి, శ్రీల ఉపయోగార్థం అందులో సేవాకేంద్ర నిర్వహణకు పూనుకొన్నది.

వీరేశలింగం సాహిత్య పరిశోధనాలయం

రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయ ఆవరణలో వీరేశలింగ సాహిత్య పరిశోధనాలయ నిర్మాణానికి 1970 జూన్ 28 వ తేదీన శంఖుస్థాపన జరిగింది. ఈ భవన నిర్మాణ భారాన్ని గౌతమీ గ్రంథాలయమే వహించింది. 'రక్తకన్నీరు' నాటక ప్రదర్శనం ఏర్పాటు చేసింది. 1971 ఏప్రిల్ 16 వ తేదీన యీ భవనానికి ప్రారంభోత్సవం జరుగనున్నది.

రాజ్యలక్ష్మి స్త్రీల టెక్నికల్ ఇనిస్టిట్యూట్

వీరేశలింగంగారి పురాతన భవనంలో 1970 జూన్ 28 న యీ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం జరిగింది. ప్రస్తుతం ఈ ఇన్‌స్టిట్యూట్‌లో శ్రీలకు టైపురైటింగ్, షార్ట్‌హాండ్‌లో శిక్షణ గరపబడుతోంది. స్థానిక మహిళలలోని ఉత్సాహంలోపం పర్యవసానంగా సంగీత కాని యీటీవలే మూతపడింది.

కందుకూరి వీరేశలింగం థీయస్టిక్ జూనియర్ కళాశాల

122 వ జయంత్యుత్సవ కమిటీ చేసిన నిర్విరామ కృషి వలితంగా స్థానిక కె. వి. థీయస్టిక్ హెయర్ సెకండరీ స్కూలు జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చెయ్యబడింది. 1970-71 విద్యా సంవత్సరం నుండే అందులో కళాశాల తరగతులుప్రారంభమయ్యాయి.

వీరేశలింగం పార్కు-మ్యూజియం

గత సంవత్సరం వీరేశలింగం వర్ధంతి ప్రదర్శనశాలను, పార్కుకు ప్రారంభోత్సవాలు జరిగాయి వీరేశలింగం నివాసగృహాన్ని కళాక్షేత్రమండపాన్ని, వీరేశలింగం, రాజ్యలక్ష్మమ్మగారల సమాధులను, వాటికి జేరియున్న 4 ఎకరాల నేలను పెట్టి స్థలాన్ని తీసుకొని, అక్కడ అధునాతన పద్ధతుల్లో వీరేశలింగంపార్కు మ్యూజియం నిర్మాణ బాధ్యతను చేపట్టడానికి పురావస్తు శాఖ డైరెక్టరు ఆంగీకరించారు. ఈ కార్యక్రమం అమలు విషయంలో సన్నాహక కమిటీ తర ప్రయత్నాలను కొనసాగిస్తూ వుంది.

వీరేశలింగం బాల భవనం

ఆనందోత్సాహవనం ఆవరణలో 1970 జూన్ 28వ తేదీన యీ బాలభవనానికి శంఖుస్థాపన జరిగింది. అవసరమైన సొమ్ము భూషనేకరించబడింది. అయితే యీ స్థలం శ్రీ సంక్షేమ సంస్థతో కలసి నిర్వహించింది. అందులో శ్రీమతి వి. కాదాదేవి 'మనుషులు మారాలి' అన్న నవలకు 3 వ బహుమతిని శ్రీ డి. సంజీవరావు రచించిన 'దేవుడు చేసిన పెండ్లి' కి ప్రత్యేక బహుమతి, శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు నవల 'అవ్వు శిఖాడా'కు కన్సోలేషను బహుమతి లభించాయి, ఈ సంవత్సరం జయంత్యుత్సవాల సందర్భంగా ఆ బహుమతులు ప్రదానం చెయ్యబడతాయి.

ప్రచురణ కార్యక్రమాలు

వీరేశలింగం స్వీయ చరిత్ర మొదటి భాగం వికి కి॥ శే॥ దా॥ వేమూరి రామకృష్ణారావు, శ్రీ వేటపాళెం రామారావుగారలు చేసిన అనువాదాలను ప్రచురించింది. "వీరేశలింగం సాహిత్య రత్నాలు" వేసిన వీరేశలింగం ప్రవచనాల క్రమంలోనుండి ప్రచురణ వీరేశలింగం గారి చిత్తరువు తయారు చెయ్యబడింది. వీరేశలింగం సంస్మరణ సావనీరు ప్రచురించబడింది. ఈ ప్రచురణల ఆమ్మకాల ద్వారా లభించిన మొత్తాన్ని రాజమండ్రిలోని రాజ్యలక్ష్మి స్కెన్నికల్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహణకు వినియోగించాలని కమిటీ నిర్ణయించింది.

విభిన్న కార్యక్రమాలు

విభిన్న తెలుగు వార, మాస, దిన పత్రికలు జయంత్యుత్సవాల సందర్భంగా ప్రత్యేక కానుబంధాలు, ప్రత్యేక వ్యాసాలు ప్రచురించేలా సన్నాహక కమిటీ కృషిచేసింది

సాహిత్య పోటీలు

సాంఘిక సంస్కరణాభావ్యక్తితో యువతీ యువకుల దృష్టిని కేంద్రీకరించే చెయ్యడానికి గాను గత సంవత్సరం ఉత్సవ కమిటీ నవలల పోటీ తూ॥ గో॥ జిల్లా యువజన సంక్షేమ సంస్థతో కలసి నిర్వహించింది. అందులో శ్రీమతి వి. కాదాదేవి 'మనుషులు మారాలి' అన్న నవలకు 3 వ బహుమతిని శ్రీ డి. సంజీవరావు రచించిన 'దేవుడు చేసిన పెండ్లి' కి ప్రత్యేక బహుమతి, శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు నవల 'అవ్వు శిఖాడా'కు కన్సోలేషను బహుమతి లభించాయి, ఈ సంవత్సరం జయంత్యుత్సవాల సందర్భంగా ఆ బహుమతులు ప్రదానం చెయ్యబడతాయి.

వివిధ వివాహాలు

గత సంవత్సరం జరిగిన జయంత్యుత్సవ కార్యక్రమాల్లో రెండు విధవా వివాహాలుతర్వాత మరొకటి జరిగాయి. శ్రీన త్యనారాయణరావు యిచ్చిన రు. 1000/-లతోను వెల్ఫేర్ నిధినుండి లభించిన రు. 1500/- తోను శ్రీ వునర్వివాహాలు వంగా నిలబడానికి జయంత్యుత్సవ కమిటీ చేస్తున్న స్వల్ప కృషి ప్రశంసనీయం.

సంస్కరణ తపాలా బిళ్ళ

వీరేశలింగం జయంత్యుత్సవ కమిటీ వీరేశలింగం సంస్మరణ తపాలా బిళ్ళ విడుదలచెయ్యవలసిందిగా ఫిలాటెలీ అడ్వైజరీ కమిటీకి ప్రతిపాదించింది. అయినా, యీ నాటి వరకు ఫిలాటెలీ అడ్వయిజరీ కమిటీ యీవిషయంపై నిర్ణయం తీసుకోలేదు.

యువతీయువకుల కందుకూరి వీరేశలింగం గారి స్మృతిని ఆంధ్రప్రజల మనస్సుల్లో సజీవంగా నిలబడానికి జయంత్యుత్సవ కమిటీ చేస్తున్న స్వల్ప కృషి ప్రశంసనీయం వీరేశలింగం పంతులుగారి డైరీలను, లేఖలను ప్రకటించవలసిందిగా శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీ లోకమే కాక, ఆంధ్రదేశం యావత్తూ ఋణపడి వుంటుంది.

ఈ డైరీలు, లేఖల సేకరణలో తనకెంతో సహాయ సహకారాలందించిన శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీలోకం ఎల్లకాలమూ రుణపడి వుంటుంది.

ఈ డైరీలు, లేఖల సేకరణలో తనకెంతో సహాయ సహకారాలందించిన శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీ లోకమే కాక, ఆంధ్రదేశం యావత్తూ ఋణపడి వుంటుంది.

ఈ డైరీలు, లేఖల సేకరణలో తనకెంతో సహాయ సహకారాలందించిన శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీ లోకమే కాక, ఆంధ్రదేశం యావత్తూ ఋణపడి వుంటుంది.

ఈ గాయాల్ని మాన్పండి!

—సారథి

ఈ గాయాల్ని మాన్పండి
పునీతపుడమిత్ల్లి ఒంటినిండా
జల్లెడ కంతలుగాపడి బాధిస్తున్న
ఈ గాయాల్ని మాన్పండి.

పై శాచికుల పదఘట్టనలో
నలిగి నలిగి నజ్జు నజ్జై
రక్తం స్రవిస్తున్న నా సోదరుల
గాయాల్ని మాన్పండి.

స్వేచ్ఛ పూస్తుందనీ
శాంతి కాస్తుందనీ
సమత పండుతుందనీ
మమత సమీరంవీస్తుందనీ
పల్లెలుపూచే మృదుమధుర
హృదయ ప్రాంగణంలో
నానానురాగ రంగవల్లికలను తీర్చాలనీ
ఇన్నాళ్ళూ, ఎన్నో ఆశలతో
చూదుచూస్తున్న నా చెల్లెళ్ళపై
నాపాం బాంబులు కురిపిస్తూ
నరమేధం చేస్తూ పచ్చినెత్తురు
పానకంలా త్రాగే కసాయి
పశుత్వం చేసే ఈ గాయాల్ని
మాన్పండి.

ఆర్పండి జ్వాలల్ని
ఆర్పండి యుద్ధ జ్వాలల్ని
ఆర్పించండి యీ మనోవేదనా
జ్వాలల్ని
నభ్యతా సంస్కృతులను
నాశనంచేసి నమాధి కట్టిన
నరరాక్షసుడు రగిలించే
ఈర్ష్యా ద్వేషాలనంలో దగ్ధమయ్యే
ఈలోకపు మానవుల వేదనాజ్వాలల్ని
ఆర్పండి ఆర్పించండి.

నిర్మించండి నిర్మించండి
కిడిలాపై సౌధాలను
ధ్వంసమైన దేవాలయాలమీద
మస్జిదులపై మసీదులమీద
సమూలంగా నాశనమైన
క్రామిక జనగర్భ గుడులమీద
నిర్మించండి నిర్మించండి
నవమానవ సౌధాలను.

అర్పించండి తోహ్ఫాలు
నూతన శకోదయం కోసం
నిత్యనూతన శుభోదయంకోసం
అసువులు అర్పించిన
అమరవీరులకు బాష్పాంజలి
అర్పించండి అర్పించండి.

'సుప్రసిద్ధ చిత్రకారుడు' చాముకూరభాష్యకార్లురావు

—శ్రీ వరదా బ్రహ్మానందం

1971 జనవరి 21వ తేదీన సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ చాముకూర భాష్యకార్లురావు తమ 78 వ ఏట మరణించారు. వీరికి భార్య, ఆరిగింది, కళాకారులమై ఇంత కూడు గుడ్డ 4 గురు అవ పిల్లలు వున్నారు.

శ్రీ భాష్యకార్లురావు 1894 లో జన్మించారు. చిన్నతనంలోనే చిత్రలేఖనమీద ఆసక్తి కనబరుస్తూ వచ్చాడు. చిన్నతనంలోనే యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం పంతులుగారి తైలవర్ణ చిత్రాన్ని రచించి బహూకరించగా శ్రీ పంతులుగారు ఆ బాల కళామూర్తి ప్రతిభావిశేషాలకు ఆశ్చర్యంపొంది, తమది తమ ధర్మపత్ని రాజ్యలక్ష్మిగార్ల తైలవర్ణ చిత్రాలు రాయమని ఆశీర్వదించారు. ఆ రెండు తైలవర్ణ చిత్రాలూ ఈనాటికీ వీరేశలింగంగారి హైస్కూల్‌లో భాష్యకార్లురావుగారి కళా నైపుణ్యానికి చిహ్నంగా దర్శనమిస్తాయి. ఆ రోజుల్లో శ్రీ పంతులుగారు తమ మిత్రులెందరినో తైలవర్ణ చిత్రాలు భాష్యకార్లురావు ద్వారా రాయించారు. అందులో పంతులుగారిమిత్రులు శ్రీ వి. దానయ్య (ఈ చిత్రం ఇప్పటికీ టౌను హాలులో వుంది.) ఈ యువ చిత్రకారుడికి తగిన ప్రోత్సాహం, శిక్షణ వుంటే ఎంతగానో రాణిస్తాడని, పెద్దలు తగుపిదరంగా ప్రోత్సహించాలని అన్నారు.

శ్రీ వీరాపురం రాజా ఒకసారి భాష్యకార్లురావు కళాభ్యాసాన్ని చూసిముగ్ధులయ్యారు. అయిన చిత్రకారుని కళా నైపుణ్యాన్ని ఎంతో మెచ్చుకొని, భాష్యకార్లురావుని బొంబాయి స్కూల్ ఆఫ్ ఆర్ట్సుకి వెళ్ళవలసిందిగా ప్రోత్సహించారు. అక్కడ తన కళా నైపుణ్యానికి భాష్యకార్లురావు మెరుగులు దిద్దుకొని, చిత్రలేఖనం అభ్యసించిన 5 సంవత్సరాలూ తన తరగతిలో మొదటి రాంకుగానే వుండేవాడు. ఆనాటికి బొంబాయి స్కూల్ ఆఫ్ ఆర్ట్సుకి చేరిన ఆంధ్ర విద్యార్థి అతనొక్కడే. విద్యార్థి దశలో కూడా చిత్రకళలో అద్భుత ప్రతిభా పాటవాలు చూపారు. దానికి కారణం గోపికిలు ప్రకాశంపంతులు గారిచ్చిన ప్రోత్సాహం నందుకున్నారు.

In the woods of god realisation

అన్న చిత్రం. అఖిల భారత చిత్రకళా ప్రదర్శనలో ఇండియన్ ఫైన్ ఆర్ట్సు కమిటీ వారిచే ఉత్తమ కళాఖండంగా ఎన్నికచేయబడింది. ఆ చిత్రాన్ని బొంబాయి స్కూల్ ఆఫ్ ఆర్ట్సు ప్రిన్సిపాల్ శ్రీ డబ్ల్యు. ఇ. గ్లాడ్‌స్టన్ సోల్మన్, లండన్ బ్రిటిష్ మ్యూజియం ప్రదర్శనలో ప్రదర్శించాయి. తన విద్యను పూర్తిచేసిన అనంతరం ఆంధ్ర ప్రభుత్వంగాని, దేశంలోని బొంబాయి ఆర్ట్సు స్కూలులోనే ఉపాధ్యాయ పదవిని యిస్తానన్నారు. కాని భాష్యకార్లురావు ఆంధ్రదేశంలో కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వడానికి తన కళానైపుణ్యాన్ని భావ్యప్రపంచానికి అందచేయడానికి అక్కడ ఉపాధ్యాయ పదవిని తిరస్కరించి ఆంధ్రదేశం రావడం జరిగింది. కాని తీసుకు వెళ్ళడం అవసరం వుంది.

పెట్టి బతికించే వృత్తిగా ఆరోజుల్లో చిత్రకళలేదు. అయినా వీరుగు వీరాభిమానం లేకుండా తన చిత్రకళకి అంకితమైపోయారు. ఈస్థితిలో బ్రహ్మర్షి శ్రీ రమణుని వెంకటరత్నంనాయుడు, శ్రీ ఎ. ఎన్. ఆర్. రామ్, కాటమాని, వడితీరు శ్రీ ఓ. వెంకటేశ్వర్లు ఆ కళా రసపిపాసి ఎంతగానో సహకరించి, సహాయాలు అందచేసి అతనిలో చిత్రకౌశల్యానికి అందరుండేలా నిలబెట్టారు.

శ్రీ భాష్యకార్లు తన విద్యార్థిదశలో వుంటూనే న్యూడీయ విసిన్‌చంద్రపాల్ శిష్యుడుగా తయారై, 1908 లో వందేమాతరం ఉద్యమంలోను, తరువాత గాంధీజీ ఏటుపు నందుకుని ఊపిరొయ్యమంలోనూపాల్గొన్నాడు వీరు ఆహర్నిసమాజకులు.

శ్రీ దాపెల్ల రామారావు ఆర్ట్సు స్కూలు స్థాపక సభ్యులలో శ్రీ భాష్యకార్లు ఒకరు.

గోదావరి, కృష్ణా నదుల పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనల్లో తన చిత్రకళా ఖండాలను ప్రదర్శించి చిత్ర కళాకారుల, సామాన్య ప్రజల ప్రశంసల నందుకున్నారు.

ఈ కళామూర్తి చిరవిరోజులు ఎంతో గర్వంగా గడిచాయి ఈ నాటికీ కళాకారుల వృత్తి వారి ప్రతిపత్తిలేనుపుకి అక్కర వచ్చే విధంగా లేకపోవడం విచారకరం. శ్రీ భాష్యకార్లురావు ప్రోత్సాహంచేదిగా గాని లేక పోవడం విచారకరం. శ్రీ భాష్యకార్లురావు కడసారి రోజులలోకూడా ఆంధ్ర ప్రభుత్వం ఈ కళామూర్తి పట్ల చూపవలసిన శ్రద్ధ ఇవ్వవలసిన గౌరవాన్ని యివ్వలేదు. దేశంలోని కళాకారులు, కళాపోషకులు ఈ మహోన్నత కళాజ్యోతిని ముందుకు తీసుకు వెళ్ళడం అవసరం వుంది.

సామాన్యుడి డైరీ

—యస్సార్

కంతవ్యంకాదు

ఇవ్వాళ ఓ వ్యాసం చదివాను. వద్యాయ గణాలూ గతించి, వాటి స్థానంలో 'ప్రీవర్స్', వర్స్‌లైర్ గ్రూపోలూ చేసుకున్నఫలితంగా అధునిక కవిత్వంలో అసాధకత్వం ప్రవేశించినని ఆ వ్యాసకర్త ఆక్రోశం, ఆవేదన వెలిబుచ్చాడు పాపం!

సమాజంలో ప్రవేశించిన అరాచకత్వాన్ని, దాని జీవనంలో అణువణువునా తాండవమాడే అరాచకత్వాన్ని గూర్చి చీమ కుట్టినంతైనా ఎట్టించుకోవికవులు కాని, రచయితలు కాని ఆధునిక కవిత్వం తాలూకు అరాచకత్వాన్ని" (వార్న చూపల్లో) గూర్చి ఆక్రోశించడం విడ్డూరం

నిన్నటి దాకా రోడ్డిగా, ప్లేరా పబ్బీసుగా తిరిగిన వ్యక్తి ఇవ్వాళ పార్లమెంటు సభ్యుడవుతున్నాడు. నిన్నా, మొన్నా ప్రైవేస్టు గిరి చేసిన గుమాస్తా ఇవ్వాళ ఏ రిమువ శాలూకు డైరెక్టర్లో నెక్రెటరీయో అవుతున్నాడు. సరిగ్గా సంకటం చేయను చేతకాని వ్యక్తులు కొనసన సభ్యులవుతున్నారు. దాని సంస్కృతికి ప్రతీక లైన కళాకారులు, మేధావులు ఏమంత్రి గారి గడప దగ్గరో వడిగాపులు కాస్తున్నారు. ఈఅట్టర వ్యాపారసమాజంలో ఓడలు బండ్లుగా బండ్లు ఓడలుగామారి పోతున్నాయి రోజూ.

ఇదీ ఈనాటి అసాధక స్థితి. ఈ విషయాల గూర్చి ఎట్టింపుకోనివాళ్ళు ఎక్కడో కవిత్వంలో ఎవరో గిల్లంతయ జరిగిందని గగ్గోలు పెట్టడం క్షంతవ్యంకాదు.

వన్ వే ట్రాఫిక్

మధ్యాహ్నం ఒక చిన్న తెలివితక్కువ పని చేశాను. మిత్రుడు దా...వచ్చి కాసేపు కాలక్షేపం కబుర్లు చెప్పాడు. అతను చెప్పే కబుర్లేవో మౌనంగా వినక అతనికి అవీ ఇవీ బోధించడానికి, నేర్పడానికి ప్రయత్నించాను. అతను మా ఇంట్రం ఎంతసేపని ఓర్చుకుంటాడు? కాసేపు తాలి, దులపసాగాడు. దులిపి, దులిపి ఆఖరున ఇలా ముక్తాయించాడు.

"అయినా నిన్నని లాభమే ముంది? ఎంతసేపూ ఎదుటి వాడికి నేర్పాలనే దుగ్ధ తప్ప వేరే దుర్గాలేదు ఎవ్వరికీ. వీధి బళ్ళో పంతుల్లు దిగ్గరనుంచి విమానంలో ప్రయాణం చేసే నాయకుల దాకా అందరూ ప్రజలకు నేర్పుదామనుకునే వాళ్ళే తప్ప ప్రజల దగ్గర నుంచి కూడా అంతో ఇంతో నేర్చుకుందామన్న జిజ్ఞాస ఒక్కళ్ళకైనా వుందా?"

మిత్రుడు చెప్పింది నిజమే ననిపిస్తోంది. ఈ విషయం గూర్చి ఇంతకు ముందుపు నేనెప్పుడూ ఆలోచించలేదు.

ఏది ఏమైనా ఈ వన్వే ట్రాఫిక్ వింక ఇంద్ చేయాలి.

స్పాక్ ఏ బ్యాలెన్స్

ఇవ్వాళ కొలు ఏమీ రోజక ఓ జర్న లిస్టు మిత్రుని ఇంటికెళ్ళాను. వెళ్ళి కుర్చీలో కూర్చున్నాను. అతను ఇంట్లో ఉన్నాడు కాబట్టి రిక్కు లోచక అటూ ఇటూ చూస్తోంటే టేబుల్‌మీద డైరీ కనబడింది. నా కుతంస్కారానికి ఒక ప్రక్క సిగ్గు మరు తూనే డైరీ పుటలు తిరగేశాను. అందులో రహస్యాలేమిలేవు.

దానినోచే ప్రతిదానయ్యతో చెప్పుకునని భావాలు, అభిప్రాయాలు, అనుభూతులు, అనుభవాలు చాలామంది వుంటాయి. ఈ జర్న లిస్టు మిత్రునికి అలాంటి వర్సనల్ లైఫ్ ఏమీ ఉన్నట్టులేదు. ఉంటే డైరీ అలా వట్టిగా టేబుల్‌మీద పారేసుకోరు. వాస్తవానికి వర్సనల్ లైఫ్ లేకపోవడం ఎంత దారుణమో, వర్సనల్ లైఫ్ లేక పోవడం కూడా అంతే ఘోరం. వర్సనల్ లైఫ్ లోపిస్తే మనుషులు మరీ స్వీయాత్మక ధోరణికి అలవాటు పడే ప్రమాద ముంటుందుంటూ. సోషైల్ సైన్సెస్ బిట్వీన్ వర్సనల్ అండ్ పబ్లిక్ లైఫ్:

స్వీకారం

ఘృణి

(గేయ సంపుట)
సంకలనం: కె. యస్. వి. నరసింహం.
డెమ్మీ 35 పేజీలు - 75 పైసలు.
ప్రత్యూష సాహితి.
124, జి. యస్. మార్గస్ట్రీట్. తిరుపతి.

* * *

రాఖీలు

(కవితా సంకలనం)
బోయి భీమన్న
వెల: 15 రూపాయలు,
బి. సి. 85, ఇరాం మంజిల్ కాలనీ,
హైదరాబాదు-4.

* * *

మృగయా వినోదం

(వేటపై వ్యాసాలు)
డా॥ పి. సీతారామారావు
140 పేజీలు: వెల: 2 రూపాయలు
ప్రతులకు: రచయిత పేర

ముచ్చెర్లపల్లి పాలెం, నెల్లూరుజిల్లాకు రాయాలి.

* * *

విషవలయం

లేళ్ళపల్లి
50 పేజీలు: రు. 1-50

* * *

తెరచిరాజు

గజేంద్రపాత్రో
64 పేజీలు: రు. 1-50
పై రెండు నాటికలకు:
అరుణా పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్డు: విజయవాడ-2.

* * *

రచనా శకలాలు గోర్కి భావాలు

శ్రీమతి వి. ప్రభావతి

సామాజిక, ధార్మిక అనుభూతుల్ని సామెతలు, అమేరూ సమగ్రంగా చిత్రిస్తాయి.

* * *

ప్రపంచానికి యొక్క సామూహిక సృజనాత్మక రచనలు వెన్నెముకలాంటివి. అన్ని దేశాల మహా కవుల ఉత్తమ రచనలూ, అనాదినుంచీ రాజకీయ సూత్రీకరణలకు, ప్రపన్న వాక్కి తాలపు, దూపాలయ మాలంగా వుంటున్నాయి.

గ్రంథ సమీక్ష

కందుకూరి వీరేశలింగం డైరీలు, లేఖలు

సంకలన కర్త:
అక్కిరాజు రమాపతిరావు
(పంజు శ్రీ)
154 పేజీలు: వెల మూడురూపాయలు
మాత్రం
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్డు, విజయవాడ.

* * *

ఎవరి అంతరంగాన్నైనావిష్కరించగా, సమగ్రంగా అర్థంచేసుకోవాలంటే, ఆయన ఆత్మకథను చదివితే సరిపోవచ్చు. అందుకు ఆ వ్యక్తి, ఆన్నిహిత మిత్రులకు రాసిన లేఖలుచదివితేసంపూర్ణంగా అంతరంగం ఆవిష్కరించబడుతుంది. అయిన అంతరాంతరాల్లో అనునిత్యం మెదిలే భావ సంఘర్షణను, ఆలోచనలను తెలుసుకోవడానికి ఆయన రాసిన డైరీలు (లభ్యమైతే) చదివితేగాని ఆ వ్యక్తిత్వ సాధనం మరొకటి ఉండదేమో! నవ్యాంధ్ర నిర్మాత, ఆధునికాంధ్ర యుగ ప్రవర్తకుడు, ఆంధ్ర సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి నైతాకులు అయిన వీరేశలింగం పంతులుగారి డైరీలను, లేఖలను ప్రకటించవలసిందిగా శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీలోకమే కాక, ఆంధ్రదేశం యావత్తూ ఋణపడి వుంటుంది.

ఈ డైరీలు, లేఖల సేకరణలో తనకెంతో సహాయ సహకారాలందించిన శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి, ప్రచురణకర్తలైన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి ఆంధ్ర సాహితీలోకమే కాక, ఆంధ్రదేశం యావత్తూ ఋణపడి వుంటుంది.

1890-1915 సంవత్సరాల మధ్య వంతులు గారి డైరీలు. పూండ్ల రామకృష్ణయ్య, రాయసం వేంకట శివుడు, కాళ్ళకూరి నరసింహం దేశికాజు పెదవెయ్య, పండూరి వేంకటరత్నం, మోవ్వల రామచంద్రరావు, వంగూరి సుబ్బారావు, పాలవర్తి నరసింహం, రెడ్డిగారగడ దాసయ్య ప్రభృతులకు వంతులు గారు రాసినలేఖలు. కొన్ని హొటోలు, కొన్ని లేఖల ఫోటోస్టాట్‌లూ యీ సంకలనంలో పొందుపరచబడ్డాయి.

మహాకవి గురజాడ డైరీలను, లేఖలను ప్రచురించి, తెలుగు సాహిత్యానికి కృతజ్ఞతలను చూరగొన్న విశాలాంధ్ర ప్రచురణాలయం, యీ గ్రంథ ప్రచురణకు పూనుకోవడం దాని ఉన్నత సత్సంప్రదాయాలకు అనుగుణంగా ఉందనడంలో సందేహంలేదు.

ఘృణి

గేయ సంకలనకర్త:
కె. యస్. వి నరసింహం
డెమ్మీ: 35 పేజీలు: 0-75 పైసలు
ప్రత్యూష సాహితి
124, జి. యస్. మార్గ స్ట్రీట్,
తిరుపతి.

* * *

ఈ చిన్న గేయసంపుటిలో కె. వి. రెడ్డి, టి. రామారావు, యస్వీ, వి. యస్. రామారావు, కొంకాతావు, కె. యస్. వి. నరసింహం, సంత్యక్ష్మి (సత్యలక్ష్మి గారు), 'నాపూరి', నాయని కృష్ణమూర్తి, ప్రభాంత, లింగంశెట్టి వేణుగోపాల్‌గారల రచనగేయాలున్నాయి.

వాడిదనం, వేడిదనం, నూటిదనం, పొరగ్యం, ప్లుప్తత, శయ్యా, నడక, లయం, పరిణామం, ప్రగతిలేం అన్నింటికన్న ముఖ్యంగా కవిత్వం కోసం వెదికితే (ఈ మధ్య వస్తున్న అనేక కవితా సంపుటాలలో వలెనే) ఈ గేయాలలోనూ కనిపించక పోవచ్చు.

సంత్యక్ష్మి (సత్యలక్ష్మి గారు) 'నామతం కితాబు'లో అన్నట్టు గతాన్ని విస్మరించాడనీ, వర్తమానసమాజంలో "రీవ్యల్యింగ్ వేదెడ్" అనీ, భవిష్యత్తు విషయంలో 'రివోల్టు' ఒక్కటే మార్గమనీ చెప్పే ప్రయత్నం జరిగింది. ఉన్న సామాజిక వడిదిడుదుల్లో అసంతృప్తి, సోపలికం రావాలన్న తపన యీ గేయాల్లో కనిపిస్తాయి. వేడుకోవున్న వెలుగు, మంద వేడిమాత్రం కవితలో అంతగా కనిపించపు ప్రింటింగు బాగుంది.

— ఉమారాజ్ ప్రేంచంద్

ప్రకాశకులు వంద్రగుప్త
వేల రు. 2-50
అనువాదం వి. రామరాజు
సాహిత్యం ఆకాడమీ, న్యూఢిల్లీ.

హిందీ సాహిత్య ప్రపంచంలో ధృవతారా ప్రేంచంద్. పంపు సంస్కరణతో వారం భించి, రాజకీయ, ఆర్థిక సమస్యల లోతు పాతులను గ్రహించి - చివరి రోజులలో నరసింహం. నెదునూరి గంగాధరం, ఆదుసు నేను దోల్చివిక్కిమ అని ప్రకటించుకున్న మిల్లి శ్రీనివాసరావు ప్రభృతులకు ఆదర్శుడయ్యాడు. చిత్తశుద్ధితో కూడిన కృతజ్ఞతలను గ్రంథారంభంలో 'ప్రవేశిక'లో సంకలనకర్త వెలిబుచ్చారు. వీరేశలింగంగారి జీవిత చరిత్రను, సాహిత్య కృషిని కూడ సంకలన కర్త సంగ్రహంగానే అయినా సమగ్రంగా పేర్కొన్నారు.

1890-1915 సంవత్సరాల మధ్య వంతులు గారి డైరీలు. పూండ్ల రామకృష్ణయ్య, రాయసం వేంకట శివుడు, కాళ్ళకూరి నరసింహం దేశికాజు పెదవెయ్య, పండూరి వేంకటరత్నం, మోవ్వల రామచంద్రరావు, వంగూరి సుబ్బారావు, పాలవర్తి నరసింహం, రెడ్డిగారగడ దాసయ్య ప్రభృతులకు వంతులు గారు రాసినలేఖలు. కొన్ని హొటోలు, కొన్ని లేఖల ఫోటోస్టాట్‌లూ యీ సంకలనంలో పొందుపరచబడ్డాయి.

హిందీ, ఉర్దూలలో రెంటిలో సమంగా రచనలు సాగినవిని సవ్యసా చి. మొదట్లో వీరరికం దాని దాలాఅనుభవించినా, చివర చివరకు రచనల ద్వారా జీవిక కొనసాగించగల స్థాయి నేర్పరచుకున్న ప్రతిభావిశాలి. ఘాగూర్, శరత్, టాగూలు ఉభయులూ కలిసి బెంగాలీ సాహిత్యానికి చేసిన సేవను ఒక్కచేతితో హిందీ సాహిత్యానికి చేసిన మహా పీయుడు.

1880 లో జన్మించి, చిన్ననాటనే రచనా వ్యాసంగం ప్రారంభించి, 1918 లో మరణించేవరకు నిరంతరాయంగా రచనలు సాగించిన మహా రచయిత.

అట్టి ప్రేమ్‌చంద్ జీవితాన్ని 89 పేజీల్లో హిందీలో ప్రకాశ్ వంద్ర గుప్తా రచించగా తెలుగులో వి రామారాజగారుఅను వదించారు. రచన సాపీగా, ప్రవాహ పద్ధతిగా ఉన్నదని చేపే చెప్పనక్కరలేదు.

తెలుస్తుంది అని మామూలుగా వాడవలసిన ప్రతి సందర్భంలోనూ తెలుస్తది అని రచయిత అనివవడించడంలో. మొదటి ప్రయోగం సరికాదనే అభిప్రాయం ఉన్నదా? అనేది ఒక ప్రశ్న.

—బలరామమూర్తి

తెలుగులో

కొత్త సోవియట్ పుస్తకాలు

		పేజీలు	రు. పై.
1.	చిన్నారి చిరుతలు —ఎ. లప్టేవ్	24	0-70
2.	మొనలి కాడెనివ మార్కుడు —కె. చుకవస్కీ	24	0-50
3.	కొమ్ముల గొర్రెపిల్ల —ఎస్. హెచ్. —బెహన్‌లేవ్	24	0-80
4.	హనీకేక్స్ పెడతామా తాయం పెడతామా —కాత్యానామ్రైనా	24	1-00
5.	నిత్య జీవితంలో రాజకీయ శాస్త్రం భాగం 2 —వై. పెరల్‌మెన్	294	3-70
6.	అమ్మ —మాక్సింగోర్కీ	391	3-00
7.	నీలం నోట్‌బుక్ —ఇ. కజకేవిచ్	188	2-50
8	సామ్రాజ్యవాదము-సోషలిజంలో చీలిక —లెనిన్	24	0-30
9.	కమ్యూనిస్టు ప్రణాళిక —కార్ల్‌మార్క్స్ & ఫ్రెడరిక్ ఏంగిల్స్	94	0-30
10.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగొను —ఎ. వి. టాల్‌స్టాయి	24	0-60
11.	అతివాద బాల్య చాపల్యము పెటీబూర్జువా మనస్తత్వము—వి. ఐ. లెనిన్	30	0-60
12.	వేర్వేరు చక్రాలు —వి. సుకయేవ్	24	0-50

★

పోస్టేజి అదనం

ప్రతులకు:

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు :: విజయవాడ-2
విశాలాంధ్రబుక్ హౌస్
సుల్తాన్‌బజార్ :: హైదరాబాద్

ADMARK

సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ 24 వ మహాసభ

పార్టీ కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నెవ్ నివేదిక

(గతవారం తరువాయి)

పైన చెప్పిన దానివిబట్టి గత అయిదేళ్లలో మనపార్టీ, మన ప్రభుత్వమూ అంతర్జాతీయ విధాన రంగంలో చాల ఎక్కువగా, చాల దృఢంగా పనిచేసిందని గ్రహింపవగలం.

అయితే, అంతర్జాతీయ రంగంలో అన్ని మనమీద మన మిత్రుల మీదనే ఆధారపడి వుండవు మనం పెట్టుకున్నలక్ష్యాలపేపు,మనం అనుకొన్నంత వేగంగా అన్ని రంగాలలోనూ పురోగమించలేదు. ఎన్నో ప్రధాన కార్యాలు యింకా పూర్తిచేయవలసే వుంది. వాని ప్రాముఖ్యం తర్వాత తర్వాతగని తెలిసిరాదు. కాని మొత్తంమీద బేరీజు స్పష్టంగానే తెలుస్తుంది. ఈ అయిదేళ్లలో గొప్ప ఫలితాలు సాధించాం. అంతర్జాతీయంగా మన దేశం యొక్క స్థానం బలపడింది. దాని ప్రభావం పెరిగింది. సోవియట్ ప్రజల శాంతియుత క్రియా కలాపాలకు గట్టి రక్షణ లభించింది.

ఆర్థిక రంగంలో ఎంతవర్ష ప్రణాళిక ప్రధాన ఫలితం గురించి చెప్తూ, "దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణ బాగా ఎక్కువయింది. దాని అభివృద్ధి త్వరితం అయింది. గుణాత్మకమైనసూచికలుమెరుగుఅయాయి. మొత్తం మీద ఎవిధమిన పంచవర్ష ప్రణాళిక అంతక్రితం దానికన్నా చాల ఎక్కువ ఫలితాల నిచ్చిందని ఆయన ఉద్ఘాటించారు. యుద్ధ పూర్వపు పంచవర్ష ప్రణాళికలన్నీ కలిసి నప్పటికన్న ఒక్క 1970 లోనే పారిశ్రామిక ఉత్పత్తి అధికంగా జరిగింది.

1970 లో 186 మిలియన్ల టన్నులకు మించి ధాన్యం, 6.9మి లియన్ల టన్నుల ముడిపత్తి, సోవియట్ యూనియన్‌లో లభించాయని లియొనిద్ బ్రెజ్నేవ్ అన్నారు. "మనం ఇంతవరకు ఎప్పుడూ అంత హేచ్చు వంట వండించలేదు."

గడచిన అయిదేళ్లలో దేశ జనాభా తలవరి వాస్తవాదాయం 33 శాతం పెరిగింది. ఆరక్రితం వంచవర్ష ప్రణాళిక కాలంలో పెరుగుదల 19 శాతం మాత్రమే నన్నాదు బ్రెజ్నేవ్. దేశంలో వచ్చిన సామాజిక పరివర్తనలు గురించి చెపుతూ, ఈ అయిదేళ్లలో కార్మికులు, ఆఫీసు ఉద్యోగుల పనుజీతాలు వేతనాలు 26 శాతం, సమిష్టి రైతుల ఆదాయాలు 42 శాతం పెరిగేయి.

గత 5 సంవత్సరాల కాలంలో గృహ వసతి సమస్యల్ని పరిష్కరించడానికిగానూ సోవియట్ యూనియన్ దాదాపుగా 60 వేల మిలియన్ రూబుళ్ళను ఖర్చుపెట్టింది. ఆదే కాలంలో గృహనిర్మాణానికి 500 మిలియన్ ఘనపుమీటర్ల స్థలాన్ని ఉపయోగించబడింది అంటే, దీని అర్థం, 10 లక్షల జనాభా కలిగి వున్న 50 పెద్ద నగరాలను నిర్మించడంతో సమానం.

సోవియట్ యూనియన్ ఆర్థిక వ్యవస్థలోని ప్రస్తుత దశయొక్క అతి ముఖ్యమైన లక్షణం దాని విస్తృతి పరిమాణమే. అద్వితీయమైన ఆర్థికశక్తి నిర్మితమయింది. దాదాపుగా 2 వేల మిలియన్ రూబుళ్ల విలువవేసే సామాజిక ఉత్పత్తిని సోవియట్ ఆర్థిక వ్యవస్థ ప్రతిరోజూ తయారుచేస్తుంది. ఇది 30 వ దశకం చివరిభాగం ఉత్పత్తులకన్నా 10 రెట్లు ఎక్కువ.

మూడవ పంచవర్ష ప్రణాళికయొక్క ప్రధాన లక్ష్యం, సోషలిస్టు ఉత్పత్తి అభివృద్ధి యొక్క ఉన్నతవేగాలూ, సామర్థ్యంలో పెరుగుదల, శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధి, శ్రామిక ఉత్పాదకశక్తియొక్క శీఘ్రతర అభివృద్ధులు ప్రాతిపదికపై ప్రజల సాంస్కృతిక, జీవన ప్రమాణాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించడమే.

మూడవ పంచవర్ష ప్రణాళికలో, కార్మిక ప్రజా నగదు ఆదాయాలు మరింత పెరుగగలవని అందరూ ఆశించారు. ఈ ఆశలు, కార్యాలయ నిబ్బందియొక్క నెలసరి కనీస వేతనాలు, జీతాలు 70 రూబుళ్ళకు పెరుగుతాయి. పరిశ్రమ, రవాణా, ఇంకా ఇతర పాదార్థిక ఉత్పత్తిరంగాల్లోని మధ్యతరగతి ప్రజలమూల వేతనాలు, జీతాలు పెరుగుతాయి. స్కూలు టీచర్లు, డాక్టర్లు, ఇతర వైద్యనిబ్బంది, ఇతర వృత్తుల్లోవున్న అనేకమంది జీతాలుదాగా పెరగగలవనిభావించబడుతోంది, అనేక ప్రాంతాల్లోవున్న వివిధ రంగాలకు చేతనాలు, జీతాలుప్రవేశపెట్టడమో లేక పెంచడమో జరుగుతుంది,

కార్మికులకు చెల్లించే ఆదాయాలలోపెరుగుదలతో బాటు, సామాజిక వినియోగ నిధులు కూడా గణనీయంగా పెరగగలవు, 1975 నాటికి ఈ నిధులమొత్తం 90వేల మిలియన్ రూబుళ్ళకు చేరుకోగలవు. వైద్యపరీక్షలున్ని మరింతమెరుగు పర్చడానికి, విద్యారంగాన్ని మరింత అభివృద్ధిచేయడానికి, పిల్లల పెంపకానికి ఈ మొత్తాలు ఉపయోగింపబడతాయి.

ఈ నిధుల్ని యింకా యిక్రింది విధంగా కూడా ఖర్చుపెట్టాలని నిర్ణయింపబడింది:

ఒక్కొక్క కుటుంబ సభ్యుని ఆదాయం కనీసం నెల వేతనానికి మించని పక్షంలో, వారి పిల్లలకు నగదు ఆలవెన్సులు ఇవ్వడానికి: అస్వస్థతగావున్న పిల్లలకు నవరి ధర్యలు చేయడానికిగాను, జీతంమీద యిచ్చే సెలవు దినాలు పెంచడానికి: వృద్ధావ్యపు పింఛనుల కనిష్ఠ పరిమితిని పెంచడానికి: అంగవైకల్యం పొందినవారికి, ఆశక్తులకు పింఛను అవకాశాలను పెంచడానికి: మాధ్యమిక విద్యా సంస్థల్లో స్కాలర్‌షిప్‌లను పెంచడానికి.జీవనప్రమాణాలను పెంచడానికి నిర్ణయించిన చర్యలను అమలుపర్చడానికి, ప్రస్తుతపంచవర్ష ప్రణాళికలోనికిలాగించండి 22 వేలమిలియన్ రూబుళ్ళు కేటాయించడం జరిగాయి. గతపంచవర్షప్రణాళికలో కేటాయించిన మొత్తం 10 వేల మిలియన్ రూబుళ్ళు మాత్రమే.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు 129 వేల మిలియన్ రూబుళ్ళను గాని, లేదా గత రెండు పంచవర్ష ప్రణాళికల్లో ఈ అంశానికి ఖర్చుపెట్టిన మొత్తంగాని ఖర్చు పెట్టడం జరుగుతుందని బ్రెజ్నెవ్ తెలియజేశారు.

1973–75 సంవత్సరాల్లో, ఆమ పరిశ్రమకు గత పంచవర్ష ప్రణాళికలో ఖర్చుపెట్టిన మొత్తానికి రెట్టింపు కేటాయింపబడింది అని లియొనిద్ బ్రెజ్నెవ్ మహాసభలో పేర్కొన్నారు. జౌళి వస్త్రాలు; దుస్తులు, పాదరక్షలు, అల్లిక వస్తువుల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని కూడా నిర్ణయింపబడింది.

దీర్ఘకాలం మన్నే వెలిజిన్ పెట్లు, రిఫ్రిజిరేటర్లు, రేడియోలు, వాషింగ్ మెషిన్ల విషయంలో, ప్రజల ఆవసరాలను పూర్తిగా సంతృప్తి పర్చడానికి ఎక్కువ అవకాశం వుంది. కార్ల ఆమ్మకం బాగా పెరుగుతుంది. 1975 లో వీటి ఉత్పత్తి 1970 లో ఉత్పత్తి కన్నా నాలుగు రెట్లు పెరుగుతుంది.

పరిశ్రమలోని అన్ని రంగాల్లో వినిమయ వస్తువుల ఉత్పత్తిని పెంచే విస్తృత కార్యక్రమాన్ని వెంటనే రూపొందించవలసిన అవసరాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ గుర్తిస్తోంది. ప్రభుత్వం చిల్లర ధరలను స్థిరంగా వుంచి, మార్కెట్లో వినిమయ వస్తువుల్ని సాధ్యమైనంత ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. అర్థికంగా మంచి అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు కొన్ని వాడకం వస్తువుల ధరలు తగ్గుతాయి.

సోషలిస్టుఆర్థికవ్యవస్థయొక్కలాభాలను, శాస్త్రీయ, సాంకేతిక విజయాలలో మేళవించడం, ఉత్పత్తిలో విజ్ఞానశాస్త్రాన్ని మేళవించే మన సోషలిస్టుసిద్ధాంతాన్ని మరింత విస్తృతం చేయడం, మనం ఎదుర్కొనే ఈ లక్ష్యం చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగివుంది. శాస్త్రీయ, సాంకేతికాభివృద్ధిని మరింత విస్తృతం చేయడానికిగాను పాధ్యమైనంత శ్రద్ధ కనబరచాలి.

భారీ పరిశ్రమల్లో ప్రస్తుతమున్న అభివృద్ధి రేట్లను అదేవిధంగా కొనసాగే అవశ్యకతను బ్రెజ్నేవ్ వివరిస్తూ, అలా కొనసాగించని పక్షంలో మన రక్షణశక్తి సంపత్తుల్ని అవసరమైన స్థాయికి తీసుకురాలేము. గత 5 సంవత్సరాల్లో, దీనికిగాను ఎంతో కృషిచేయడం జరిగిందన్నాడు. సోవియట్ సైన్యానికి ప్రస్తుతం అన్నిరకాల అత్యంత అధునాతన ఆయుధాలు వున్నాయి. రక్షణ పరిశ్రమని మరింత అభివృద్ధి చేసేవిషయం మరింత నిర్దిష్ట కార్యక్రమాలు చేపట్టేవిషయం ఎక్కువగా అంతర్జాతీయపరిస్థితిపై ఆధారపడి వుంటుంది.

ప్రకృతి రక్షణ. ప్రకృతి వనరులను హేతుబద్ధంగా ఉపయోగించడానికిగల సమిష్టి అంతర్జాతీయ పథకాల్లో పాల్గొనడానికి సోవియట్ యూనియన్ సంసిద్ధంగావుంది. శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధి మూలంగా గాలి, నీరు కలుషితం కాకుండా, భూమి నిస్సారం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మానవ పారిశ్రామిక సంస్థల్ని రూపకల్పన చేస్తున్న వ్యక్తులూ, నిర్మిస్తున్నవారూ ప్రకృతి రక్షణ సమస్యపట్ల నిరంతరం దృష్టిలో వుంచుకోవాలి.

ఆర్థిక మేనేజిమెంటు ఎర్రతతిని అభివృద్ధి చేయడం, కమ్యూనిస్టుపార్టీ ఆర్థిక విధానంలోని ప్రధాన సమస్యల్లో ఒకటి. మేనేజిమెంటు సమస్యకు ప్రస్తుతం ప్రత్యేక ఆవశ్యకత ఏర్పడింది. కారణం మన ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు అంతకంతకూ ఎక్కువవుతున్నందువల్ల మంచి మేనేజిమెంటుయొక్క అవసరం విస్తృతమవుతుంది కాబట్టి, మేనేజిమెంటు పద్ధతి అభివృద్ధిచెందడానికిగల అవకాశాలు, ఈ మధ్యకాలంలో మరింత పెరిగాయి. దీనికి కారణం, కేంద్రకు ఉన్నతస్థాయి విజ్ఞానం, వృత్తి శిక్షణ లభించడం. మేనేజింగు విజ్ఞానం, ఎలక్ట్రానిక్ కంప్యూటర్ పద్ధతులు మరింత అభివృద్ధి చేయడమే.

జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క మేనేజిమెంటు పద్ధతుల్ని, మెరుగుపర్చడంలో అనుకూల ఆర్థిక పరిస్థితులు ఏర్పడేటట్లు చేయడానికి తగిన కృషి జరగాలి. ఇని ఒకటి పారిశ్రామిక సంస్థలకు సాధ్యమైనంత ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహం ఇస్తాయి. శ్రామిక వనరుల్ని, మూల ధనం పెట్టుబడుల్ని హేతుబద్ధంగా ఉపయోగపడ్డేట్లు చేస్తాయి. రెండు, శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధి మరింత శీఘ్రతరం అయ్యేటట్లు చేస్తాయి. మూడు, ఉత్పత్తులు మంచి నాణ్యంగా వుండేట్లు నిరంతరం కృషి చేయడానికి దోహదం చేస్తాయి.

ఉత్పత్తి మేనేజిమెంటు ఎప్పుడూ లేనంత ఎక్కువ స్థాయిలో కార్మికుల్ని తీసుకువడం పార్టీ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. మనం ఇప్పుడు సాధించవలసింది లెనిన్ చెప్పినట్లు, ప్రతి శ్రామిక వ్యక్తి ప్రతి రాజకీయ చైతన్యంగల వ్యక్తి, తాను ఒక్క తనఫ్యాక్టరీకి మాత్రమే యజమానే కాకుండా, దేశానికి ప్రతినిధిని కూడా భావించాలి.

గత పంచవర్ష ప్రణాళికలో సోవియట్ యూనియన్‌లో కార్మికుల సంఖ్య దాదాపుగా 8 మిలియన్లు పెరిగింది. మొత్తం దేశంలో ఉద్యోగులుగావున్న జనాభాలో వీరు 55శాతం వున్నారు. కార్మికవర్గం యొక్క విప్లవ భావాలు, క్రమశిక్షణ, వ్యక్తిత మొదలైనవి సోషలిస్టు సామాజిక సంబంధాల వ్యవస్థలో దీని అగ్రస్థానాన్ని నిర్ణయిస్తాయి.

కార్మికవర్గాన్ని, రైతులని, మేధావివర్గాన్ని సమైక్యపర్చడం, మన సమాజంలో జరిగే అతి పెద్ద మార్పుల్లో ఒకటి. ఈ పరిణామ క్రమం ప్రస్తుతం మరింత వేగాన్ని పుంజుకుంది. ఇది, ఇటీవల సిద్ధాంత రాజకీయ కార్యక్రమాలు మన సోవియట్ ప్రజలయొక్క నైతిక రాజకీయ మనస్థితిని రూపొందిస్తున్నాయి.

గత అయిదేళ్లలో 60 నూతన ఉన్నత విద్యాసంస్థలు ఏర్పరచబడ్డాయి. వాటిలో తొమ్మిది విశ్వవిద్యాలయాలు ఈ నాడు ప్రతి స్వతంత్ర రిపబ్లిక్కుకూ స్వంత విశ్వవిద్యాలయం వుంది. ఈ 5 ఏళ్లలో ప్రత్యేక విషయంలో ఉన్నత విద్యాయో, సెకండరీ ఓత్యాయో పొందిన 7 మిలియన్ల మంది స్పెషలిస్టులు శిక్షణ పొందేరు.

గత అయిదేళ్లలో దేశంలో విజ్ఞాన శాస్త్ర వేత్తల సంఖ్య 40 శాతం పెరిగింది. ఈ వేళ వారి సంఖ్య 9,3000. పురోస్, దూరప్రాచ్యం, ఉత్తరకజకేషియాలో కొత్త శాస్త్రీయ కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి. "అనేక ముఖ్యమైన రంగాలలో మన శాస్త్రవేత్తలు ప్రపంచంలో ప్రముఖ స్థానం సంపాదించేరని మనం సంతృప్తితో చెప్పగలం".

సోవియట్ ప్రజల దృక్పథాన్ని, నైతిక విశ్వాసాల్ని, మానసిక సంస్కృతిని రూపొందించడంలో సాహిత్యమూ, కళలూ అధిక ప్రాతవిర్వహిస్తున్నాయి. "ప్రజల పక్షం తీసుకోవాలన్న లెనిన్ సూత్రానికి అనుగుణంగా ప్రజల కమ్యూనిస్టు నిర్మాణ మహాదశయంలో పాల్గొనమన్లు సృజనాత్మక రూపాలన్నింటి పరిణామాన్ని నిర్వహించడం మన బాధ్యతగా భావిస్తున్నాం."

మనదేశంలో వార్తాపత్రికల దినసరి సర్క్యులేషను రమారమి 140 మిలియన్ల ప్రతులు. మేగజైన్ల సర్క్యులేషను 150 మిలియన్లు. గ్రామీణ ప్రాంతాలలో వార్తా పత్రికలకూ, మేగజైన్లకూ చందాదార్లు బాగా పెరిగేరు

"ప్రపంచంలోని ఏ దేశంలోకన్న సోవియట్‌లో ప్రజలు అత్యధిక సంఖ్యలో పుస్తకాలు చదువుతారనుకోవటం నరియైనదే" మొత్తం 8.5 వేల మిలియన్ల ప్రతులలో పుస్తకాలు 23 వ పార్టీ మహాసభ అనంతరకాలంలో ముద్రింప బడినాయి. వాని లో సామాజిక రాజకీయ విషయాలపై వచ్చిన పుస్తకాలప్రతులు 1000 మిలియన్లు. 1961, 1970 రెండు పంచవర్షాలలో లెనిన్ రచనలు, లెనిన్ గురించి, లెనినిజం గురించి రచనలు మొత్తం 76 మిలియన్లకన్న ఎక్కువే ప్రతులు ముద్రింప బడినాయి.

నేడు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సంఖ్య 14,455,321 దేశంలోని పయోజనులలో తొమ్మిది శాతం మంది కమ్యూనిస్టులు. పార్టీ సభ్యులలో 40.1 శాతం కార్మికులు, 15.1 శాతం సమిష్టి రైతులు, 44 శాతం ఆఫీసు ఉద్యోగులూను.

23 వ మహాసభ అనంతరం 3 మిలియన్ల మందిని పార్టీలోకి తీసుకొన్నారు. వారిలో సగం మందికి పైగా, ఇంచుమించు 16,00,000 మంది కార్మికులు.

"ఇన్ని ఏళ్లుగా మన పార్టీ, దాని కేంద్ర కమిటీ, పార్టీలోవల ప్రజాతంత్రాన్ని యింకా హేచ్చు చేయడానికి, పార్టీ జీవితంలో నిష్పల కార్యక్రమాలు హెచ్చు చేయడానికి, పార్టీ సంస్థ లన్నింటియొక్క ముఖ్య బాధ్యత విశ్లేల కార్యక్రమాలు హెచ్చు చేయడానికి అవిరళంగా కృషి చేస్తూ ంది. ట్రెజ్నేవ్, పాత్ర నాయక సంస్థలో ఎన్నిక కావడం, బాధ్యత వహించడం నిరంతరాయంగా అమలు జరపబడుతూంది. సమిష్టి నాయకత్వం, సమిష్టి కృషి భావం స్థిరపడింది.

యూనియన్ రిపబ్లిక్కుల కమ్యూనిస్టు పార్టీల సభలు, సమావేశాలు మహాసభలూ "కేంద్రకమిటీయొక్క దేశీదేశాంగ విధానాలను అన్నిపార్టీ సంస్థలూ మనస్ఫూర్తిగా అంగీకరించి, బలపరుస్తున్నట్లు" చూపాయి.

"మన లెనినిస్టుపార్టీ సభ్యులలోని అఖండైక్యత, సమైక్యతాభావం మరో మారు రుజువయ్యాయి

"పార్టీనభ్యర్థనలకార్డులను మార్చేసమస్య మనపార్టీముందువుంది. క్రితంమారు యీ వ్యత్యాసాలు మార్చి అన్నుడే పరిహరేత్కు అయింది. అవియిచ్చినప్రమాణ నిర్దేశించినకాల వ్యవధి దాటిపోయింది వానినిమార్చుచేయడం పార్టీ యింకా బలపడేటట్లు, కమ్యూనిస్టుల కార్యవిధానాలు. క్రమశిక్షణ ఎక్కువ అభ్యేయట్లు చూడాలి" అన్నాడు చాలామంది కమ్యూనిస్టులు పార్టీ కార్డుమీద లెనిన్ చిత్రం వుండాలని కోరుతున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలు నాలుగేళ్ళకోమారుగాక, అయిదేళ్ళకో మారుజరగాలని చాలామంది కామ్రేడ్స్ కోరుతున్నారు. "మహాసభలను అయిదేళ్ళకోమారు జరపడంవలన మన ఆర్థికాభివృద్ధి వ్రణాళికల అలవాటుకు అనుగుణంగా ప్రతి అయిదేళ్ళ కాలంలో ఫలితాలను సమీక్షించి కర్తవ్యాలను నిర్దేశించగల స్థితిలో పార్టీ వుంటుంది."

"లెనిన్ సిద్ధాంత సంపదను ఉపయోగించుకొంటూన్న పార్టీ, ఆయన భావాలు, పద్ధతి ప్రకారం, కమ్యూనిస్టు నిర్మాణంలో వచ్చే అవసర సమస్యలకు పరిష్కారాన్ని సాధించడం తన ప్రధాన కర్తవ్యంగా భావిస్తూంది."

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ పాత్ర గురించిన బోధనను యింకా పెంపొందించే దుందుకు విశేషశ్రద్ధ తీసుకోబడింది. ఈదేశ ఆది మార్క్సిస్టు-లెనినిస్టులకు వివిధ రూపాల రివిజనిజం ప్రతిపక్షాలకూ మధ్య సాగుతున్న పోరాటానికి కీలకం అయింది.

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ యొక్క సూత్రబద్ధమైన అభిప్రాయాలకూ, పార్టీ గురించిన మార్క్సిస్టు-లెనినిస్టు బోధల నిర్మాణంలో లక్ష్యంకోసం అది సాగించే నిరంతర పోరాటానికి అంతర్జాతీయ ప్రాముఖ్యం సహాయం వున్నాయి. సరైన మార్గాన్ని అనుసరించి అని సోదరపార్టీలూ, కమ్యూనిస్టులూ, మిలియన్లాది కార్మిక ప్రజలూ నొక్కిచెపుతున్నారు.

"వ్యక్తిపూజా విధాన దుష్పరిణామాలను, ఆర్మ ప్రత్యయాత్మకమయిన పౌరపాట్లు దుష్పరిణామాలనూ అధిగమించడం వలన దేశంలోని రాజకీయ పరిస్థితి, ముఖ్యంగా సైద్ధాంతిక పరిస్థితి దక్కుబడింది గత సంవత్సరాల అనుభవం విశ్వాసనీయంగా కనబరచింది. మనం మార్క్సిజం-లెనినిజం మూల సూత్రాలకు కట్టుబడి వున్నాం, వుంటాం, సిద్ధాంత సమస్యలపై వెనక్కి తగ్గడం ఎన్నటికి చెయ్యం.

"మన వత్రకాలు వాస్తవములయిన మదింపుల మీద ఆధారపడి వున్నాయి. మనదేశ అవసరాలను, వనరులను, అవకాశాలను ఆలోచించి అవి తయారు చేయబడినాయి. పంచవర్ష ప్రణాళిక ఆదేశం ముసాయిదాపై జరిగిన చర్చలు యీ వత్రకాలను పార్టీ, ప్రజలూ మనస్ఫూర్తిగా ఆమోదించేవని నిరూపిస్తున్నాయి."

"నిర్ణయించిన బాధ్యతలను నిర్వహించగలుగునట్లు ప్రజాపనికాన్ని ఉత్సాహవరచడం, కమ్యూనిస్టు నిర్మాణానికి సంబంధించిన లెనినిస్టు సిద్ధాంతాలమీద యావన్మంది ప్రజలనూ యింకా సన్నిహితంగా బర్మ్య పరచడమూ పార్టీయొక్కా, పార్టీ సంస్థ లన్నింటియొక్కా ముఖ్య బాధ్యత

ఓటరుల జాబితా - పేర్లుచేర్చే గడువు పొడిగింపు!!!

ఓటరుల జాబితాలో మీపేరు ఉన్నదా?

లేకపోతే మరియు మీ వయస్సు 1-1-1971 నాటికి 21 సంవత్సరాలైవుంటే ఓటరుల జాబితాలో పేరు చేర్పించుకొనే అధికారం మీకు వున్నది. మీ పేరు ఓటరుల జాబితాలో వుండేట్లు నిర్ధారణ చేసుకోండి. పేరు లేకపోతే మీ ఓటు హక్కు వినియోగించుకో జాలరు.

మీ పేరు ఓటరుల జాబితాలో లేకపోయినా, మీ పేరులో ఏ అచ్చు తప్పులైనా వున్నా మీ నియోజకవర్గం ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరుతో తక్షణమే సంప్రదించండి. [అంటే మీరున్నది హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలైతే డిప్యూటీ కమీషనర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్, మరియు అసిస్టెంట్ కమీషనర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, పోరుగూళ్ళ వారైతే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా తహసిల్దారు.]

ప్రతి ఇంటికీ ఎన్యూమరేటర్లను పంపే ఏర్పాట్లుకూడా జరుగుతున్నాయి. ఆయనకు మీరు వివరాలు యివ్వవచ్చు లేదా నిర్ణీత ఫారంలో యిందుకు సంబంధించిన ఓటర్ల రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కు నరాసరిగా మీ పేరుకూడా చేర్పించుకోవడానికి దరఖాస్తు పంపవచ్చును. రివిజను కాలంలో దరఖాస్తుకు ఎట్టి రుసుము చెల్లించ నవత్యంలేదు.

ఓటర్ల జాబితాలో పేర్లు చేర్పించే చివరితేదీ **22-4-1971** కి పొడిగించబడినట్లు గమనించగోర్తాము.

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,
ఆంధ్రప్రదేశ్.

ఉత్పత్తి పెంపుదలకై భౌతిక ప్రోత్సాహం

సోవియట్ పార్టీ మహాసభలో కోసిగిన్ నివేదికలో వెల్లడి

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి మసూద్ ఆలీఖాన్)

సోవియట్ యూనియన్ 24వమహాసభ తర్వాత ప్రవేశపెట్టిన ప్రణాళికా విధానం, ఆర్థిక సంస్కరణలు, మేనేజిమెంటు అభివృద్ధి వగైరా అంశాలను అమలు జరిపిన పర్యవసానంగా వచ్చిన సత్ఫలితాలను గురించి, ప్రణాళికా ఆదేశాంపై సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రి కోసిగిన్ నివేదికను ప్రవేశ పెడుతూ ప్రసంగించారు. ప్రణాళికా విధానంపాదార్థిక ప్రోత్సాహాలు వగైరా నూతన పద్ధతులవల్ల ఉత్పత్తి నైపుణ్యం పెరిగింది.

తాము చేసే పనులద్వారా లభించే ఆర్థిక ఫలితాలవల్ల, కార్మికుల, మేనేజిమెంటు నిబ్బందియొక్క ఆసక్తి బాగా పెరిగింది. ఆర్థికాభివృద్ధి సమస్యల విషయంలో శ్రామిక ప్రజలు మరింత క్రియాశీలంగా పాల్గొంటున్నారు. మేనేజిమెంటు, ఉత్పత్తికి సంబంధించిన నూతన పద్ధతులను సక్రమంగా వినియోగించుకోనందుకు కొన్నిమంత్రిత్వశాఖల కోసిగిన్ తన ప్రసంగంలో విమర్శించారు. తరుచుగా లాభనష్టాల ప్రాతిపదికపైన పనిచేసే సంస్థల హక్కులను, నిర్వహణకు సంబంధించిన హక్కుల పేరుతో ఉల్లంఘించడం జరిగేదని.

శాస్త్రీయ, సాంకేతికాభివృద్ధిని సమగ్రంగా పరిశీలించడంద్వారానే ఉత్పత్తిలో వినియోగించడం, అవసరాలను వినిమయ సరళిని గిరాకీని బాగా అధ్యయనంచేసి, బౌతిక మానవశక్తి, ఆర్థిక వనరులవగైరాలలోక్రమాభివృద్ధిని మయ సూత్రాల ప్రాతిపదికపై సమతూకం కలిగిన అభివృద్ధిని సాధించడం కర్తవ్యమని అన్నారు.

ఆర్థికపనరులను నైపుణ్యంతో వినియోగించుకోవడంతో నూతన సోషలిస్టు స్వభావం వల్ల, వాణిజ్య సరుకులకు, డబ్బుకు మధ్య సంబంధాల అభివృద్ధికి ప్రాధాన్యత యివ్వబడింది. వ్యక్తిగత, సమిష్టి ప్రయోజనాలు, అదే విధంగా వ్యక్తిగత కార్మికుల, పారిశ్రామిక సంస్థల ప్రయోజనాలుయావత్తు సమాజంయొక్క ప్రయోజనాలకు మధ్య సైరుధ్యం లేకుండా ఒకే ఎ-ధంగా వుండేట్లు రూపొందించాల్సివుంది. సమాజంకోసం పని చెయ్యడం, జీవన ప్రమాణాలను అభివృద్ధి పుచడం తమ ప్రధాన కర్తవ్యమనే చైతన్యాన్ని వారిలో కలగచేయడానికి యిది అవసరం. ఆర్థిక ప్రోత్సాహం ఔతోయార్థిక వ్యవస్థలో గొప్ప లాభప్రదమైన పాత్రను నిర్వహించింది.కాని ఏ విధంగా, ఏ సాధనం ద్వారా, ఏ పరిస్థితుల్లో లాభం హెచ్చింది. అనే అంశంపై సోషలిస్టు సమాజం పట్టించుకోకుండా వుండదు.

నూతన పంచవర్ష ప్రణాళిక నూతన ప్రణాళికా విధానానికి అనుగుణంగా పూర్తిగా మార్చివేయబడింది. అందుకు అనుగుణంగానే, అన్ని పారిశ్రామిక సంస్థలకు, తదితర సంస్థలకు ప్రోత్సాహం లభిస్తుంది. అన్ని పాదార్థికఉత్పత్తిరంగాల్లో లాభనష్టాలసూత్రాలప్రాతిపదికపై నేవవిచెయ్యాలి.

లాభనష్టాల సూత్రం ప్రాతిపదికపైన పెద్ద పెద్ద ఉత్పత్తి సంస్థలను కలిసి పని చేయిస్తే, కలిగే ప్రయోజనాలను కోసిగిన్ తన నివేదికలో బయట పెట్టారు. అటువంటి పద్ధతివల్ల నిర్వహణ యంత్రాంగం అభివృద్ధి చెందుకుంది. సైన్యాను ఉత్పత్తికి సన్నిహితం చేస్తుంది. అంతేకాదు. ఔతీయ ఆర్థిక వ్యవస్థ నిర్వహణయంత్రాంగం నూతన కాలంలో మరింత యాంత్రీకృతం చేయబడుతుంది. నూతన సాంకేతిక పద్ధతులు, ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు సమాదార సేకరణను త్వరితం చేస్తాయి. ప్రణాళికలలో గరిష్ఠ లాభాలు వచ్చేట్లు పరిష్కారమార్గాలను సూచిస్తాయి సోషలిస్టు వ్యవస్థ వర్ధమానంగానే ఈ లాభాలు కలుగుతున్నాయి. దేశవ్యాపితంగా ఆర్థికంగా లాభదాయకమైన వర్ధతి లో కంప్యూటర్లు సంహాయి యిస్తాయి. దేశ వ్యాపితంగా వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ప్రణాళికలు రూపొందించేం దుకు, ఆర్థికంగా మార్గదర్శకంగా వుండేం దుకు ఒక వ్యవస్థ రూపొందించబడుతుంది.

ఇట్టి ఉత్సాహపూరిత వాతావరణంలో సోవియట్ యపార్టీ మహాసభ ముగిసింది.

గరళంతో మందులు

ప్రాణులంటే అందరికీ భయమే. గరళానికి ఎంత చెడ్డపేరుంటో దానివల్ల అంత మంచి కూడా వుంది. నేడు మన ఔషధ శాస్త్రజ్ఞులు ప్రాణాంతకమైన పాము విషాన్ని నుంచిఅనేకఔషధాలనుతయారుచేస్తున్నారు.

ఒకసారి చెక్సాస్ రాష్ట్రంలో (అమెరికా) మార్కస్ అనే వ్యాధితో బాధపడే ఒక పౌరుని రాటిల్ పాము కరవగా చాలాసేపు స్పృహ లేకుండా పడిపోయాడు. కాని అతడు లేదుకున్న తరువాత అతనికిదివరలో వుండిన వ్యాధి పూర్తిగా నయమైపోయింది. అంటే ఆ పాము విషంలో ఔషధ లక్షణాలున్నాయన్

సోవియట్ పార్టీ మహాసభలో శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రతినిధులైన ప్రియమైన కామ్రేడ్స్, సోదర కమ్యూనిస్టు, వర్కర్స్‌పార్టీ ప్రతినిధులైన కామ్రేడ్స్!

భారత కమ్యూనిస్టు ప్రతినిధివర్గ సభ్యుడైన నేను, లెనిన్‌పై స్థాపించబడిన, పెంపొందించబడిన మహత్తర సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభకు హాజరవుతున్నందుకు ఎంతో సంతోషపడుతున్నాం.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తరపున, పార్టీ సభ్యులందరి తరపున మీ అందరికి, మహోజ్వలమైన కమ్యూనిజంపై పురోగమిస్తున్న సోవియట్ మహాప్రజలకు మా హృదయపూర్వకాభివందనలు!

పెట్టుబడిదారీవర్గ సమాజంనుండి సోషలిస్టు సమాజానికి, కమ్యూనిజానికి మానవ జాతి ఎదివర్తన చెందడంలో మార్గదర్శక పాత్ర వహించిన లెనిన్ పార్టీకి ఈ సందర్భంలో మా జేజేలు అర్పించుకున్నాం.

ప్రపంచంలో తొలి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది మీ పార్టీ. 14 సామ్రాజ్యవాద పీడిత ప్రదేశాలు ఈ తొలి సోషలిస్టు రాజ్యాన్ని నాశనం చేయడానికి ఒక్కుమ్మడిగా దాడిచేసినప్పుడు ఆ దాడిని మీ పార్టీ జయప్రదంగా తిప్పికొట్టింది. ప్రపంచ చరిత్రలో తొలిసారిగా ఒకే దేశంలో సోషలిజాన్ని జయప్రదంగా మీపార్టీ నిర్మించింది.

మీ పార్టీ నాయకత్వాన సోవియట్ ప్రజలు చేసిన వీరోచిత త్యాగాలు చరిత్రలో సాటిలేనివి. మీ పార్టీ ప్రపంచాన్ని పానిజం, నాజీయిజం శక్తులనుండి కాపాడింది. సోవియట్ శ్రామికులు సాధించిన విజయాలు ముఖ్యంగా ఆర్థిక రంగంలో, శాస్త్రీయ విజ్ఞాన రంగాలలో, అభివృద్ధి పరిశోధనల్లో సాధించిన విజయాలు - పెట్టుబడిదారీ విధానంపై సోషలిస్టు విధానం యొక్క నిర్దయాత్మక అధికతను నిరూపించాయి. ప్రపంచంలోని లక్షలు కోట్లాది ప్రజలను, శాస్త్రీయ సోషలిజంవైపు ఆకర్షించడానికి తోడ్పడ్డాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభ మరిన్ని విజయాలు సాధించడంలో సోవియట్ ప్రజలు కమ్యూనిజంవైపు పురోగమించడంలో మరిన్ని విజయాలు పొందగలరని ప్రపంచ సోషలిజం ప్రజాస్వామ్యం ప్రపంచశాంతి మరింత బలపడే ఉట్టు వారు చేయగలరని మేము విశ్వసించుతున్నాం.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తరపున, భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యులందరి తరపున మీ మహాసభ జయప్రదం కావాలని కోరుతున్నాం.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చిరస్థాయి అగుగాక! సోవియట్ యూనియన్ వీరోచిత ప్రజలు వర్ధిల్లుగాక! భారత సోవియట్ మైత్రి చిరస్థాయి అగుగాక!

మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపై శ్రామికవర్గ అంతర్జాతీయవాదపై ఆంధ్రపదేన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత వర్ధిల్లుగాక!

ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో సామ్రాజ్యవాదులు, మాజీ మహారాజులు, గుత్త పెట్టుబడిదారులమద్దతుకలిగిన మితవాదపక్షాల అభివృద్ధి నిరోధక కూటమిని మా మహాదేశప్రజలు చావుదెబ్బ కొట్టారని చెప్పడానికి మేము ఎంతో సంతోషపడుతున్నాం.

గుత్త పెట్టుబడిదారీ కుటుంబాలకు, మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలకు చెందిన అందరు అభ్యర్థులను ఓడించి వేశారు. అభివృద్ధికర్తలకు గొప్పవిజయం చేకూర్చారు. ఇదంతా చూసినప్పుడు మా దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం మా దేశ చరిత్రలో ఒక మూలమలుపును సూచించుతూంది.

ఈ యావత్తు పరిణామంలో సూపార్టీ ఒకవిశిష్టమైన పాత్రను నిర్వహించిందని ఈ మహత్తర వేదిక నుండి మేము నమ్రతతో ప్రకటిస్తున్నాం.

ఈ చారిత్రాత్మకమైన ఎన్నికలలో మితవాద కూటమి కమ్యూనిస్టు వ్యతిరేకత, సోవియట్ వ్యతిరేకతలను తమ ప్రచారాయుధాలుగా ప్రయోగించారు. మా దేశ జనాభాలో అత్యధిక సంఖ్యాకులైన రైతాంగాన్ని చిన్న ఆస్తిపరులను చెదరగొట్టడానికిగాను, ప్రధాని ఇందిరాగాంధీ దేశాన్ని సోవియట్‌కు అమ్మివేసిందనీ, వారి వారి ఆస్తులన్నింటిని స్వాధీనపరచుకో బోతున్నారనీ పెద్దఎత్తున ప్రచారం చేశారు.

మితవాద ప్రతీపశక్తులను చిత్తుగా ఓడించి ఈ సోవియట్ వ్యతిరేక ప్రచారానికి మా దేశ ప్రజలు తిరుగులేని తీర్పు యిచ్చారు. మాదేశస్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి మాదేశం పురోగమించడానికి ఇస్తున్న ప్రగాఢమైన బహుముఖసహాయానికి భారత ప్రజలు సోవియట్ పట్ల ఎంతో గౌరవాభిమానాలు కల్గి ఉన్నారు. ఇట్టి పరిస్థితుల్లో ఉభయ దేశాల మధ్య ఈ పరస్పర సహకారాన్ని మరింత గా పెంపొందించడం మా దేశంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు యిప్పటివరకు సాధించిన విజయాలను మరింత ముందుకు తీసుకు పోవడానికి మా దేశ రాజకీయ జీవితంలో వామపక్ష మొగ్గును తీసుకురావడానికి తోడ్పడటంలో చాలా ముఖ్యమైన అంశంగా ఉండగలదు.

మా ఉపఖండం-భారత, పాకిస్తాన్‌లోను, సింహళంలోను-ప్రస్తుతం మహత్తరమయిన మార్పులు జరుగుతున్నాయి.

తమతమ దేశాల్లోని అభివృద్ధినిరోధకులకు వ్యతిరేకంగాను, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ పోరాటాలుసాగించడంలో తమతమ దేశాల స్వాతంత్ర్యాలను పటిష్ఠమొనరించుకోవడంలో ప్రజల ప్రయోజనాలకను గుణ్యంగా సామాజిక వ్యవస్థలో మార్పులకు తగు ప్రాతిపదికను నిర్మించుకోవడంలో ఈ ఉపఖండంలోని ప్రజాస్వామిక శక్తులు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ ముందుకు వెడుతున్నాయి.

ప్రియమైన కామ్రేడ్స్! కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద సోవియట్ యూనియన్ రాజకీయంగా, ఆర్థిక సైనిక సహాయం తూంది.

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా యువజన సంఘ కార్యవర్గ సభ్యుల, ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 18 వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో జరుగుతుంది.

* * *

నర్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం ఈ నెల 20 వ తేదీ ఉదయం 11 గంటలకు నర్తెనపల్లి తాలూకా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు రాజకీయ రిపోర్టిస్తారు.

* * *

తిరువూరు తాలూకా పెనుగొలను గ్రామంలో ఈ నెల 19 వ తేదీ ఉదయం 11 గంటలకు, కొనమాజుపరువ గ్రామంలో ఈ నెల 20 వ తేదీ ఉదయం 11 గంటలకు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, అభిమానుల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలకు జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు హాజరవుతారు.

కేడియో

సోమవారం ఏప్రిల్ 19
ఈ 1893 ★ చైత్ర 28

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం: 6.00 వందేమాతరం, భక్తిరంజని, ప్రభాతవేళ, 6.10 భక్తిగీతాలు: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 పాటలు వినుడు: 7.00 తె. వా: 7.15 ప్రాంతీయ సంగీతం: 7.30 సంస్కృత పాఠము: 7.45 సంగీత శిక్షణ (జానియర్లకు): 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 సై. వరకు: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి: 12.00 వాద్యఝంకారం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 చిత్రతరంగిణి: 1.30 ఆం. వా: 1.40 పనిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 వాసా కృష్ణమూర్తి: వీణ: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వాసా కృష్ణమూర్తి: వీణ: 5.55 సైనిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 బాలవిహార - రచన కార్యక్రమము: 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 చిత్రతరంగిణి: 7.00 తె. వా: 7.15 పంటపీలలు: 7.45 యువభారతి: 8.15 క్రీడారంగం న్యూస్‌రీల్: 8.25 యువభారతి 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ఉభయ కుశలోపరి: 9.30 నాటిక సై. రిలే: 10.30 ఆం. వా: 10.35 జనగణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. [740 కిలో సై]

ఉదయం: 6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని: వి. రిలే: 6.40 గానమందర: 7.00 తె. వా: 7.15 భక్తి సంగీతం: 7.30 సంస్కృత పాఠము: 7.45 సంకీర్తనం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 మంచాల జగన్నాధరావు వీణ: 9.00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.05 చిత్రవీణ: 12.20 హిందీపాఠం 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. సరళమ్మ 1.30 ఆం. వా: 1.40 చిత్రవీణ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. రిలే 5.55 ప్రసారవిశేషాలు: 6.00 ఆం. వా. 6.05 ప్రాంతీయ వార్తలు: 6.15 ఉ. వా: (హైదరాబాదు కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 వ్యవసాయదారులకు, 7.30 సమకాలిక సమస్యలు: 8.00 లలిత సంగీతం: 8.15 క్రీడారంగం-న్యూస్ రీల్: 8.30 చిత్ర వీణ: 8.45 హిం. వా: (కడప, విశాఖపట్టణాలకు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 వికాస తరంగిణి. 9.30 నాటిక: 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

EDUCATIONAL

Account test- (Andhra Pradesh) For Special & Departmental tests - Summaries & Previous years Questions/Answers available. Prospectus free. Apply Account Test Institute, Post Box 760, MADRAS-8.



ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్లలూ-ఇవన్నీ పాత తరపువి. అవి పనిచెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సి వస్తుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫోన్స్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు, మైక్రోఫోన్స్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలుకంటె రెట్టింపు వైగా త్వరగా పనిచేస్తుంది.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సంహాననుసరించి వేసికోవలెను.

నొప్పిని అతిశీఘ్రంగా తొలగియడానికి ఆస్ప్రోకే మాత్రమే మైక్రోఫోన్స్ చేయబడినది.

A.G.53(S) TL

నికోలస్ లిమిటెడ్

ప్రపంచ రాజకీయ పటంలో బంగ్లాదేశ్

ప్రపంచంలో దేశములు సంఖ్య సంఖ్యయిన్ని ఉండాలి అని నిర్ణయింపబడలేదు. చరిత్ర గతిలో ఎన్నో మార్పులు వస్తాయి. పాత దేశములు కనపడకపోవచ్చు. లేక యితర దేశములలో కలిసి నూతన దేశంగా ఏర్పడవచ్చు. ఈ చారిత్రక మార్పులు ప్రపంచంలో ఎన్నో సమస్యలు తెస్తాయి.

నేటి బంగ్లాదేశ్ అవతరణ సమస్య ఐక్యరాజ్యసమితికే గాక అంతర్జాతీయ న్యాయశాస్త్రమునకే ఒక క్లిష్ట సమస్య గతంలో వచ్చిన వియత్నాం, కొరియా సమస్యలుగాని లావోస్, జర్మన్ సమస్యలుగాని బంగ్లాదేశ్ సమస్యలో పోల్చుటకు వీలులేనివి. ప్రపంచ రాజకీయ పటంలో బంగ్లాదేశ్ ఉనికిని. ఐక్యరాజ్యసమితిలోనేగాక, అంతర్జాతీయ న్యాయశాస్త్ర దృష్ట్యా పరిశీలించుట ఈ వ్యాసము యొక్క ఉద్దేశము.

బంగ్లాదేశ్‌లో ప్రజలను పాకిస్తాన్ సైన్యం తీవకోత కోస్తుంటే ఐక్యరాజ్య సమితి ఏం చేస్తున్నట్లు? ఈఎన్ను ప్రపంచ శాంతి కాముకులంతా తల్కించుకొంటున్నాడు సమితి చేతులు ముకుచుకొని. మూర్ణ హోమమను చూస్తూ ఉనికొనుటకు కారణం లేకపోలేదు. ప్రపంచాగ్రగణ్యమైన సూర్యులిలా ఐక్యరాజ్యసమితిని ఈ క్లాజు మింగేసింది. ఒక దేశం ఆంతరంగిక విషయములో ఐక్య రాజ్యసమితి జోక్యం చేసుకొనకుండా దర్మ్రప్రణాళిక ఆర్టికల్ 2(7) ఏరి చెప్పడం విరోధించుచున్నది. దేశం అస్యుస్న శాధికారం పేరుతో, అంతరంగిక సమస్య అనే ముసుగుతో ఎన్ని దురంతాలు చేసినా ప్రత్యాన్యాయం లేదు. ఈ ఆంతరంగిక సమస్య మానవతతో ముడివడియున్నది. ఏది అంతరంగిక సమస్యఎంతవరకు అన్నది నేటికి ప్రశ్నగా మిగిలిపోయింది.

బంగ్లా జాతీయత పుట్టు పూర్వోత్తరాలు

ముజిబుర్ రహ్మాన్ బంగ్లా ఇండుగా పేర్కొనబడిన బంగ్లా జాతీయత దేశ విభజనకు పూర్వమే ఉన్నది. 1910 లో షేక్ మహమ్మద్ ఇక్బాల్ పాకిస్తాన్ భూకల్పన చేసినపిమ్మట, దేశభక్తుల బెంగాలి ముస్లిములు మితవాదంగా ఉండుటచే వ్యతిరేకించారు. వారు భాషాపరంగా బెంగాల్ జాతీయత గుర్తించమని కోరారు. బెంగాల్‌దేశాన్ని నిర్మిస్తే హిందూ ముస్లిములు కలసి జీవిస్తారని వారి వాదన.

వారిలో కలకత్తా ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగా పనిచేసిన వాజిద్ అలి ముఖ్యుడు. ఆయన మాటల్లో.

"మా ధ్యేయం సమగ్ర భారతదేశంకాదు. బెంగాల్ జాతీయత, ఇండియాలో స్వేచ్ఛగా ఉన్న యితర ఫెడరేషన్‌లవలె ఉంటాలి. అది బ్రిటన్‌లో కెనడా, ఆస్ట్రేలియా, ఐరిష్ దేశములవలె ఉండాలి. అదే మా ఆదర్శం. మా ఏకైక మార్గం, అదే మా ధ్యేయం. మా ఆదర్శంలో జాతి, మతవరమైన తగాదాలకు కొట్లాటలకు తావులేదు, అందుచే రెండు జాతులు హృదయపూర్వకంగా అంగీకరించి, తమ శక్తియుక్తులను సంయుక్తంగా మాతృదేశంకై కృషిచేయాలి." అంగ్లేయులు కుయుక్తులవలన ఈ వాదనకు అప్పట్లో బలం రాలేదు.

(ఇండియన్ ఏన్యువల్ రిజిష్టర్ 1939, I వాల్యూమ్)

ఆంతరంగికసమస్యా?

పాక్ ప్రెసిడెంటు సర్వేక్షణలోనే ఎన్నికలు జరిపించబడ్డాయి. 169 స్థానములలో 167 స్థానములు రెహమాన్ గెల్చుకున్నాడు. మొత్తం పాక్ దేశానికే ప్రధాని కాగల్గిన రెహమాన్‌కు, భుట్టో ప్రేరణతో యాహ్యాఖాన్ రాజకీయ అధికారం బదలాయించ లేదు. మంతనములు చిట్టతో సైన్యంను దింపాడు. దీనికి వ్యతిరేకంగా మహత్తర ప్రజా విప్లవం వచ్చింది. ప్రధాని ప్రాయాన్ని త్యాగపచ్చి. ప్రజలను చిత్రవధ చేస్తుంటే, ఆంతరంగికం అంటే చెల్లునా?

ఏ దేశంలో అయినా ఆంతరంగిక తిరుగుబాట్లు, అంతరీ యుద్ధాలు వచ్చి, తిరుగుబాటుదారులను యితర ప్రభుత్వములు సమర్థించవచ్చునా? దానికి ఐక్యరాజ్య సమితి కూడ ఆమోదముద్రవేస్తే ఐక్యరాజ్య సమితి గుర్తించిన దేశ సమగ్రతయు భంగము కల్గిందా? ఈ ప్రశ్నలు వచ్చుట సహజము. ఆధికసంఖ్యాక ప్రజలచే గుర్తించబడ్డవ్యక్తి రెహమాన్ పాక్ నేతలుఆప్రజాతీర్పునుగుర్తించకపోతే అధికసంఖ్యాకుల తీర్పు పోవలసినదేనా? బంగ్లాసమస్య ఒక క్రొత్తరూపంలో వచ్చింది. బంగ్లా దేశ సమస్య గడిచిన ఐయిాపావలె ఆంతరంగిక తిరుగుబాటని పోల్చుటకు వీలులేదు.

దేశీయత

అంతర్జాతీయ న్యాయశాస్త్రం ఒక కొత్త దేశంగా గుర్తింపబడాలంటే కొన్ని ప్రమాణిక లక్షణములు నిర్ణయించింది. వమ్మగమైన టెరిటరీ, ప్రజలు, సర్వాధికారములు గల ప్రభుత్వం, శాసనమును అనుసరించే విధేయులైన ప్రజలు, అంతర్జాతీయ ఒప్పందములు గౌరవించే కార్యాచరిత్ర ప్రభుత్వం. ఒక దేశం గుర్తింపబడేముందు సై అంశములు అవసరమని 1933 లో మాంటివిడో సమావేశం నిర్ణయించింది.

ప్రస్తుత బంగ్లాదేశం ఎల్లలు కల్గినదేశం. 7½ కోట్ల జనాభావుంది. రెహమాన్ అధికారమును గౌరవించే విధేయులైన ప్రజలున్నారు. గవర్నర్ టిక్కాఖాన్‌ను ప్రమాణం చేయించుటకు తూర్పు బెంగాల్ ప్రధాన న్యాయమూర్తి విరాకరించారంటే, న్యాయ శాఖ, యితర ఉద్యోగులు రెహమాన్ రాజకీయ అధికారం గుర్తించినట్లు అయినది.

సిద్ధాంత పరమైన న్యాయత్వం

సైవాదం ప్రకారం ఎవ్రభుత్వ మయినా అధికారంలోకి వచ్చిందంటే, అది అధికారం హస్తగతం చేసుకొనుటకు చాలదు, ఏ వర్గతిని అధికారంలోకి వచ్చిందిః అధికారం రాజ్యాంగ, న్యాయశాస్త్ర బద్ధం అవునా? కాదా? అన్న ప్రశ్నలు వస్తాయి. ఎక్కువచోట్ల సైనిక తిరుగుబాట్లు వచ్చుటవలన 1907 లో ఈక్వడార్ విదేశాంగ మంత్రి, శోవార్ ఈ సిద్ధాంతం ప్రతిపాదించాడు. రాజ్యాంగ విరుద్ధమైన వర్తనలలో అధికారంలోకి వచ్చిన దేశమును గుర్తింప కుండుట

ఒక కొత్త దేశమును గుర్తింపు అన్నది రాజకీయ కరమైనదేగాని న్యాయశాస్త్రం పని కాదు. కాని ఆ గుర్తింపులో న్యాయశాస్త్ర అంశములు యిమిడి ఉంటాయి. అన్నిదేశ లక్షణములు ఉన్నా, షరతుగా గుర్తింప వచ్చు గుర్తిండకపోవచ్చు.

ఐ. రా. స. కర్తవ్యం

ఉపోద్ఘాతములో పేర్కొన బడిన మానవ ప్రాతమిక హక్కుల యథల సమ్మకం, మానవ సత్యాలను కాపాడతానని కంకణం కట్టుకొన్న ఐక్యరాజ్యసమితికి మరో మార్గం లేకపోలేదు.

పాక్ సైన్యం అంతర్జాతీయ విలేకరులను సిసోన్ వరకు సాగనంపింది, యుద్ధంలో కపిసశాంతర్జాతీయ మర్యాదలు పాటించిన సైద్యాలలో సైన్, వియాయ ముంతైన, ఫ్రీలు, బాలురు సైన్యం ఎటువంటి హేద్భరికలు లేకుండా, అత్యంత ఆధునిక యుద్ధపరికరములు ఉపయోగిస్తున్నాడు. యిటీవల జెనీవాలో సమావేశమయిన ఆర్థిక సాంఘిక మండలి పాక్ దురంతాలను ఖండించక పోవుట విచారకరం.

ఐక్యరాజ్యసమితి 93వ ఆర్టికల్ ప్రకారం ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక రాజకీయ హక్కుంది. అంతర్జాతీయ కొంతి రక్షణకు భంగము కల్గినదని. కార్యదర్శి భావించినవుడు భద్రతామండలి దృష్టికి తీసుకురావచ్చును.

ఇండియా కృషి

బంగ్లాదేశ సమస్యతో ఇండియాకు కొన్ని ప్రత్యేక బాధ్యతలు ఉన్నాయి. పొరుగు దేశ మగుటయే గాక ఒకప్పుడు మనతో కలసి ఉండుటవలన, చారిత్రక, సాంస్కృతిక, భూగోళిక పరిస్థితుల నుంచి మనం దూరం కాలేము, హిందువులు అక్కడ లక్షలలో వున్నాడు. దేశ స్వాతంత్ర్యయుద్ధం కొనసాగుతున్నప్పుడు బెంగాల్ ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారు. అనివేగాక స్వదేశ పౌరుల ప్రాణ రక్షణకు ఏ దేశమైనా మరొక దేశం యొక్క సమగ్రతను భంగము కల్గిస్తూ జోక్యం చేసుకోవచ్చు.

ప్రసిద్ధ అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్త ఓపెన్ హీమ్ ప్రకారం ఏదేశమైనా తన పౌరుల రక్షణకు ఏవర్య తీసుకున్నాడాక్ట్రిన్ ఆఫ్ ఇంటర్ నేషన్ ప్రకారం ఆ చర్య న్యాయబద్ధమని పేర్కొన్నాడు, భారత దేశం సైద్ధాంతము ప్రకారం బెంగాలీలను దేశమునకునైతిక సహాయం చేయడమేగాక, ఆర్థిక సైనిక సహాయం అందజేయాలి,

అంతర్జాతీయ రంగంలో దేశ ప్రతిష్ట దెబ్బతినునని కేంద్రం తటపటాయించుచున్నది. మన ప్రోకర్ ఫ్రెండ్‌షిప్ విమానమును బూచిపెట్టి చేయించుటలో పాకిస్తాన్ ఏ అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రమాణాలు అక్కరాలేదు.

బంగ్లాదేశం అవతరిస్తే, భాషపేరిట వ॥ బెంగాల్‌కే ప్రమాదం రావచ్చుననే ఒక వాదం లేకపోలేదు.

మత్ప్రమేయంలేనిది భారత రాజ్యాంగం. బంగ్లాదేశ్ విధానం అదియేకావచ్చును భారత దేశం అందుచే బంగ్లాదేశ్ ఏర్పాటిని గౌరవించాలి. అందుకు ప్రతిపలంగా బంగ్లాదేశ్‌ను గుర్తించు భారతదేశ విదేశాంగ విధానం యింతవరకు రూపు గుర్తింపు విధానం. ప్రస్తుత దశలో బంగ్లాదేశ్‌మునకు డిపాక్టో గుర్తింపు వర్తింపజేయవచ్చును. బంగ్లాదేశం కోరిన సిక్కిం భూటాన్‌లవలె బంగ్లాదేశ విదేశ రక్షణను ఒప్పందములు చదుర్చుకోవాలి. ఐక్య రాజ్య సమితిలో 129 వ సభ్యదేశంగా చేర్పించు బాధ్యత కృషిచేయాలి. బంగ్లాదేశ్ ప్రాథమిక అంతర్జాతీయ పత్రికములలో చేరకపోదు.

పాకిస్తాన్ రక్తపాతంలో పుట్టింది. ఒక ప్రభు ఇండియా ఉప ఖండమును చీల్చి నట్లు భావించింది, కాని భౌగోళికంగా ఇండియాయే పాకిస్తాన్‌ను చీల్చింది. తదుపు పాకిస్తానే చీల్చుకోవడ మవుతుంది. ప్రపంచ రాజకీయ పటంలో బంగ్లాదేశ్ అవతరణ అన్నది, భారతదేశం కృషి, స్వేచ్ఛా దేశముల సహకారం, ఐక్యరాజ్య సమితి తన ధర్మమును తాను నిర్వర్తించుటపై ఆధారపడియుండును.

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ సంరక్షణ గురించి శ్రద్ధ వహించరూ?

జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్ని అమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే పుట్టున్నమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా ఆక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు కచ్చితంగా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంసిద్ధంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ ఆగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, సురక్షితమూ అవటంచేత, పురుషుల సంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టును ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,
నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సులభమైన నూతన నిరోధక తొడుగు.

ఆస్కార్ మర్చెంట్, ముందు పాపడు, కిరాణా దుకాణాలు, క్యిరోప్లు మొదలగు చోట్ల అమ్మబడుతుంది.

davp 70/290

'విచిత్ర దాంపత్యం' చిత్రంలో విజయలలిత, శోభన్ బాబు

చిత్ర సమీక్షలు

విచిత్ర దాంపత్యం

ఆ్రబూమగలు మర్యాదలమీద లేకుండా ఒకరినొకరు అర్థం చేసుకున్న దాంపత్యం ఆనందంగానే సాగిపోతుంది. కాని అందమైన విన్నంగా విభిన్న మనస్తత్వాలుగల భార్యా భర్తల దాంపత్యం విచ్ఛిన్నానికి, విషాద పరిస్థితులకే దారితీస్తుంది. అనన్యసామాన్యమైన వివాస్తూ పటుపైన వన్నోకాంతో నిర్మించబడిన చిత్రం ఉషశ్రీ ప్రొడక్షన్స్ 'విచిత్ర దాంపత్యం'.

మంచి మనసుకు మారుపేరైన ముకుంద రావు ఒక మధ్య తరగతి ఉద్యోగి. మంచి తనంతోపాటు దోషాలను గణించిన దుర్గ అతని యిల్లాలు. అన్నయ్య అనురాగం, వదిన ఆపేక్షతో తల్లి లేనివాడు లేకుండా పెరిగిన అపురూపమైన అమాయక పు అమ్మాయి ముకుందరావు చెల్లెలు సుమతి. కొద్దిపాటి చదువుకొన్నాడు. సుమతికిసంగీతం మీదున్న ఆసక్తికొద్దీ వీణ నేర్పిస్తాడు ముకుందరావు.

ఆకానికి చదువు, సంగీతం కన్నా వంట, వాన్ని తెలిసి గమ్మున యింటపడుంటే చాలుననే మన స్వతంత్రుడు మోహన్.

అలాంటి మోహన్‌తో సుమతికి వివాహం జరుగుతుంది. భర్తేశ్వర్యంగా భావించిన సుమతి దాంపత్యజీవితం ప్రారంభించిన మొదనాటే మోహన్ చేతి కరుకుతనాన్ని చవిచూపించి. చివరకు తల్లిలేని తన మరదలిని అపురించేందుకోసం కూడా తాను నవ్వకూడదనే నిబంధన విచిత్ర మనస్తత్వానికి విస్మయం చెందిం. ఆ మరదలు కోర్కెమేరకు వీణ బాయించి మోహన్ చేతుల్లో దాపు దెబ్బలు తిన్నది. సరిగ్గా అదే సమయానికి అక్కడికి కొచ్చిన దుర్గ మోహన్ కర్కశత్వాన్ని చూచి అసహ్యించుకొని సుమతిని యింటికి తెచ్చింది. ముకుందరావు తిరిగి సుమతిని తీసుకొచ్చి. మోహన్‌తో ప్రాదేశు ఐది అక్కడ వదలి వెళ్తాను కానీ అయింట్లో తన స్థానం కోసమున్న సుమతిని బలవరంగా యింటికుండి గెంటివేశాను.

అప్పుడ్నుంచీ భార్య భర్తలుగా నటించి తర్వాత నిజంగానే భార్యా భర్త లయిన రాజు, రమ సుమతికిష్టమయిన్తారు.

తనను వేలెత్తిచూపినవారి నోరు మూయించటం కోసమని మోహన్ విజయ అనే నర్తకిని పెళ్ళాడుతాడు. విజయ సోదరుడు శంకరంగాడా ఆయింటనే మకాం పెట్టాడు. ఇద్దరూ కలసి తెలివితో మోహన్ ఆస్తినంతా కాజేసి తన యింటినుండే బైటకు గెంటారు. చెల్లెలుపోయి వీధులపాలైన మోహన్ ఒక అడపిల్ల అన్న ఐదే వాడ ఏ మిటో స్వయంగా తెలుసుకుంటాడు. ఎ ధార్యను అర్థం చేసుకోవటానికి నిర్దిష్టాన్నాంగా. ఆకారణంగా దూరం చేసుకున్నాడో ఆ భార్య కోసం తపించి పోతాడు. విజయ శంకరం ఆడించినంతా నాటకమే ననేది చివరకుగానీ తెలీదు.

భార్య నాలుగు గోడలమధ్యనుండీగా, భర్త మాటను నోకర్తుండా ఆచరించే దాసిగా వుండాలనే మోహన్ మూర్ఖత్వానికి కారణం ఏమిటో వివరము మా తు ఉ క థ లో తెలుస్తుంది.

మోహన్‌గా కోరన్‌దాబు ఒక విలక్షణమైన పాత్రను ఎంతో ప్రతిభావంతంగా పోషించాడు. హుందాతనంతోపాటు, ఆ పాత్ర గుండెల్లో గూడు కట్టుకున్న కౌన్యె తను అద్భుతంగా ప్రదర్శించాడు. అమాయక త్వానికి మంచితనానికి మారు పేరైన ఒక పల్లెటూరి దుగ్గి పాత్రను సాహిత జీవం పోసింది.

అయితే మోహన్ భార్య పట్ల అంత క్రూరంగా ప్రవర్తించేటట్లు చిత్రించటం చూస్తే ఆ పాత్రకు కొంత అన్యాయం జరిగిందనిపిస్తుంది.

'దసరాబుల్లోడు' శత దినోత్సవం

ఈ నెల 23న

జిగపతి ఆర్ట్ పిక్చర్స్ "దసరా బుల్లోడు" ఆంధ్రప్రదేశ్‌లో 22 సెంటర్లలో యీ నెల 23వ తేదీతో శత దినోత్సవము జరుగుతుంది.

ఈ సందర్భంగా యీ నెల 24వ తేదీన గుడివాడలోనూ, 25వ తేదీన హైదరాబాదులోనూ ఈ చిత్రపు నిర్మాత, దర్శకులు నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరు కాగలరు.

ఈ చిత్రం నిర్మాత, దర్శకుడు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్, కథానాయకుడు అక్కినేని నాగేశ్వరరావు స్వస్థలం గుడివాడ తాలూకా కావడం మరో విశేషం.

గుడివాడ నీలమహల్‌లో జరుగు ఈ వుత్స వానికి నిర్మాత, దర్శకుడు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్. ఏ. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, వ్యాసభారం, వాణిశ్రీ, చంద్రకళ సూర్యకాంతం, భానుదేవి, అంజలీదేవి, కె వి మహదేవన్, ఎస్. వెంకటరత్నం ఆచార్య, ఆత్రేయ, పాల్గొంటారు.

చిత్రీకరించారు.

తమ ఈ రెండవ ప్రయత్నంలో మరో రెండడుగులు ముందుకు వేసిన ఈ చిత్ర నిర్మాత చిన్నపరెడ్డి. ఈ చిత్రదర్శకులు శ్రీ చంద్రశేఖర రెడ్డి అభినందనీయులు.

ఇంకా కె. వలం, సాక్షి రంగారావు, మాస్టర్ సతీష్, బుచ్చి పద్మిని, బేబీ రోజా రమణి తదితరులు నటించిన ఈ చిత్రానికి అక్షరాలకు సంగీతం సమకూర్చారు. కథ, స్క్రీన్‌ప్లే పి. చిన్నపరెడ్డి.

ఈ చిత్రాన్ని ఆంధ్రలో నవయుగాచార్య విడుదల చేశారు. సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిల్‌ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్.

—వీరా

'అత్తలూ-కోడళ్ళు' చిత్రంలో ఒక సన్నివేశం

అత్తలూ-కోడళ్లు

తన అక్షరాలను కోటలు కిసావహించి అత్త అమాయకత్వం, తన పెత్తనానికి అత్త అడ్డుగి మడిగి వుండాలని కోడలు అనుకోవడం - చినవల్లి స్పర్థలు పెరిగి కాపురంలో అశాంతి నెలకొనడం పరిపాటిగా వున్నది. దీన్ని మూల వస్తువుగా తీసుకొని సందేశి విలువ్వాలు సమర్పించిన చిత్రం అత్తలూ - కోడళ్లు.

ఎల్లెటూర్లో ఒక కుటుంబం. ఇంటి యజమానికి రెండవ పెళ్లి. అత్త కోడళ్ళకు క్షణం పడదు. భార్య మాటను కాదనలేని భర్త మారవయ్య తల్లి అన్నపూర్ణమ్మను, మొదటి భార్యవల్ల కలిగిన పుత్రుడు లక్ష్మను పల్లెటూర్లో వదిలిపెట్టి పట్నం చేరాడు. దాగానే అర్థించాడు ... లక్ష్మ వేనమామ కూతురు తానికిని వివాహంచేసుకున్నాడు. మారవయ్య భార్య మాటవ్రకారం కోటీశ్వరుడిగా దర్పం వెలిగిస్తున్న ఒక వ్యక్తికి తన కుమార్తె వివాహం జరిపించాడు.

తర్వాత విజయ తెలుసుకున్న మారవయ్య అస్తి అంతా పెద్దకొడుకు లక్ష్మ పేర వ్రాసి కన్నుమూశారు. చెల్లెలు కాపురం చక్కదిద్ది దానికి ఆయింటి బాధ్యతను నెత్తిన వేసుకున్న లక్ష్మ అమాయకత్వాన్ని, విండలపు గుర్తించక ... అత్త ప్రతిజ్ఞ నెగ్గింది కోడలు వచ్చి కాళ్లు పట్టుకుంది.

లేడీస్ సెంటిమెంట్‌గల యీ చిత్రం పంచి చెడుగులకు ప్రాతినిధ్యం వహించే పాత్రలతో తుదికంటా పగవుగానే నడుస్తుంది.

పాత్రల సృష్టిలో, వాటిని ఎన్నికలో చిత్రీకరణలో ద్రిద్ద కనబరిచారు దర్శకులు.

అత్తగా హేమలత కోడలు సుందరమ్మగా సూర్యకాంతం, మాధవయ్యగా రావి కొండల రావు, కోటీశ్వరుడుగా నాగభూషణం, అతని తల్లిగా చాయాదేవి పాత్రోచితంగా నటించారు.

వర్తమాన తార దశ దాటి తారగా వర్ధిల్లు తున్న కుమారి వాణిశ్రీ తన పాత్రకు వన్నె తెచ్చారు. అల్లరి పిల్లలుగా, అణకువగల ఇల్లాలిగా, ఆత్మాభిమానంగల అతివగా భిన్న భిన్న సన్నివేశాలలో చక్కని నటనను కనబరిచింది.

వర్తమాన తార మణిమాల సాంప్రదాయాలకు, సంస్కృతికి ప్రాతినిధ్యం వహించే ఆదవడుచుగా రాణించింది.

పల్లెటూరి యువకునిగా, బాధ్యత నెరిగిన విద్యగా కృష్ణ, గానాబంతో పెరిగిన ట్విస్ట్ డాన్సుల నడకలతో అప్రయోజకుడైన యువకునిగా రంధ్రమోహన్ నటించాడు.

ఇక హాస్యం : కోట్టుపక్షి అల్లు రామలింగయ్య. వ్యయాన సుందరమ్మ కు అన్నయ్య, తన ఏకైక పుత్రికను సుందరమ్మ కొడుక్కిచ్చి అందం మెక్కాలను తున్నాడు. అయితే వ్రక్క ఇంటిలోని రాత్రి దాను అపిల్లని కాస్తా బుట్టలో వేసుకున్నాడు. ప్రధాన కథను అడ్డుగాని రీతిగా హాస్యరస సన్నివేశాల చిత్రీకరణ జరిగింది.

వృద్ధురాలైన తల్లిగా నిర్మల. కోడలుగా నూతన నటి లీలా రాణి పాత్రోచితంగా నటించారు.

అత్తలూ - కోడళ్లు సహజంగా ఇంటిళ్లపాదినీ ఆకర్షిస్తుంది.

ఆత్రేయ, వి. నారాయణరెడ్డి రచించిన అలరు పాటలు బాగున్నాయి. కె. వి. మహదేవన్ బాణీలను ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, స్వర్ణలత, ఎల్. ఆర్. ఈశ్వరి గానం చేశారు.

నిర్మాతలు : కె. సుబ్బిరెడ్డి, నారాయణ సుబ్బాయుడు, జె. ఎ. రామసుబ్బయ్యశెట్టి, దర్శకత్వం - పి. చంద్రశేఖరరెడ్డి.

అందరిలో ఈ చిత్రం శ్రీ కుమార స్వామి పిక్చర్స్ద్వారా విడుదల అయింది.

—మసూరా



సమకాలీన సమస్యలపై చిత్ర నిర్మాణం

'విచిత్రదాంపత్యం'నిర్మాతచిన్న పరెడ్డివివరణ

చక్కని కథతోపాటు, సమకాలీన సమస్యలపై తీసే చిత్రాలు నిజయవంత మౌతాయని విశ్వసిస్తున్నానని, ధైర్యంతో అలాంటి చిత్రాలు తీస్తానని విజయవాడలో జరిగిన పత్రికారచయితల గోష్ఠిలో 'విచిత్ర దాంపత్యం' చిత్రనిర్మాత శ్రీ పి. చిన్నపరెడ్డి చెప్పారు.

'నేనూ మనిషినే' చిత్రంలో గుమ్మడి

సతీ అనసూయ షూటింగ్ పూర్తి

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్ ప్రైజెస్‌వారి తొలి తెలుగుచిత్రం "సతీ అనసూయ" షూటింగ్ పూర్తి అయింది. తుది మినహా అన్ని సన్నివేశాలు సంతరించుకొంటున్న యీ ఈస్ట్‌మన్ రంగుల చిత్రం అతి త్వరలోనే రాజశ్రీవారిద్వారావిడుదలకానున్నది.

నవ్యంగాను, విశిష్టంగా నిర్మించబడిన చిత్రంలో అనసూయగా శ్రీమతిజమున, అత్రిగా శ్రీకాంతారావు, నారదుడుగా శ్రీభోజన్‌దాబు నర్మదగా కాదంబోటాబోటీలమైన నటించి ప్రతిభావంతమైన నటనప్రదర్శించారు.

శ్రీ వి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో తయారయిన యీ చిత్రానికి శ్రీ ఆదినారాయణరావు సంగీతం సమకూర్చారు. ఛాయాగ్రహణం శ్రీకాంత్, మాటలు సముద్రాల జూనియర్, పాటలు డాక్టర్ సి. నారాయణ రెడ్డి, కొసరాజు, ఆరుద్ర, దాశరథి, సముద్రాల జూనియర్ ప్రభృతులు. నిర్మాణ నిర్వహణ శ్రీ రామ్‌దొర్, నిర్మాతలు శ్రీకాంత్‌సహితులు అండ్ శ్రీకాంత్ ఎసోసియేట్స్.

కటీపతంగ్ ఏప్రిల్ 23 విడుదల

దర్శక నిర్మాత శక్తి సామంత శక్తి ఫిలింస్ బ్యానర్ క్రింద ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించినహిందీచిత్రం 'కటీపతంగ్' ఈనెల 23 న విడుదల కానున్నది.

కథానాయిక మాధవిగా అశాఖరేఖ్. ఆమెను ప్రేమించిన కమల్‌గా మ్యూజిక్ డైరక్టర్ రాజేష్‌ఖన్నా నటించిన ఈ చిత్రానికి హిందీ సారస్వత రంగంలో అద్భుత సంచలనం కలిగించి ఒక నెలలో లక్ష ప్రతులు అమ్ముయిన గుల్షన్ నందా నవల ఆధారం. ఆశా రాజేష్‌లతోపాటు ప్రేమ్‌చోప్రా, మదన్ పురి, బిందుజమేరి, సులోచన, సజీవ్‌కుమార్, చంద్రశేఖర్, మొహమూద్ జూనియర్‌లు కూడా నటించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే గుల్షన్ నందా, మాటలు వజేంద్రగౌర్, పాటలు ఆనంద్‌బక్షి వ్రాయగా రాహుల్‌దేవ్ బర్మన్ సంగీతం సమకూర్చాడు. శక్తి సామంత దర్శకుడు. నిర్మాత కూడా. శ్రీ వెంకటరమణా పిక్చర్స్ వారి ద్వారా ఆంధ్రలో ఈ చిత్రం విడుదలౌతుంది.

'రివాల్వర్ రాణి' చిత్రంలో విజయలలిత

దాదాపుపూర్తయిన రివాల్వర్ రాణి

రవి చిత్ర ఫిల్మ్స్ వారి "రివాల్వర్‌రాణి" దాదాపు పూర్తయింది. మార్చి మొదటి వారంలో యూనిట్ సమీపంలో వారం రోజులపాటు నూటయిందరి బలగంతో అవుట్ డోర్ షూటింగ్ జరిగింది. అత్యద్భుతమైన దృశ్యాన్ని స్వాధీనపరిచారు. అమోఘమైన ముష్టి యుద్ధాలు, కత్తి పోరాటాలు చిత్రీకరింప బడ్డాయి.

విజయలలిత, రివాల్వర్‌రాణిగా కనిపిస్తుంది.

విజయశ్రీ, కవిత, జయశ్రీ టి సత్యనారాయణ, చంద్రమోహన్, ఎస్. వి. రామదాసు, జగ్గారావు, రావు గోపాలరావు తదితరులు పాల్గొంటున్నారు. కథ: శ్రీమతి వై. ఎనంతి, మాటలు పాటలు: ఆరుద్ర, ఛాయాగ్రహణం దేవరాజ్. సంగీతం: సత్యం-దర్శకుడు: కె. వి. యస్. కుటుంబరావు...నిర్మాత వై. వి రావ్.

"కటీపతంగ్" చిత్రంలో ఆశాఖరేఖ్, బిందు

హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోస్‌లో యిటీవల ఏర్పాటయిన "దసరా బుల్లోడు" చిత్ర ప్రత్యేక ప్రదర్శనకు శ్రీమతి సరస్వతీదాయిగిరి విచ్చేసిన సందర్భంగా తీసిన ఫొటో. సారథీ స్టూడియోస్ డైరెక్టర్ శ్రీ జి. డి. ప్రసాదరావు స్వాగతమిచ్చారు.

పట్టిందల్లా బంగారం

అప్పారావు. దుర్గమ్మ బంగారు బాబు మాట మీరి భారతి బంగారు బాబు ల పెళ్ళి విషయం ఇంగారుడాబు తరిచండ్రుంతో గుల్లాడడానికి వెళ్ళి, అక్కడ అవమానం పొంది అవేదనతో తిరిగి వచ్చారు.

"అబ్బాయిమాటలనమ్మేమిపెళ్ళాంబిక్కడ ఇన్ని ప్రగల్భాలు పలికినవాడు వాళ్ళమ్మా నాన్నల ముందు చేనూకాడూ అనకుండా తప్పుకున్నాడు."

రెండురక్షల వరకట్నం వదలుకొంటాడా? అ చేశంతో ఏవో అన్నాడు అవరణలోకి వచ్చినప్పుడు వెనకొడాడు!

అప్పుడే అక్కడకు వచ్చిన కూతురు భారతిని చూసి దుర్గమ్మ ఆవేదన మరీ ఎక్కువైంది.

ఈ నన్నివేశం శ్రీలక్ష్మి పిక్చర్స్ వారి "పట్టిందల్లా బంగారం" చిత్రంలో విది

వెరసభరితమైన ఈ చిత్రంలో తలం బంగారుదాబుగా, రాజశ్రీ భారతిగా నటిం చారు. దర్శకుడు జి. వి. ఆర్. శేషగిరిరావు. సమర్పణ లోట సుబ్బారావు. నిర్మాత శ్రీ వి. వెంకటరత్నం.

'సువ్వుత్తుడు' చిత్రంలో అక్కినేని



గూరిశేషు కంబైన్స్‌వారి చిత్రంలో ఒక సన్నివేశం

గూరి-శేషు కంబైన్స్ ప్రథమ చిత్రం

'ఓటి కుండకు మోత ఎక్కువ - ఒట్టి గొడ్డుకు అరువెక్కువ' అంటారు. అలాగే ఓడిపోయిన అభ్యర్థికి పౌరుషం ఎక్కువ అన్నది రూఢి. పందాయకీ ప్రెసిడెంటు గిరికి, పావయ్యతో పోటీచేసి ఓడిపోయిన భూషయ్యకు ఆ రూఢి అక్షరాలా వర్తిస్తుంది. ఇప్పుడు గాకపోయినా, వచ్చే ఎన్నికల్లో బనా, పావయ్యను గద్దెదించి తను అ 'కీర్తిం' పెట్టుకో పోతానా అని భూషయ్య ఆశ. అందుకు అహర్నిశం ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు. భూషయ్య అడుగుమీద కూచుని బోగాలు పొగాకు మాటులో రాజకీయ చదరంగంలో ఏత్తుకు పై ఎత్తులు ఆలోచిస్తున్నాడు. ఏ ఎండకా గొడుగు పట్టే మల్లయ్య వచ్చి చేరాడు అరుగుమీద. చుట్ట ముట్టించిన మల్లయ్యను చూసి భూషయ్య గ్రామ రాజకీయ కుతంత్రాన్ని బైటపడనివ్వకుండ...

మల్లయ్యా, పరిగ్గా లెక్కేసి చెప్పు-ఇంకా ఎన్నాళ్ళుంటుంది యీ పాపిగాడి పంచాయతీ పరిపాలన" కడుపు మంటలో అడిగాడు భూషయ్య.

"రూలు ప్రకారం చెప్పాలంటే వుంటుంది ఒక సంవత్సరం మూ మూ లు గా రూల్స్ మారితే చెప్పలేం" ప్రతి మాటకి 'రూలు' ముందు కలిపి మాట్లాడే మల్లయ్య సమాధానం చెప్పాడు,

"అవునా, కళ్ల మూసుకుని యేడాది గడిపే స్తే ఆ తర్వాత నేనే ప్రెసిడెంటు. ఏమిటీ డాడిగొప్ప" అన్నాడు భూషయ్య. అప్పుడే తను ప్రెసిడెంటు అయిపోయినట్టు సంబర పడుతూ.

"నువ్వన్నది రూలే అనుకో. కాని అవ తల ఆ పావయ్య అసాధ్యపు ముండాకొడుకే. పోయినసారి ఓటుకు ఇరవై యిచ్చాడు. యాసారి ముప్పై అంటాడు"

భూషయ్య గాలిమేడలు పునాదిలోనే ఒక రాతిని మెల్లిగా కదిలించాడు మల్లయ్య. ఆ మాటతో భూషయ్యకు ఎక్కిడలేని రోష మొచ్చింది. 'నేను నెలభై అంటాను సరా' అన్నాడు. తనేమీ అంత చేతకాని వాడు కానన్నట్టు.

ఈ సన్నివేశం గూరి - శేషు కంబైన్స్ వారు నిర్మిస్తున్న చిత్రంలోనిది.

జగ్గయ్యా, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, కృష్ణంరాజు, శేషగిరిరావు, విజయ నిర్మల, సూర్యకాంతం, నందమూరి తారకరామారావు, పుష్పకుమారి, జూ. ధనుమతి, మాస్టర్స్ రాజారామమోహనరావు, మొదలగువారు. ప్రధానభూమికలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి కథ గూరి - శేషు కంబైన్స్‌వారి యూనిట్ నిర్వహించగా అదివిష్ణు నందా షణంలను సమకూర్చారు, కెమెరా: స్వామి సంగీతం: సత్యం, నిర్వహణ: ఎస్. రాజ నారాయణ. దర్శకత్వం: వరప్రసాదరావు, నిర్మాత: ఎస్. వి. నరసింహారావు. నవయుగ వారు ఈ చిత్రాన్ని ఆంధ్రలోవిడుదలచేస్తారు.

'రైతుబిడ్డ' చిత్రంలో శాంతకుమారి

సత్య చిత్ర

సత్యచిత్ర అనే కొత్తసంస్థ - తన తొలి ప్రయత్నంగా ఒక చక్కని కుటుంబ కథా చిత్రాన్ని మార్చి 15 వ తేదీ ఉదయం 10 గంటలకు వాహినీ స్టూడియోలోని మొదటి ఫ్లోర్‌లో ఆరంభించింది. శ్రీ వి. నాగిరెడ్డి క్లాప్ చేయగా, శ్రీ వి. శివరామ కృష్ణయ్య (లక్ష్మీ ఫిలింస్) కెమేరా స్విచ్ ఆన్ చేశారు. ముహూర్తపు షాట్‌లో శ్రీమతి జమున పార్థ న్నారు.

ప్రారంభానికి చలన చిత్ర పరిశ్రమపై నెందిన అనేకమంది ప్రముఖులు హాజరయి నిర్మాతలను అభినందించారు. ఈ చిత్ర దేవన్: దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశ రావు: నిర్మాతలు: యస్. వి. వి. సత్యనారాయణ, ముఖ్య అతిథులను పుష్ప మాలాంకృతులను చేసిన అనంతరం షూటింగ్ ప్రారంభం అయింది.

భోధన్‌బాబు దిగ్ప్రాతినిధ్యం చేస్తున్న ఈ చిత్రంలో జమున, రంగనాథ్, నాగ భూషణం, నటిస్తున్నారు.

కథ: శ్రీమతి కొవిలిపాటి విజయలక్ష్మి: సంభాషణలు: ఎస్. అర్. నంది: పాటలు: ఆచార్య ఆత్రేయ: సంగీతం: కె. వి. మహదేవన్: దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు: నిర్మాతలు: యస్. వి. వి. సత్యనారాయణ, ముఖ్య అతిథులను పుష్ప మాలాంకృతులను చేసిన అనంతరం షూటింగ్ ప్రారంభం అయింది.

భోధన్‌బాబు దిగ్ప్రాతినిధ్యం చేస్తున్న ఈ చిత్రంలో జమున, రంగనాథ్, నాగభూషణం, నటిస్తున్నారు.

కథ: శ్రీమతి కొవిలిపాటి విజయలక్ష్మి: సంభాషణలు: ఎస్. అర్. నంది: పాటలు: ఆచార్య ఆత్రేయ: సంగీతం: కె. వి. మహదేవన్: దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు: నిర్మాతలు: యస్. వి. వి. సత్యనారాయణ, ఎ. సూర్యనారాయణ.

ఆంధ్రవజేశ్‌లో లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలయ్యే యీ చిత్రాని కి మొదటి షూటింగ్ షెడ్యూల్‌లో అయిదు రోజుల రం చిత్రంలో జమున, తండ్రికి, నాగ

సత్యచిత్ర తొలిచిత్రానికి ప్రారంభోత్సవం జరిగినప్పుడు దృశ్యం. శ్రీ శివరామ కృష్ణయ్య (లక్ష్మీ ఫిలింస్) స్విచ్ ఆన్ చేశారు. శ్రీ వి. నాగిరెడ్డి క్లాప్ కొట్టారు. నటి శ్రీమతి జమునకూడా ఈ దృశ్యంలో వున్నారు.

'ఆనంద నిలయం' చిత్రంలో చలం, వాణిశ్రీ

చిత్ర సమీక్ష

ఆనంద నిలయం

డబ్బు కక్కుర్తితో కన్నబిడ్డల భవిష్యత్తునే కాలదన్ని కర్కశంగా ప్రవర్తించిన తండ్రిని ఎదిరించి తాము ప్రేమించినవారినే పెండ్లాడి తమ యింటిని ఆనందనిలయం చేసుకున్న ఆ తండ్రిబిడ్డల కథాచిత్రమే మెయిన్‌స్ట్రీమ్ పిక్చర్స్ 'ఆనందనిలయం.'

కథ వివానంలోనూ, చిత్రీకరణలోనూ పాత పక్కిలో కొంత కొత్తదనం తోడించి ధనాలోని కర్కశత్వాన్ని, ప్రేమలోని పవిత్రతను చక్కగా చిత్రీకరించారు.

ధనమే దైవంగా భావించి అది తన బిడ్డల కోసమే సంపాదిస్తున్నప్పటికీ వారి భవిష్యత్తు గురించి మాత్రం ఆలోచించలేక పోయాడు వడ్డీ వ్యాపారి భద్రయ్య. కమీషన్ కోసం కక్కుర్తి పడిన కామయ్య అప్పు కావలసిన అధాగ్యములను తెచ్చి భద్రయ్యకు అప్పగిస్తూంటాడు. వీరి తతంగ మంతా తెరనిండా ఎమరు చెప్పలేక దిలాసాగా తిరుగుతూంటారు భద్రయ్య కొడుకు మూర్తి, కూతురు వనజ.

మూర్తి సరోజ అనే అమ్మాయిని, వనజ మూర్తి స్నేహితుడైన డాక్టర్ ఆనంద్‌ను ప్రేమించారు.

కాని సరోజ చదువుకోసం తన తల్లి యిల్లు తాకట్టుపెట్టిన సంగతి ఆ యిల్లు భద్రయ్య చరోకారి స్వాధీనం చేయడోయే వరకు సరోజకుగానీ మూర్తికిగానీ తెలియదు. అసలు విషయం తెలియని సరోజ మూర్తిని అపార్థం చేసుకుంది.

కోర్టులో దొంగసాక్ష్యాలిచ్చే సాక్ష్యాల సాంబయ్యకు అసుకోకుండా దొంగసొమ్ముచ్చి పడటంతో లక్షాధికారి రయ్యాడు. ఆనంగతి కని పెట్టిన కామయ్య తన కమీషనుకోసం చేసిన దురాలోచనకు దానుడయ్యాడు భద్రయ్య. ధనతో తన కూతురును సాంబయ్యతో పెళ్ళి నిశ్చయిస్తాడు.

మూర్తి తండ్రితో తగవుపడి యిల్లు విడిచి వెళ్తాడు, వనజను మాత్రం శర్పంచి పాడు కన్న తండ్రి భద్రయ్య. కానీ గతము పెర్లయిన వనజ ఎని మనిషి సహాయంతో బయటపడి ఆనంద్ దగ్గరకు చేరింది. ఆనంద్ ఆ సమయంలో పెళ్ళికి యిద్ద గిందక పోవటంతో "నిన్ను కాళ్ళు చేతులు కట్టించి తెప్పించి నీ చేత తాళి కట్టించుకుంటానని ప్రతిజ్ఞ చేసి తాను వేసుకున్న ప్లాను ప్రకారం సాంబయ్యనే ఆశ్ర యించిన వనజ ఆనంద్‌నెలా పెళ్ళాడుతుంది? ఆమె ప్లాను ఏమిటి? సరోజమూర్తి కలుసుకుంటారా? అన్న ప్రశ్నలకు ఆనంద్ భాగవతార్ కలిగించేటు చిత్రం చివర నన్ని వేశంలోనే సమాధానాలు లభిస్తాయి.

భద్రయ్యగా రేలంగి, కమిషన్ కామయ్యగా రమణారెడ్డి, సాక్ష్యాల సాంబయ్యగా రాజనాల యెంతో సహజంగా నటించారు. "గుడ్డో గుడ్డు" అంటూ రాజనాల ప్రేక్షకులను నవ్వించి కవ్విస్తాడు కూడా.

మూర్తిగా కాంతారావు, ఆనంద్‌గా చలం, సరోజగా కృష్ణకుమారి పాత్రోచితంగా నటించారు. వనజగా వాణిశ్రీ గడుసుతనంతో పాటు కొంచెతనం కూడా చక్కగా ప్రదర్శిస్తూ చలాకీగా నటించింది.

తోడు దొంగలు ఉత్తర, దక్షిణాలుగా రాజబాబు, బాలకృష్ణ వెనకటి తరహా హాస్యంతో కనిపిస్తారు.

నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, కె. జి. ఆర్ శర్మ వ్రాసిన పాటలు, వాటికి పెండ్యాల కూర్చినబాణీలు చాలాబాగున్నాయి. కె.జి.ఆర్. శర్మ, బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు కూర్చారు

ఇంకా బాలసరస్వతి, హేమలత తదితరులు నటించిన ఈ చిత్రంలో విజయలలిత కూడా కనిపిస్తుంది స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ది ఎస్. నారాయణ నిర్వహణలో జి వెంకటరత్నం కథా చిత్రాన్ని మార్చి 15 వ తేదీ ఉదయం 8 గంటలకు వాహినీ స్టూడియోలోని మొదటి ఫ్లోర్‌లో ఆరంభించింది. శ్రీ వి, నాగిరెడ్డి క్లాప్ చేయగా, శ్రీ వి. శివరామ కృష్ణయ్య (లక్ష్మీ ఫిలింస్) కెమేరా స్విచ్ ఆన్ చేశారు. ముహూర్తపు షాట్‌లో శ్రీమతి జమున పార్థ న్నారు.

— యస్వీ

పెకింగ్ ధోరణుల పై మాస్కో విమర్శ

మాస్కో, ఏప్రిల్ 16

ఇటీవల చైనా-అమెరికా సంబంధాలలో వచ్చిన కొత్తపరిణామాలపట్లమాస్కోవర్గాలు పందేహం ప్యక్తం చేశాయి.

వియత్నాం సమస్యపై అమెరికాలో ఏపు ర్భంలకు గురవుతున్న అధ్యక్షుడు నిక్సన్‌ను కాపాడే ఉద్దేశంతో చైనా ఈ కొత్త వైఖరి నవలంబిస్తున్నదని వాషింగ్టన్‌లోని టాస్ విలేకరి రాస్తున్నాడు.

చైనాకు రాక పోకలు జరపడంలోనూ, వాణిజ్య కార్యకలాపాలు కొనసాగించడంలోనూ అమెరికా ప్రభుత్వం ఆంక్షలు సడలించినది, అంతే కాని చైనాను వెళ్ళుతున్న నౌకలకు ఇంధన సౌకర్యాలు కలిగించడంలో కూడా అమెరికా ఆంక్షలు తొలగించిందని పేర్కొంటూ, అయితే అమెరికా సామ్రాజ్యవాదాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్న ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా, క్యూబాలను వెళ్ళుతున్న నౌకలను పెట్రోలు సరఫరాపై విధించిన నిషేధాన్ని అమెరికా ప్రభుత్వం సడలించక పోవడం గమనార్హమని టాస్ స్పష్టీకరించింది.

అమెరికావిట్ల ఇటీవల చైనా ప్రదర్శించిన సామరస్య ధోరణికి ప్రతిగా పెకింగ్‌పట్ల అమెరికా కూడా అదేరకమైన కోరణి ప్రదర్శిస్తున్నదని అమెరికన్ బ్యూరోక్రటిక్ వర్గాలు ప్రయరించాయని టాస్ పేర్కొన్నది.

ముఖ్యంగా కాంబోడియా, లావోస్‌లపై అమెరికా దూక్రమణ చర్యలు తీసుకున్న వ్యుడు చైనా అవలంబించిన వైఖరికి ప్రతిగా ఇన్నుడు అమెరికా ఈ సామరస్య ధోరణి చూపుతున్నదని అమెరికన్ బూర్జువా వర్గాలు పేర్కొన్నట్లు టాస్ వివరించింది.

లావోస్‌పై అమెరికా దాడి చేసినప్పుడు చైనాచేసిన హెచ్చరిక చిత్తచుద్ధితో కూడినది ఎంతమాత్రంకాదని టాస్ విమర్శించింది.

పెకింగ్‌కు వచ్చిన అమెరికా విలేకరుల తోను, క్రీడాకారుల బృందంతోనూ చైనా ప్రధాని చౌ-ఎన్-లై ప్రసంగిస్తూ చెప్పిన మాటలను, న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయంలోని వాక్యాలను కూడా టాస్ ఉటంకించింది.

"నిక్సన్ వియత్నాంవిధానాన్నివ్యతిరేకించే వాపు వాషింగ్టన్‌లో పెద్దవత్తున ప్రదర్శనలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న ఠీ తరుణంలో చైనా - అమెరికా ప్రజల మధ్య కొత్తదశ్రప్రారంభమైనదనిప్రధానిచౌ-ఎన్-లై ప్రకటించడం ద్వారా చైనీయులు గొప్ప విజ్ఞత చూపించారని న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయంలో పేర్కొన్నట్లు టాస్ తెలిపింది.

ఈ విషయంలో నిక్సన్‌కు చౌ-ఎన్-లై గొప్ప నేవ చేశారనడంలో ఎంతమాత్రం సందేహం లేదని ఆ సంపాదకీయం పేర్కొన్నట్లుకూడా టాస్ తెలిపింది.

తమ అంతరంగిక వ్యవహారాలలో చైనా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ప్రజలు చేస్తున్న విమర్శలు పెద్దు పెరిగిన సమయంతోనే చైనా-అమెరికా సంబంధాలలో కొత్త పరిణామాలు కలగడం గమనార్హమని టాస్ వివరించింది.

పాక్ సేనచే పట్టణాల స్వాధీనం

అగర్తలా, ఏప్రిల్ 16

బంగ్లాదేశ్ ప్రభుత్వ సేనల అధీనంలో వున్న పట్టణాలను తిరిగి తమ అధీనంలోకి తెచ్చుకొనేందుకై పశ్చిమ పాక్ అధికారులు సైన్యం, నావికా, విమాన దళాలను కలో న్మెంట్‌ల నుండి వెలుపలికి తెచ్చారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం తన తాత్కాలిక రాజధానిని బౌదంగానుండి గుర్తు తెలియని వేరే ప్రదేశానికి తరలించినని తెలుస్తున్నది

బౌదంగాపైన, పట్టణం చుట్టుప్రక్కల ప్రాంతాలపైన పాకిస్తాన్ జెట్ విమానాలు బాంబుదాడులు చేసినందున బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ చర్యను తీసుకొన్నట్లుతెలుస్తున్నది. పశ్చిమ రంగంలో కుస్తియా, రాజషాహి పట్టణాలనుగూడ విప్లవ యోధులనుండి పాక్ సైన్యం స్వాధీనం చేసుకున్నది,

తూర్పురంగంలో ద్రవ్మాన్ బరియా, అఖౌరా మధ్యగల మహాబ్‌పూర్ బ్రిడ్జిని పేల్చివేసి బంగ్లాసేనలు వ్యూహాత్మక గణనీయమైన విజయాన్ని సాధించాయి. ఈ బ్రిడ్జిని పేల్చివేయటంవలన ద్రవ్మాన్ బరియా, అఖౌరామధ్య పాక్ సేనలకు సంబంధాలు తెగిపోయాయి.

50 మంది పౌరుల మృతి

బౌదంగా, పరిసర ప్రాంతాలపై పాక్ జెట్ విమానాలు నాపాం బాంబులను జరిపించాయి. ఈ బాంబుల దాడి ఫలితంగా 50 మంది అసాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 100 మంది తీవ్రంగా గాయపడ్డారు. 20 గ్రామాలు సమూలంగా నాశనమయ్యాయి.

పౌరులను, పశువులను గురిచూసికాల్చుతూ జాబర్ జెట్ విమానాలు విహరించాయని బంగ్లాదేశ్‌లోని మెహెర్‌పూర్‌నుండి యు.ఎన్. ఐ. విలేకరి తెలుపుతున్నాడు.

పాక్ సైనికులు కర్‌నొగాంక్‌ను ఆక్రమించి బౌదంగావైపుగా పయనిస్తున్నారని అవామీలీగ్‌కు చెందిన ఒకరు తెల్పారు.

జెస్సూర్ జిల్లాలో నేడు గూడా బాంబు దాడులు తీవ్రంగా జరిగాయి.

నరసంచారంలేని సిల్హెట్

సిల్హెట్ పట్టణంలో ఒక్క పౌరుడుగూడా లేడని తెలుస్తున్నది.

పట్టణం పొరిమేర్ల ప్రాంతాలలో పోరాటం జరుగుతున్నది,

శత్రువులతో గూడిన పెక్కు పాకిస్తాన్ పడవలను ఓన్నగయోధులు నేడు స్వాధీనం చేసుకున్నారు.

పాక్ సైన్యం కొన్ని పట్టణాలను తిరిగి స్వాధీనం చేసుకొన్నప్పటికీ, గ్రామాలలోకి చొచ్చుకువెళ్ళలేక పోతున్నది. విమానాల సహాయం వున్నప్పటికీ సాధ్యంగావటంలేదు,

మార్షల్‌లా అధికార ఆదేశాలు

నైలు, రోడ్డుమార్గాలను కాపాడాలని

గౌహతి, ఏప్రిల్ 17

తమ తమ ప్రాంతాలలోని రోడ్లను, రైలు మార్గాలను, వంతెనలను, విముక్తి సేనలు ధ్వంసం చేయకుండా కాపాడాలని, మున్సిపాలిటీ, యూనియన్, పట్టణ సంఘాలకు తూర్పు బెంగాల్ మార్షల్ లా అధికారులు ఆదేశించారని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

అయా సంఘాల సభ్యులు బాధ్యతలను వారికి తిరిగి గుర్తు చేసేనిమిత్తం ఈ ఆదేశాలు యివ్వటం జరిగిందని పాక్ రేడియో నెటి ఉదయం ప్రకటించింది.

సూరూర్ అమీన్ నాయకత్వాన 17 మంది సభ్యులు గల కేంద్ర శాంతి సంఘం ఢాకాలో గవర్నర్‌ను కలుసుకొని, తూర్పుబెంగాల్‌లో శాంతిభద్రతలను మెరుగు పరచటంలో ఎదురౌతున్న చిక్కులను వివరించి పేర్కొన్నది. శాంతిభద్రతలను మెరుగు పరచటంలో బెంగాల్ ప్రజలు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించటానికి తగిన చర్యలు తీసుకుంటామని గవర్నర్ శాంతి సంఘానికి హామీయిచ్చారని తెలిపింది.

ఢాకాలో కర్ఫ్యూను 90 నిమిషాలపాటు సడలించటం జరిగిందని తెలియజేసింది.

బంగ్లాదేశ్ నుండి లక్షమంది భారత్‌కు

అగర్తలా, ఏప్రిల్ 17

బంగ్లా దేశ్ నుండి లక్ష మంది ప్రజలు త్రిపురలో ప్రవేశించారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శ్రీ ఐ. పి. గుప్తా నేడిక్కడ తెలియజేశారు.

పాకిస్తాన్ కవ్వింపు చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

పాకిస్తాన్ ప్రభుత్వం గిరిజన ప్రజలకు ఆయుధాలను అందచేసి, భారత సరిహద్దులపై దాడులు జరుపవలసిందిగా పురి కొల్పుతున్నట్లు తెలుస్తున్నది.

1965 లో మాదిరిగానే, భారత సరిహద్దులపై దాడి చేయటానికి తాము సంసిద్ధంగా వున్నామని బెలూచిస్తాన్‌కు చెందిన గిరిజన నాయకులు ప్రకటించినట్లు పాకిస్తాన్ రేడియో నేడు పేర్కొన్నది.

1965లో భారత-పాక్ యుద్ధం ప్రారంభం కావటానికి ముందు పాకిస్తాన్ ఇదే విధమైన ప్రకటనలు చేసింది.

గిరిజన నాయకులు యార్ మొహమ్మద్ ఖాన్, మొహమ్మద్ ఖరీమ్ ఖాన్‌లు, భారత్‌పై దాడి చేయటానికి పూర్తిగా సహకరించడ గలమనితెలిపినట్లుపాక్ రేడియోప్రకటించింది.

జమాయత్ ప్రధాన కార్యదర్శి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

బంగ్లాదేశ్ ప్రజలపై ఎత్తిపు పాకిస్తాన్ సైన్యం జరుపుతున్న అత్యాచారాలు సభ్య మానవాళిని కలచివేస్తున్నాయని, జమాయత్ ఉలేహింద్ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యుడు మౌలానా అసాద్ మదానీ నేడిక్కడ అన్నాడు.

మౌలానా బక్రఅరబ్ రిబ్లిక్‌లో మూడు వారాలపాటు పర్యటించి నేడిక్కడకు చేరుకున్నాడు.

మౌలానా నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ తూర్పు బెంగాల్ ఘటనలవట్ల తీవ్ర అందోళనను వెల్ల డించాడు.

ఖైదీలచే బలవంతంగా లూటీ

అనంతరం కాల్చివేత

అగర్తలా, ఏప్రిల్ 16

ప్రవందాన్ని మోసగించే ప్రయత్నంలో పాక్ సైనిక అధికారులు ఎలాంటి అక్రత్యాలకు పాల్పడుతున్నారో చిట్టగాంగ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసరి నే డిక్కడ వివరించారు.

పాక్ సైన్యాధికారులు ఒక పథకం ప్రకారం బంగ్లాదేశ్ జైళ్ళనుండి ఖైదీలను విడుదల చేస్తారు. విడుదలచేసిన అనంతరం వారిచేత షాపులను, ఆస్తులను లూటీ చేయిస్తారు. తుపాకులను వారికి గురిగాపెట్టి యీ లూటీలు చేయిస్తారు. లూటీ జరుగుతున్న సమయంలో ఫొటోలు తీస్తారు. లూటీ జరిగిన తర్వాత ఆ ఖైదీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేస్తారు.

లూటీ చేస్తుండగా తీసిన ఫొటోలను పాక్ పత్రికలలో ప్రకటించి, అవామీలీగ్ అనుచరులు లూటీ చేశారని ప్రచారిస్తారు.

లూటీ చేసేందుకు తిర స్కరించిన ఖైదీలను నిర్దాక్షిణ్యంగా ముందుగానే కాల్చి వేస్తారు.

ఢాకా రేడియో ప్రచారాల విజానిజాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

గత కొద్దిరోజులుగా ఢాకా రేడియో కేంద్రంనుండి పాక్ సైనిక వియంతలు చేస్తున్న ప్రకటన ఎటీలించినట్లయితే, బంగ్లాదేశ్ పట్టణాలపై పూర్తి అధిపత్యాన్ని సంపాదించామని సైనికాధికారులు చెప్తున్న ప్రకటనలు ఎంత బూటకమైనవో స్పష్టమౌతుంది.

నిర్దిశకాలంలోగా ఏన్నులను చెల్లించవలసిందిగా ప్రజలను ఆదేశిస్తూ మార్షల్‌లా అధికారులు ఢాకా రేడియో నుండి ప్రకటించారు.

ఈ ప్రకటనసుబట్టి చూచినట్లయితే, శాంతి అధికారం క్రింద వున్నాయని చెప్పుచున్న ప్రాంతాలలోకూడా పాక్ సైనికాధికారులు ప్రజలనుండి ఏన్నులను వసూలు చేయలేక పోతున్నారేది స్పష్టమౌతోంది.

సహాయ నిరాకరణ వుద్యమంలో భాగంగా ఏన్నులను నిరాకరించవలసిందిగా షేఖ్ముజిబుర్ రహమాన్ గత నెలలో ప్రజలకు విజ్ఞప్తి చేసిన విషయం పాఠకులకు విదితమే. బంగ్లాదేశ్ పేరుతో ప్రత్యేక బ్యాంకులో ఏన్నులను జమ చేయవలసిందిగా ఆయన కోరారు.

ఉద్యోగులందరూ పనులకు హాజరు కావలసిందిగా సైనికాధికారులు మరోప్రకటన చేశారు. పనులకు హాజరుకాకపోయినట్లయితే సైనిక కానూనం క్రింద శిక్షలు విధించడం జరుగుతుందని ప్రకటించారు. ఇప్పటివరకు ఠలాంటి ప్రకటనలు చేయటం యిది మూడవసారి.

ఈ ప్రకటనలను బట్టిమాస్తే, సైనికాధికారుల ప్రకటనలను పుస్కారిగులు లెక్కచేయటం లేదన్న విషయం స్పురిస్తున్నది.

సహాయనిరాకరణ వుద్యమం ప్రారంభించిన్నటి నుండి సైనికాధికారులు ఇలాంటి హెచ్చరికలను చేస్తూనే వున్నారు. ప్రజలు వాటిని దిక్కరిస్తూనే వున్నారు. పరిస్థితి ఇలా వున్నా, బంగ్లాదేశ్‌లో తమ అధికారం చెలామణీ అవుతున్నదని సైనిక అధికారికారులు బుకాయిస్తున్నారు.

ఢాకా, రాజషాహి, జెస్సోర్, కొమిల్లా నగరాలు తమ అధికారం క్రింద వున్నాయని ఒక వైపు ప్రకటిస్తూనే, ఈ నగరాలలో అన్ని పరిశ్రమలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు రేడియోద్వారా ప్రకటించారు.

సైన్ పేర్కొన్న పట్టణాలలో ఢాకా మినహా మిగతా పాక్ సైనికుల స్థావరినంలో లేవన్న విషయం ఈ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నాలుగు వంతెనలు, విమానాశ్రయం ధ్వంసం

బంగ్లాదేశ్ విముక్తి సేనలచే

గౌహతి, ఏప్రిల్ 17

బంగ్లాదేశ్ ఉత్తర రంగంలోని రంగపూర్ జిల్లాలో విముక్తి సేనలు ప్రధానమైన నాలుగు వంతెనలను కూల్చి వేశాయి.

ఈశాన్య రంగంలో పాక్ సైన్యాల స్వాధీనంలో గల ఒకే ఒక విమానాశ్రయాన్ని కూడా విముక్తి సేనలు ధ్వంసం చేశాయి.

పాక్ సైన్యాల విఫల యత్నం

మైమెన్ సింగ్ పట్టణాన్ని స్వాధీనం చేసుకొనేందుకు పాక్ సైన్యాలు చేసిన ప్రయత్నాలను విముక్తి సేనలు త్రిప్పి కొట్టాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

పట్టణాన్ని స్వాధీనం చేసి కొనేందుకు పాక్ సైన్యాలు ఎలుమార్లు ప్రయత్నించాయని అయితేవిముక్తిపై న్యాయి ఆ ప్రయత్నాలను వమ్ముచేయటమేకాక, పాక్ సైన్యాలకు భారీ నష్టాలను కలుగజేశాయని తెలుస్తున్నది. పాక్ సైనికులలో పలువురు వధించబడ్డారని తెలిసింది

ఉత్తర రంగంలోని రంగపూర్ జిల్లాలో విముక్తి సేనలు ప్రధానమైన నాలుగు వంతెనలను ధ్వంసంచేసి, పాక్ సైన్యాల కదలికను పూర్తిగా నిలిపివేశాయి

అటోనా సమీపంగల కీలకమైన బాయిలా వంతెనను పేల్చివేయటానికి విముక్తి సేనలు ప్రయత్నించాయని పాక్ రేడియో నేడు అంగీకరించింది. అయితే ఈ వంతెనను రెండు వారాల క్రితమే పేల్చివేసినట్లు విముక్తి సేనలు ప్రకటించాయి.

మూలుఘి కోర్ విమానాశ్రయం ధ్వంసం

బంగ్లాదేశ్ ఈశాన్యరంగంలో పాకిస్తాన్ సైనికులకు మిగిలివున్న ఒకేఒక విమానాశ్రయం షాలుఘికోర్‌ను ముక్తి సేనలు ధ్వంసం చేసినట్లు తెలుస్తున్నది.

విముక్తిసేనలు నేటి ఉదయంనుండి విమానాశ్రయంపై ఫిరంగి కాల్పులను జరిపాయి. విముక్తిసేనలు మూడువైపులనుండి విమానాశ్రయాన్నిచుట్టుముట్టి దాన్ని ధ్వంసం చేయగలిగాయి.

ఈ విమానాశ్రయంలో మొత్తం 800 మంది పాక్ సైనికులు వున్నారు. వీరంతా విముక్తి సేనల చక్రబంధంలో చిక్కుకొని వున్నారు.

సిల్హెట్ సమీపాగల యం. పి. కాలేజీ ప్రాంతంలో విముక్తి సేనల ధాటికి తట్టుకోలేక పాక్ సైనికులు పలాయనం చిత్తగించారు. పాక్ సైనికులు పలువురు వధించబడినట్లు తెలుస్తున్నది.

అంతకు ముందు విముక్తి సైన్యాలు సుర్మానది పైగల వంతెనను పేల్చివేశాయి.

పాక్ వినూన చూడిందో

ద్రవ్మాన్ బరియాపై పాకిస్తాన్ విమానాలు బాంబు దాడులు జరిపాయని తెలుస్తున్నది బాంబు దాడులతో పట్టణంలోని చాలా భాగం ధ్వంసమైపోయింది. మైమెన్‌షాహి పట్టణంపై కూడా పాక్ విమానాలు దాడులు జరిపాయి. పట్టణం చుట్టుగిరి గ్రామాలన్నింటిని పాక్ సైన్యాలు దగ్ధంచేశాయి.

అదనపు బలగాల రాక

ఇది ఇలా వుండగా పశ్చిమ పాకిస్తాన్‌నుండి రెండు నౌకలు సైన్యాన్ని తీసుకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ రెండు నౌకల్లోని సైన్యాలు బ్రాహ్మన్‌బారియాకు 15 కిలోమీటర్ల దూరంలో వున్న ఆషేగంజ్‌వద్ద దిగాయి. అయితే ఆ సైనికులు ఎటూకదలకుండా విముక్తి సైనికులు దాడులు జరుపుతున్నారు.

గంగాసాగర్‌నుండి పాక్ సేనల పలాయనం

అగర్తలా, ఏప్రిల్ 16

ఇక్కడికి 5 కిలో మీటర్ల దూరాన గంగాసాగర్ వద్ద 48 గంటల పాటు హోరాహోరీ పోరాటం జరిగిన తర్వాత పాకిస్తాన్ సైన్యాలు వెనక్కు తగ్గాయి. అటోనా సైన్యాధ్యక్షునకు వెళ్ళే కీలకమయిన వంతెనను వశం చేసుకోవడానికి ఈ భీకర పోరాటం జరిగింది.

ఢాకా - చిట్టగాంగ్ - సిల్హెట్‌లం మధ్య ప్రధానమైన రైల్వే కేంద్రం అటోనా. ఇక్కడ పోరాటంలో నష్టాల వివరాలు పూర్తిగా తెలియవు.

అయితే 300 మంది పాకిస్తాన్ సైనికులు 60 మంది విముక్తి యోధులు మరణించినట్లు అనధికార వార్త.

హుసానాదిపై వంతెన పేల్చివేత

హుసానాదిపై ఉన్న వంతెన పేల్చివేయబడిందని సరిహద్దు వార్త. నదిని దాటడానికి యత్నిస్తున్న పాకిస్తాన్ సేనలను విముక్తి యోధులు నిలవేశారు. ఎటూకదలలేని పాక్ సైనికులు తమకు సాయంచేయవలసిందిగా ప్రజలకు మొరపెట్టుకొన్నారు.

కాని ప్రజలలో ఒక్కడు కూడా పలకక పోవడంతో దిక్కుతోచని సైన్యం ఎప్పటి మాదిరిగా మోర్టారు కాల్పులు ప్రారంభించారు, ఇంకా నేటి సాయంత్రానికి కూడా అక్కడినుండి తుపాకి కాల్పుల శబ్దాలు వినబడుతున్నాయి.

కాన్పాప్రాంతంలో విముక్తిసేనలపై పాక్ సైన్యం దాడి జరిపిందని త్రిపురకు వచ్చిన కొందరు శరణార్థులు చెప్పారు. అక్కడ దాడి తర్వాత రోడ్డుకు ఇరు ప్రక్కలా ఉన్న గ్రామాలను దగ్ధం చేసుకుంటూ గంగాసాగర్ ప్రాంతం చేరుకున్నారు. మొత్తం ఉన్న 800 మంది సైనికులలో అత్యధికులు ట్రక్కులలో వచ్చారు. మరి కొందరు గన్‌బోట్‌లలో వచ్చారని కొందరు శరణార్థులు వివరించారు.

బొంబాయి ముస్లింల విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 16

బంగ్లాదేశ్‌లో పాకిస్తానీయుల భూతాన్ని అణచివేసేందుకు బక్రఈద్ సమితిపై వత్తిడి తీసుకురావలసిందిగా నగరంలోని ముస్లింలు భారత ప్రభుత్వానికి ఒక బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

మూకుమ్మడి హత్యాకాండను ఆపు చేయించటానికి పాక్‌పై వత్తిడి తీసుకు రావలసిందిగా కాంతికొమ్ము దేశాలకు ముఖ్యంగా ముస్లిం దేశాలకు ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ముస్లిం రక్షక కమిటీ ఎన్నుట చేసిన బహిరంగ సభలో ఒక తీర్మానం చేశారు.

జగోవికోతోరియాద్ చర్చలు కొనసాగింపు

మాస్కో, ఏప్రిల్ 16

ఆరవ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ నేడు కూడా సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోతో తమ చర్చలు కొనసాగించారని టాస్ ప్రకటించింది.

తుంగభద్ర పరిశ్రమ కార్మికుల సమ్మె

కార్మికమంత్రితో శ్రీ కపర్డి చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 16

కర్నూలులోని తుంగభద్ర పరిశ్రమలలోని 1000 మంది కార్మికులు గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న విషయమై ఎ. పి. టి. యు. సి. కార్యవర్గి శ్రీ కపర్డి రాష్ట్ర కార్మిక మంత్రిని కలుసుకుని వివరించారు.

కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు పోరాటం జరుపుతున్నట్లు మంత్రి అంగీకరించారు.

నామమాత్రపువ్వుక్క ఒప్పందం బయిల్చేందుకు లేబర్ కమిషనర్ ఎన్నాటుచేసిన సమావేశానికి యాజమాన్యం గైరహాజరవటాన్ని శ్రీ కపర్డి మంత్రికి వివరించారు.

ఈ విషయాన్ని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకుంటామని మంత్రి హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

కడపజిల్లాలో హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 16

కడపజిల్లా, పులివెందుల తాలూకా పెద్దకుడాల గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి అనే వ్యక్తిపై నిన్న ప్రత్యర్థివర్గానికి చెందిన ఏడుగురు వ్యక్తులు అయిదాలతో దాడిచేసి హత్యచేశారని, నేడిద్వటి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఇరు వర్గాలమధ్య గత వంచాయతీ ఎన్ని కల్లో రతిక్తిన కక్షలుతీర్చే ఈ హత్యకు కారణమని తెలుస్తున్నది.

రాయనపాడు వద్ద వంతెన నిర్మాణం

రు. 65 వేలు కేటాయింపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 16

కృష్ణాజిల్లా వరిషత్ 5, 6, స్టాండింగ్ కమిటీల సమావేశాలు ఈ నెల 14, 15 తేదీల్లో జిల్లా కలెక్టర్ శ్రీ సి. శ్రీనివాసరాజు అధ్యక్షతన మచిలీపట్నంలో జరిగాయి

సమావేశాల్లో ఈ క్రింది నిర్ణయాలు జేశారు:

మైలవరం సంచాయతీ సమితికి చెందిన వెన్వేడం నుండి తోలుకోడు వరకు రోడ్డు నిర్మాణంకొరకు రు. 60 వేలు, గూడెం మాధవరం నుండి దుగ్గిరాలపాడు వరకు రు. 35 వేలతో పురొక రోడ్డును సొమ్ము మంజూరు చేశారు.

ఐతవేడుమీద రాయనపాడు వద్ద వంతెన నిర్మాణం చేసేందుకై రు. 65వేలు మంజూరు జేశారు.

అంతకుముందు 12 స్టాండింగ్ కమిటీల సమావేశాల్లో జిల్లా అధికారులు నిర్వహించిన అభివృద్ధి ప్రణాళికల కార్యకలాపాలను సమీక్షించారు.

నజ్రుల్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

గుర్తించవలసిందిగా అన్ని దేశాలను కోరుతున్నాను. ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రపంచంలో స్వతంత్ర దేశాల సరసన ఉన్నది.

మామిడి తోపువద్ద జరిగిన చారిత్రాత్మక మయిన ప్లెడ్జ్‌ముద్దాల్ని మీకు ఇత్తడిచేస్తున్నా. ఆయిద్దరిలో నవల్ నిజాజద్దాలా చేతిలో నున్న బెంగాల్ కైవు నాయకత్వాన ఉన్న బ్రిటిష్ సేన్యం ఆధిపత్యంలోకి పోయింది,

1757 లో కూడా మామిడి తోపువద్దనే బెంగాల్ తన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకుంది. నేడు ఉదయం 11 గంటలకు అదే జిల్లాలో మరొక మామిడితోపుకిందనే బంగ్లాదేశ్ మంత్రులు పశ్చిమ పాక్‌నుండి విముక్తమైన స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పాటును అధికారికంగా ప్రకటించారు.

బంగ్లాదేశ్ ఏర్పాటుపై మొదటగా 1971 మార్చి 26 న చేసిన ప్రకటనను దిపాక్‌పూర్ కానసబ్యాలు బ్రో ఫెసర్ యూసఫ్ అలీ వదివారు,

తాజుద్దీన్ తన ప్రసంగం కొనసాగించారు: బంగ్లాదేశ్‌పై వివిధ ప్రాంతాలలో పాక్ సేనలు నిరంతరం దాంబులు వేస్తున్నాయి. అందుచేత ప్రజల రక్షణార్థమ్మై యీ ఉన్నవాన్ని సరిహద్దు సమీపంలో ఏర్పాటుచేశాం. పాకిస్తాన్ జెట్ విమానాలు యి క్కడ బాంబులు వేయడానికి వీల్లేదు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కేవలం కాగితంమీదనేకాదు ఈ గడ్డపై ప్రతిబోట ప్రస్ఫుటంగా కని పిస్తున్న వాస్తవం అది:

పాకిస్తాన్ సైన్యం మాపై మూమ్మడి హత్యాకాండ జరపడానికి, మా స్త్రీల పవిత్ర తను చెరపడానికి మేం చేసిన నేరం ఏమిటి,

మా పైవారు యుద్ధం ద్వారా వత్తిడి తెస్తున్నారు. కాని మా లక్ష్యసాధనకై మేం కృతనిశ్చయులమై ఉన్నాం. నిజానికి మేము యిప్పటికే స్వేచ్ఛా జీవులంగా ఉన్నాం. ఈ వాస్తవం మాగడ్డపై ప్రతిచోటా, ప్రతి మూలా అగుపిస్తున్నది

నిజానికి పాకిస్తాన్ మరణించింది. శవాల గుట్టలక్రిందదానికి సమాధి కట్టుకించి పాక్ సేనలు చంపిన వందలు, వేలాది బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్ - బంగ్లాదేశ్‌లమధ్య కదులలేని అడ్డుకట్టగా ఉన్నారు పరకం ప్రకార ఈ హత్యాకాండ చేసిన మంచే పాకిస్తాన్ సమాధిని కట్టుకోవడమని యాహ్యాఖాన్ తెలుసుకోవాలి. యాహ్యాఖాన్ హత్యాకాండకు పాల్పడడానికి కారణమే లేదు.

పాకిస్తాన్ విషాదగాధను బంగ్లా ప్రజల రక్తంతో లిఖించడానికి యాహ్యాఖాన్ పూనుకున్నాడు.

భషానీ విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వ కార్యాలయాను దగ్గర చేస్తున్నాడు.

గత కొద్దిరోజులలోనూ బంగ్లాదేశ్‌లోని వలువురు ప్రముఖులను తాను కలుసుకున్నానని శ్రీ చౌదరి చెప్పాడు. వారు చెప్పిన విషయాలు విన్నవారెవరూ కన్నీరు పెట్టకుండా ఉండలేరని అయన చెప్పాడు,

పాక్‌సేనల చేతిలో 5 లక్షల మందికి పైగా ప్రజానీకం ప్రాణాలు కోల్పోయారని భారత్ వత్రికలలో వచ్చిన వార్తలను వాపు ధృవీకరించా రన్నారు.

రంగపూర్ పట్టణంచట్టూ నలుదిక్కులా 5 కిలోమీటర్ల వరకూ గలి గ్రామాలన్నిటినీ పాక్ సేనలు దగ్ధంచేసి నేలమట్టం గావించాయి.

నదులనిండా శవాలు కట్టలు కట్టలుగా కొట్టుకొస్తున్నాయని వాపు చెప్పారని చౌదరి అన్నారు. భారత్ నుండి ఎటువంటి సాయం కావాలని వాపు కోరుకుంటున్నారు ? అని శ్రీ చౌదరి ప్రశ్నించగా నైతిక మద్దతుతో పాటు పదార్థసాయం కూడా కావాలన్నారు,

అగ్గిపెట్టెలు, కిరోసిన్, వంటదారు, ఉప్పు, మందులను, సరిహద్దు ప్రాంతాల ప్రజలకు వంపవలసిందిగా శ్రీ చౌదరి వర్తకులకు విజ్ఞప్తి చేశాడు.

'తమ దగ్గర నదులలివ్వి అవసరమయి నవి తీసుకువెళ్ళడానికి సరిహద్దు దాటివచ్చిన వారిని వర్తకులు ఖాతరు చేయడంలేదని వార్తలు విన్నాను. లారాలు గుంజుకోవడమే లక్ష్యంగాకాక మానవత్వం ప్రదర్శించి వారికి సాయం చేయాలి' అని శ్రీ చౌదరి వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ నుండి వచ్చినవారివద్ద పాకిస్తాన్ కరెన్సీ మాత్రమే ఉంటుంది. ఈ ఇబ్బందిని తొలగించేందుకు త్వరలో తగిన ఏర్పాటు తీసుకుని వారు ఆ కరెన్సీ మార్పిడి చేసుకునే సౌకర్యం కలిగిస్తామని అయన అన్నారు,

బంగ్లాదేశ్ అంతటా ఎంతో ఆదరణ ప్రాయమయిన మతసామరస్యం కనిపిస్తోంది. ఈ ఉపఖండంలో నూతన ధ్యాయం తెరవడానికి ఇది నాందిగాఉంది మొత్తం చరిత్రలాంటా తాయహారయింది. ద్వితీయ సిద్ధాంతం సహజమరణం పొందింది.

ప్రస్తుత బంగ్లాదేశ్ పోరాటం వేపాటు ఉద్యమంకాదని, వశ్చిమ పాకిస్తాన్‌లోని స్వార్థపర శక్తుల నగ్నమయిన దాడికి వ్యతిరేకంగా జరుగుతున్నన్యాయమైనపోరాటమని నేషనల్ అవామీపార్టీ నాయకులు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భషానీ నేడు అన్నాడు.

బంగ్లాదేశ్ ప్రజల న్యాయమైన పోరాటా విరి పానుభూతిగా ప్రపంచ ప్రకాభిప్రాయాన్ని సేకరించాలనీ, తమకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు,

భషానీతో చర్చలు: మంత్రి ధృవీకరణ

షిల్లాంగ్, ఏప్రిల్ 17

అస్సాం-బంగ్లాదేశ్ సరిహద్దులలో భషానీ తనతో నిన్న చర్చలు జరిపారని శ్రీ మొయిసుల్ హక్ చౌదరి ఇండిపెండెన్స్ ఇండియాలో యు.ఎన్.ఐ. విలేకరికి నేడు తెలియజేశాడు. మౌలానాభషానీ తనతో మూడు గంటలపాటు ముట్టిన ముక్తి సేనలు వర్ష బంధాన్ని పరింత బిగించివేశాయి. తుది పోరాటానికి ప్రాతిపదిక రచయారయింది. విముక్తి సేనకు వాతావరణం అనుకూలంగా ఉంది.

నిర్మానుష్యంగాఉన్న చౌదాంగా పట్టణం

చౌదాంగా ఏప్రిల్ 17

25 వేల మంది జనాభాగల చౌదాంగా పట్టణం నేడు ఎడారిమాదిగా అగుపిస్తోందని పిన్న అక్కడ నర్వహించిన విలేకరు లు వాతావరణం అనుకూలంగా ఉంది.

పిన్న మధ్యాహ్నానికి ముందు ఇక్కడ దారిస్తున్న కాల్పులు జరిపిన అనంతరం రెండు ఫాకర్ జెట్ విమానాలుండా దాంబులు వేశాయని శరణార్థులు చెప్పారు.

అనేక వీధులనిండా చిన్న చిన్న కంకాలు త్

పలురాష్ట్రాలలో తిరిగి ఓటర్ల జాబితాల తయారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

13 రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోను ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలను పునర్వ్యవస్థీకరించే కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ ప్రారంభించింది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వీటిలోనూ, బీహార్, జమ్మూ-కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పాండిచ్చేరి, మణిపూర్, త్రిపుర, ఢిల్లీ, గోవా, దామన్-డయ్యూలలో ఈకార్యక్రమం ప్రారంభమైంది.

మిగిలిన రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ కొన్ని చోట్ల మాత్రమే ఓటర్ల జాబితాలు సవరించవలసి వుంది.

పార్లమెంటు జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన అందరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చవలసిన ఏర్పాట్లు వచ్చినందువల్ల ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమం చేపట్టింది.

1971 సంవత్సరం జనవరి1వ తేదీనాటికి 21 సంవత్సరాలు నిండిన ప్రతివ్యక్తి పేరు కొత్త ఓటర్ల జాబితాలో చేర్చబడుతుంది.

ఈ 18 ప్రాంతాలలోను సెప్టెంబరు నెల మధ్యభాగానికి ఓటర్ల జాబితాలు సవరించే కార్యక్రమం పూర్తవుతుంది, ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాలలో ఈ కార్యక్రమం మరో నెలపాటు అవసరంగా ఏర్పడవచ్చు.

కొబ్బరి పెంచే దేశాల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఆసియా కొబ్బరిదేశాల నాల్గవ మహాసభ నేడిక్కడ ముగిసింది. ఐ.కా.స ఆభివృద్ధి కార్యక్రమంలో సహా అంతర్జాతీయ సంస్థలు కొబ్బరిపెంచే దేశాలకు సహాయం చేయగల పనే హామీ ఇవ్వలేదు.

ఆసియా అభివృద్ధి బ్యాంకు, వ్యవసాయ సంస్థకూడా సహాయం చేస్తాయని అధ్యక్షురాలు శ్రీమతి పిన్లా తెలిపారు. కొబ్బరిపెంచే దేశాలలో అధ్యయన, ప్రమోగ సౌకర్యాలు, శిక్షణలలో పరస్పర సహకారంకై ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు ఆమె చెప్పారు.

ఆసియా బ్యాంక్‌లో సంపన్న దేశాల కీలకపాత్ర

చావన్ విజ్ఞప్తి

సింగపూర్, ఏప్రిల్ 16

ఆసియా అభివృద్ధి బ్యాంకులో సభ్యులైన సంపన్న దేశాలు యీ బ్యాంకులో బ్యాంకు మూలధనంలో హెచ్చుమొత్తం పెట్టుబడి పెట్టాలని ఆర్థిక మంత్రి శ్రీ చావన్ వెంకిక్కడ విజ్ఞప్తి చేశారు. బ్యాంకు నాలుగవ మహాసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఆలాచేసినట్లయితే అనవసరంలో వున్న దేశాలకు వాయిదా ఎన్నికలో అప్పులు యివ్వటంగాక, బ్యాంకు తనవద్దవున్న వనరులను ఏవిధంగావినియోగించాలి అనేవిషయమై నిష్పక్షపాత అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.

ఈ ఏడాదిలో అభ్యయనం వల్ల అవసరాల్లో వున్న వర్ధమాన దేశాలకు తగు సమయంలో సహాయం అందుతుందని ఆయన చెప్పారు.

సాధారణ నిధులనుండి అప్పులు 175 శాతం పెరగ్గా, ప్రత్యేక నిధులనుండి అప్పులు 65 శాతం మాత్రమే పెరిగాయని శ్రీ చావన్ చెప్పాడు. సాధారణ నిధులనుండి సరాసరి అప్పులు 64 లక్షల డాలర్లనుండి 98 లక్షల డాలర్లకు పెరిగాయని ఆయన చెప్పాడు

శ్రీ జోషి ఎన్నిక

ఆసియా అభివృద్ధి బ్యాంకుకు డైరెక్టర్లకు 12 మందిలోను ఛైర్మన్‌కు నెందిన డాక్టర్ డి. యస్. జోషి కూడా ఎన్నికయ్యాడు

ఈ డైరెక్టర్లలో శ్రీ జోషి సహా 8 మంది ప్రాంతీయ దేశాలకు, నలుగురు ఇతర దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

సింహళంలో మామూలు పరిస్థితులు : రైళ్ళ రాకపోకల పునరుద్ధరణ

కొలంబో, ఏప్రిల్ 16

ప్రస్తుతం సింహళం అంతటా క్రమక్రమంగా మామూలు పరిస్థితులు నెలకొంటున్నాయి

ఉద్యోగులందరూ వెంటనే పనికో చేరవలసిందిగా ప్రభుత్వం నిన్న ఉత్తరవులు జారీచేసింది.

రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు దాదాపు నూటికి నూయుమంది హాజరయ్యారు. ఇతర ప్రాంతాలలో కూడా ఉద్యోగులంతా మామూలుగా ఆఫీసులకు హాజరవుతున్నట్లు వార్తలు చేరాయి.

తమ స్థానాలలో వుండి, ప్రక్కవాళ్ళతో సంబాషించుండా కేవలం తమపని చూసుకోవలసిందిగా ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వం కోరింది.

కొలంబోనుంచి మామూలులకు వెళ్ళే రైళ్ళరాకపోకలను క్రమక్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాల మూలంగా గత ఏప్రిల్ 5వ తేదీనుంచి సింహళంలో రైళ్ళ రాకపోకలు స్తంభించిన విషయం పాఠకులకు తెలిసిందే.

తపాలా, టెలిఫోన్ సర్వీసులు కూడా తిరిగి ప్రారంభమయ్యాయి, అయితే ప్రస్తుత దశలో పై సర్వీసులు కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రమే పరిమితి పై ఉన్నాయి.

వారాంతాలలు మాత్రం తిరిగి ప్రభుత్వం ఉత్తరుడు ప్రకటించేవరకు మూయబడే వుంటాయని ప్రభుత్వం ప్రకటించింది.

ఉగ్రవాదుల కార్యకలాపాలకు కేంద్రాలుగా ఏర్పడినవని భావిస్తున్న యూనివర్సిటీలను వచ్చే నెలలో తిరిగి ప్రారంభిస్తారు.

ప్రస్తుతం ఏర్పడిన అదుపులో ఉన్న విషయం నిజమే అయినా, ఆ విషయమై సంతృప్తిచెందడంలో అర్థంలేదని నిన్న ప్రభుత్వం ఒక సైనిక ప్రతినిధి ద్వారా హెచ్చరిక చేయించింది.

కొన్ని వివరాలు

ఏప్రిల్ 5వ తేదీ ఉగ్రవాదుల కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటికి దాదాపు 1000 మంది ఉగ్రవాదులని పోలీసులు, సైనికులు భావిస్తున్నారని అధికారవర్గాలు తెలిపాయి. తిరుబాటును అణచే సందర్భంగా ఒక కెప్టెన్‌తో సహా కొంతమంది పోలీసులు, సైనికాధికారులు కూడా మరణించారని నేడు సింహళం రేడియో ప్రకటించింది.

ప్రస్తుతం తిరుబాటుదార్లు సైన్యంతో కాని, పోలీసులతో కాని ప్రత్యక్షంగా తలపడడం లేదని అధికారవర్గాలు ప్రకటించాయి.

ఉగ్రవాదులతో ఉత్తర కొరియా దౌత్య కార్యాలయానికున్న సంబంధాలను గూర్చి ప్రస్తావిస్తూ, "ఉత్తర కొరియా దౌత్యకార్యాలయాధికారులు సింహళ పాఠిమ వార్తావ్యవహర్తల్లో వ్యాపారవ్యవహరిస్తున్న క్రింద కమ్యూనిస్ట్ జీవిత చరిత్రను గెరిల్లా పోరాట పూహాలను విస్తృతంగా ప్రచురించారని దేశమంతటా సింహళం, ఉత్తర కొరియా మైత్రీసంఘాలను ఏర్పాటుచేసి మైత్రీ స్కూల్, కాలేజీ విద్యార్థులను లో బ రచుకొని వారిని తమగుప్తచరులుగా తయారు చేశారని అధికారవర్గాలు తెలిపాయి.

శ్రీమతి సిరిమావో నాయకత్వాన తన్ను సింహళ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరకొరియాను "పూర్తి దౌత్య న్యాయ గుర్తింపు" ఇచ్చింది కాబట్టి ఉగ్రవాదుల చర్యల్లో ఉత్తరకొరియా హస్తం వుండటంపట్ల ఇవ్వటి ఏరోలిలను ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాడు.

పాట్నాలో ఎస్. ఎస్. పి. మహాసభ

రాంచీనుండి స్థలం మార్పు

పాట్నా, ఏప్రిల్ 16

బీహార్ మంత్రివర్గంలో ఎస్, ఎస్. పి. కొనసాగాలా? వద్దా? అనే అతిక్లిష్టమైన విషయం చర్చించేందుకు ఎస్. ఎస్. పి. పార్టీయు కార్యవర్గ సమావేశం పాట్నాలో ఈనెల 24 నుండి 28 వరకు జరుగుతుంది.

ఆలాగే ఎస్.ఎస్.పి. పార్టీ కమిటీ మహాసభకూడా పాట్నాలోనే ఈ నెల 27 నుండి 30 వరకు జరుగుతుంది. ఇదివరలో రాంచీలో ఈ సమావేశాలు జరుగుతాయని ప్రకటించారు, ఇప్పుడు రాంచీలోకాక పాట్నాలో జరపాలని నిర్ణయించారు.

మహాసభకు 550 మంది ప్రతినిధులు హాజరవుతారని శ్రీ వినాయక్ ప్రసాద్ యాదవ్ చెప్పారు బీహార్ ఎస్, పి. డి. ప్రభుత్వంలో కొనసాగాలా? వద్దాఅనే విషయమై ఎస్ ఎస్. పి. అగ్రనాయకత్వంలో వి బే ధా లు ఏర్పడ్డ విషయం పాఠకులకు విదితమే.

ఐ. రా. స. లో చేవా సభ్యత్వం సమస్య

ఉథాంట్ అభిప్రాయం

ఐ. రా. స., ఏప్రిల్ 16

1972 నవంబరు, లేక డిసెంబరు లోగా ఐ రా. స. లో చైనాకు సభ్యత్వం లభించకపోవచ్చునని తా మిప్పటికీ భావిస్తున్నట్లు ఐ రా. స, ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నే డిచ్చట అన్నాడు.

అమెరికా జేమ్స్ బెన్నిన్ క్రీడాకారులు చైనాలో కార్యటించిన తదుపరి ఉభయదేశాల మధ్య కలిగిన సంబంధాలదృష్ట్యా ఐ రా.సలో చైనా సభ్యత్వం విషయమై మీ అభిప్రాయంలో మార్పురాలేదా, అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆయన పైవిధంగా సమాధానమిచ్చాడు. అయితే అది తమ వ్యక్తిగత అభిప్రాయమని ఉథాంట్ వివరించాడు.

కోస్టారికాలో జరిగిన అమెరికా రాష్ట్రాల వార్షికోత్సవ సమావేశంలో ప్రసంగించిన ఉథాంట్ నేడు తిరిగి న్యూయార్క్ చేరుకున్నాడు.

మిశ్రమ మంత్రి వర్గాల మద్దతుకు వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వాలను బలపరచవద్దని సమాజ్‌వాది యువజన సభ కేంద్ర కమిటీ యస్. యస్. పి. నాయకత్వానికి విజ్ఞప్తి చేసింది.

నేడిక్కడ ముగిసిన కమిటీ సమావేశం ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించినది. విద్యార్థులు తాము యూనియన్ ఏర్పాటు చేసుకోవటం మొదలగు ప్రజాతంత్ర హక్కులను రద్దుచేసిన సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాలకు సహకారాన్ని ఉపసంహరించవలసిందిగా ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఒంగ్రెస్‌ను గుర్తించవలసిందిగా ఈ సమావేశం భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఏజాపోరాటాన్ని అణచేందుకుగాను సింహళానికి భారత ప్రభుత్వం ఆయుధాలు సరఫరా చేయటాన్నికూడా ఈ సమావేశం ఖండించింది.

బీహారు యస్. యస్. పి కార్యవర్గ నిర్ణయాలు

సమాజంలో వెనుకబడిన వర్గాలయిన హరిజనులకు, ముస్లింలకు, మహిళలకుమాత్రమే మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వటమే కాకుండా ఈ వర్గాలకు యస్. యస్. పి. మంత్రులు న్యాయం చేకూర్చలేని రాష్ట్ర పార్టీ కార్యవర్గం నేడొక తీర్మానంలో పేర్కొన్నది

వెనుకబడిన వర్గాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వాలన్న పార్టీ విధ్యుక్తాన్ని అమలుపరచకపోవటం విచారకరమైన విషయమని ఈ తీర్మానంలో తెలియజేసింది.

జాతీయ, అంతర్జాతీయ సమీక్షలకు
చదవండి
విశాలాంధ్ర
రాజకీయ వారపత్రిక





'మట్టిలో మాణిక్యం' చిత్రంలో ఇలాంటి చిటపటలు ఎన్నో ఎన్నో!

ఊర్వశి 70 MM (A. C.)
ప్రియా వాది
మంచు కొండల్లో
మాయ గూఢచారి
Ice Station Zebra
70 ఎం. ఎం. స్టీరియో ఫోనిక్ సౌండ్



ఆంధ్ర : రవీంద్ర ఎంటర్‌ప్రైజెస్ — నైజాం : పద్మాపిక్చర్స్ — మైసూరు : అజంతామూవీస్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున (పింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : వేమూరి వేంకటేశ్వరరావు, ముద్రణ : [illegible]